వైఎస్ఆర్-అన్నమయ్య
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
బుధవారం 10 మే 2023

## ప్రకృతి వ్యవసాయ పొలాలు విసిట్ చేసిన స్టేట్ ఆఫీసర్ చంద్రశేఖర్



**చిన్నమండెం, మే 09ప్రభాతవార్త:**

అన్నమయ్య జిల్లా చిన్నమండెం మండలం వందాడి ఆర్‌బికె కేంద్రంలో ఎపి సిఎన్ఎఫ్ కార్యకర్తల పనితీరుపై మంగళవారం రివ్యూ చేశారు. తరువాత మండలంలో కొన్ని మోడల్ ్స విసిట్ చేశారు. ఈ సమావేశంలో ఖరీఫ్ యాక్షన్ ప్లాన్-ఏ విధంగా తయారు చేయాలో, ఖరీఫ్ యాక్షన్ ప్లాన్ చేయడం వల్ల ఉపయోగాల గురించి ప్రకృతి వ్యవసాయ సిబ్బందికి తెలిపారు. 2023-24 వార్షిక సంవత్సరంలో ప్రకృతి వ్యవసాయ రైతుల సంఖ్య విస్తీర్ణం పెంచడం కోసం, కొత్త రైతులు ప్రకృతి వ్యవసాయంలో అడుగిడి ప్రకృతి వ్యవసాయాన్ని అభ్యసించాల్సిన అవసరతపై దృష్టి సారించడం కూడా ఖరీఫ్ యాక్షన్ ప్లాన్ లక్ష్యమని తెలిపారు. మహిళా సంఘాల సమావేశాల్లో చిన్న సంఘాల సభ్యులతో చర్చించి వార్షిక కార్యాచరణ ప్రణాళిక తయారు చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిపిఎం యశోధమ్మ, మండల మాస్టర్ ట్రైనర్ బి.వి. నాయక్, ఐసిఆర్‌పిలు, రైతులు పాల్గొన్నారు.

## చెన్నకేశవ ఆలయంలో బంగారు చోరీ

### - పరిశీలిన దిశగా పోలీసులు



**ఓబులవారిపల్లె, మే 8, ప్రభాతవార్త:**

ఓబులవారిపల్లె మండలం కడప-చెన్నై ప్రధాన రహదారి ఆవరణలో ఉన్న చెన్నకేశవ స్వామి ఆలయంలో బంగారం చోరీ అయినట్లు ఎస్సై శ్రీకాంత్‌రెడ్డి తెలిపారు. ఆయన వివరాల మేరకు సోమవారం అర్ధరాత్రి ఆలయం ముఖ ద్వారం గుర్తు తెలియని వ్యక్తులు పగలగొట్టి అమ్మవారి సరుడు, తాళిబొట్లు, నామాలు 5 నుంచి 6 తులాలు బంగారు ఉంటుందని విలువ రూ.2.50 నుంచి రూ.3లక్షలు ఉండడంతో అందులో హుండీలో ఉన్న రూ.10వేలుకు పైగా నగదు కూడా దొంగలు చోరీ చేసినట్లు ఆయన అన్నారు. ఆలయ ధర్మకర్త గునిపాటి చెన్నరాయుడు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి విచారిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కోడూరు సీఐ విశ్వనాథ్‌రెడ్డి, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# కోటి రూపాయలు ప్రభుత్వ భూమి కబ్జా

### స.నెం.954 లో 24 సెంట్లు భూమి ఆక్రమణ - పకడ్బందీగా నిర్మాణాలు

### నిర్మాణాల చుట్టూ సీసీ కెమెరాలు - నేతలు, వామపక్షాల హస్తం ఉన్నట్లు సమాచారం

### చేతులు మారుతున్నా పట్టించుకోని అధికారులు

**బద్వేలు, మే 09 ప్రభాతవార్త :**

బద్వేలులో భూ కబ్జాలను ప్రక్షాళన చేసేందుకు అధికారులు తీవ్రంగా కృషి చేస్తుంటే ప్రజా అవసరాల కోసం వదిలిన స్థలాలను గుర్తించి కొంత మంది కబ్జాదారులు కన్నేసి భూములను ఆక్రమించి జోరుగా క్రయ విక్రయాలు జరుపుతున్నారు. గోపవరం మండలం మడకలవారిపల్లె పంచాయతీ, మహమ్మద్ కాలనీలోని నేతాజీ స్కూల్ సమీపంలో సర్వే నెంబర్ 954 లో నకిలీ పట్టాలను సృష్టించి పబ్లిక్ పర్పస్‌ను పక్కా ప్లాన్ ప్రకారం ఆక్రమించారు. ఆక్రమించి నిర్మాణాలు చేపట్టి నెలలు గడుస్తున్నా ఎవరూ పట్టించుకోకపోవడంతో క్రయ, విక్రయాలు జరిపినట్లు సమాచారం. ఇదిలా ఉంటే పబ్లిక్ పర్పస్‌లో నిర్మించిన కట్టడాలకు చుట్టూ సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారు. ఎవరు ఆ ప్రాంతానికి వచ్చినా వెంటనే తెలిసేలా పక్కా ప్రణాళిక ప్రకారం సిద్ధం చేసుకున్నారు. మొద టగా పబ్లిక్ పర్పస్‌ను గుర్తించిందెవరు? వాటిలో పట్టాలు తయారు చేసిందెవరు? వాటిని విక్రయించిం దెవరనే సమాచారం సేకరించిన మేరకు వామపక్షాలకు చెందిన కొంత మంది మొదటగా పట్టాలు తయా రుచేసి నేతలకు విక్రయించినట్లు సమాచారం. కొద్ది రోజులు వారి పరిధిలో ఉంచుకొని అధికారుల నుండి ఎలాంటి ఒత్తిళ్లు రాకపోవడంతో 12 సెంట్ల స్థలాన్ని కోటి రూపాయలకు విక్రయించినట్లు సమాచారం. ప్రభుత్వం పేదలకు పట్టాలు పంపిణీ చేసే సమయంలో లే-అవుట్లలో పబ్లిక్ పర్సప్‌ను గుర్తించి బడి, గుడి, వైద్యశాలతో పాటు ఇతర అవసరాల కో సం ఆనాడు ఒక ప్రణాళిక ప్రకారం అధికారులు స్థలా లు వదిలితే వాటిపై కన్నేసి కబ్జాలు చేసి నకిలీ పట్టాలు సృష్టించి ఎలా విక్రయాలు జరిపారనేది ప్రశ్నార్థకంగా మారింది. ఇంత బహి రం గంగా నిర్మాణాలు చేపట్టే టపుడే ఒక్క రెవిన్యూ సి బ్బంది గానీ, అధికారి గానీ నిలుపుదల చేసిన దాఖలా లు లేవు. ఇదిలా ఉంటే ఆ నకిలీ పట్టాలను రికార్డుల లో కూడా ఎక్కించినట్లు సమాచారం. చీమ చిటుక్కు మంటే వార్డుల్లో పరుగులు పెట్టే గ్రామ కట్టుబడి దా రులు ఎక్కడ? విఆర్వోలు ఎక్కడ? సచివాలయ సిబ్బంది ఎక్కడ? అనేది ప్రశ్నార్థకంగా మారింది. ఎవరైనా నిర్మాణాలు చేపట్టుకోవచ్చు, ప్రభుత్వ స్థలా లు ఆక్రమించొచ్చు అనే ఆదేశాలు ఇచ్చినట్లుగా దర్జాగా కబ్జాలకు పాల్పడి అనుభవిస్తున్నారు. బద్వేలులో ఉండే అనేక పబ్లిక్ పర్పస్ స్థలాలు ఈ రోజు కబ్జాదా రుల కబంద హస్తాలలో ఉండడమేగాక లక్షల రూపా యలకు చేతులు మారి పబ్లిక్ పర్పస్ స్థలాల విలువ రూ.కోట్లుకు చేరింది. కొంత మంది వామపక్ష నేతలు వీటిని గతంలో సృష్టించారని సమాచారం. దీని ఆధా రంగా క్రయ విక్రయాలు జరగడమేగాక నేడు కోట్ల రూపాయలు విలువైన ప్రభుత్వ స్థలాలు ఆక్రమ ణకు గురైనా అధికారులు పట్టించుకోలేదనే విమర్శలు ఉన్నాయి. ప్రధానంగా గోపవరం మండలంలోనే ఎక్కువ పబ్లిక్ పర్పస్ స్థలాలు ఆక్రమణకు గురైనట్లు స్పష్టంగా కనపడుతుంది. గతంలో ఉన్న అధికారులు కూడా కబ్జాదారులతో కుమ్మక్కై పబ్లిక్ పర్పస్ స్థలాల్లో నిర్మాణాలు జరుగుతున్నా చూసీ చూడనట్లు వ్యవహ రించడం వల్లే ఈ రోజుల్లో లక్షల్లో క్రయ విక్రయాలు జరుగుతున్నాయి. ఇప్పటికే పట్టణంలోని అనేక ప్రాం తాల్లో పబ్లిక్ పర్పస్ స్థలాలు కబ్జాకు గురయ్యాయి. ప్రభుత్వం నిర్ణయించిన ప్రతి సర్వే నెంబర్‌లోను పబ్లి క్ పర్పస్ స్థలాలన్నీ కబ్జాకు గురయ్యాయి. ఇప్పటికీ కొన్ని స్థలాలు ఖాళీగా ఉన్నా వాటిని స్వాధీనం చేసు కోవడంలో అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించడం వల్లే కబ్జాదారులు కన్నేసి ప్రణాళిక ప్రకారం కబ్జాలకు పాల్పడుతున్నారు. ఇప్పటికైనా అధికారులు పబ్లిక్ పర్పస్ స్థలాలన్నింటిని గుర్తించి స్వాధీనం చేసుకొని ప్రజా అవసరాలకు ఉపయోగించాలని పలువురు కోరుతున్నారు.



ప్రభుత్వ స్థలంలో నిర్మించిన తాత్కాలిక షెడ్డు.

# గ్రామ సచివాలయానికి తాళాలు

### మధ్యాహ్నమవుతున్నా కానరాని ఉద్యోగులు

### ప్రజల కార్యకాపాలకు ఆటంకం

### సచివాలయంలో సిబ్బంది ఎవరిదారి వారిదే

**నందలూరు, మే 9 ప్రభాతవార్త**

నందలూరు మండలం నల్లతిమ్మాయిపల్లె గ్రామ సచివాలయానికి తాళాలు వేసిన సిబ్బంది... వివరాల్లోకి వెళితే నల్ల తిమ్మాయపల్లె గ్రామానికి చెందిన సచివాలయం మంగళ వారం తాళాలు వేసిన సిబ్బంది. ప్రజల పనులకు ఇబ్బందులు కలగకుండా గ్రామాల్లో సచివాలయం ఏర్పాటు చేసి నిర వధికంగా వారికి సేవలు అందించాలని ఉద్దేశ్యంతో రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రతిష్టాత్మకంగా సచివాలయం ఏర్పాటు చేస్తే సిబ్బంది మాత్రం వారికి నచ్చినప్పుడు తెరుస్తారు, నచ్చనప్పుడు మూత వేస్తారు అన్న ధోరణిలో నడుస్తా ఉందని నల్లతిమ్మాయపల్లె గ్రామ ప్రజలు అంటున్నారు. ప్రభుత్వ కార్యక్రమాలు జరుగుతున్నప్పుడు సచివాలయం నుంచి కొంతమంది సిబ్బంది వెళ్లి మిగిలినవారు సచివాలయంలో ఉండి ప్రజల సమస్యలను పరిష్కరించాల్సిన అవసరం ఎంతైనా ఉందని స్థానిక ప్రజలు అంటున్నారు. సచివాలయానికి తాళం వేసి సిబ్బంది మొత్తం వెళ్లిపోవడం అనేది ఎంతవరకు సమంజసం సంబంధిత అధికారులు తెలపాలి సచివాలయానికి దూర ప్రాంతాల నుంచి వచ్చే ప్రజలకు తాళాలు వేసి ఉంటే వచ్చినవారు వ్యయ ప్రయాసలు పడి మళ్లీ తిరిగి మరొకరోజు రావాలంటే వారి శ్రమ వారి పనులకు ఎంత ఆటంకం కలుగుతుందో సచివాలయ సిబ్బందికి తెలియని విషయం కాదు. అయినప్పటికీ వారు వారికి నచ్చిన దూరంలో ఉన్నారే తప్ప ప్రజలకు సరైన రీతిలో సేవలు చేద్దామని ఆలోచన లేదని నల్లతిమ్మాయపల్లె పంచాయతి పరిధిలోని ప్రజలు అంటున్నారు. దీనిపై ఎంపిడిఓ సౌభాగ్యమ్మను వివరణ కోరగా ఎన్ని కార్యక్రమాలు ఉన్నప్పటికీ సచివాలయంలో సిబ్బంది ఒకరైనా ఉండవచ్చునని వారికి సమాధానాలు చెప్పాలని అలా కాదని వాటిని అతిక్రమిస్తే వాటిపైన చర్యలు తీసుకుంటామని ఆమె తెలిపారు.





సచివాలయానికి తాళం వేసిన ఫైల్ ఫొటో

### ఆర్ఓబీ నిర్వాసితులకు

# రూ.5.40కోట్లు చెక్కులు పంపిణీ

**పీలేరు, మే 9 ప్రభాతవార్త:**

పట్టణంలోని చిత్తూరు మార్గంలో రైల్వే ఓవర్ బ్రిడ్జి నిర్మాణంలో ఇళ్లు ఇంటి స్థలాలు కోల్పోతున్న బాధిత నిర్వాసితులకు రూ.5.40కోట్లు చెక్కులు పంపిణీ చేసినట్లు ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి తెలిపారు. మంగళవారం స్థానిక తహశీల్దారు కార్యాలయం ఆవరణంలో జరిగిన చెక్కుల పంపిణీ కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా హాజరైయ్యారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రెవెన్యూ పరంగా ఉన్న సమస్యల పరిష్కారంలో ప్రస్తుతం కొత్తగా వచ్చిన తహశీల్దారు ప్రదీప్ దష్టి సారించాలని కోరారు. పీలేరు మండలంలో రైతులకు సంబంధించి అనేక సమస్యలు ఉన్నాయని వాటిని దశల వారిగా పరిష్కరించాలని తెలిపారు. ఈసందర్భంగా 46 మంది ఆర్ఓబీ నిర్వాసితులకు చెక్కులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో తహశీల్దారు ప్రదీప్, సర్పంచి డాక్టర్ హబీబ్‌బాషా, జడ్పీటీసీ రత్నశేఖర్‌రెడ్డి , జిల్లా పరిషత్ కోఆప్షన్ సభ్యులు ఎస్ఎండీ షఫీ, డీసీసీబీ డైరెక్టర్ మస్తాన్ సాహెబ్, వైస్ఎంపీపీ హరిత, మండల కోఆప్షన్ సభ్యులు రెడ్డిబాషా, వైసీపీ మండల కన్వీనర్ దండు జగన్‌మోహన్‌రెడ్డి, కార్యదర్శి హుమయూన్, ఏపంసీ ఛైర్మన్ యల్లయ్య తదితరులు పాల్గొన్నారు.



ఆర్ఓబీ నిర్వాసితులకు చెక్కులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే

### బలహీన వర్గాల సంక్షేమానికి

# జగన్ ప్రభుత్వం పెద్ద పీట

### ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి



**రాయచోటి టౌన్, మే 9 ప్రభాతవార్త :**

దళితోద్ధారకుడు ముఖ్యమంత్రి వైఎస్ జగన్ అని వైఎస్ఆర్ సిపి రాయచోటి అన్నమయ్య జిల్లా అధ్యక్షుడు ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి అన్నారు. మంగళవారం రాయచోటి మున్సిపల్ పరిధిలోని11 వ సచివాలయం 17 వ వార్డులో పొదలపల్లె, ఎగువ అబ్బవరం మాలపల్లె, 24 సచివాలయం 3 వార్డులలో ఉదయం 6 గంట లకే గడప గడప కు మన ప్రభుత్వంను ప్రారంభించారు . ఎగువ అబ్బవరం హరి జన వాడ, కట్టవ క్రింద పాపిరెడ్డిగారిపల్లె లలోగడప గడపయూ మన ప్రభుత్వంను ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి నిర్వహించారు.ఇంటింటా తిరిగి ప్రభుత్వం అందిస్తున్న పథకాలును వివరిస్తూ, ప్రజా సమస్యలపై ఆరా తీస్తూ ప్రజలతో మమేకమయ్యారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ బడుగు,బలహీన వర్గాల సంక్షేమానికి జగన్ ప్రభుత్వం పెద్దపీట వేసిందన్నారు. అర్హతే ఆధారంగా సంక్షేమ పథకాల లబ్ధి అందుతోందన్నారు. మున్సిపల్ ఛైర్మన్ ఫయాజ్ బాష, వైస్ ఛైర్మన్ ఫయాజుర్ రెహమాన్, మున్సిపల్ కమీషనర్ గంగాప్రసాద్, స్థానిక కౌన్సిలర్లు చంద్రశేఖర్, జ్యోష్ణ, యువజన విభాగం రాష్ట్ర కార్యదర్శి మదన మోహన్ రెడ్డి,మాజీ కౌన్సిలర్ ఆనంద రెడ్డి, ఆయన్న, గోపాల్ రెడ్డి, మైనారిటీ జిల్లా అధ్యక్షుడు బేపారి మహమ్మద్ ఖాన్, నేలపాటి వెంకటేష్, కొలిమి ఛాన్ బాష, వాల్మీకి సంఘ జిల్లా అధ్యక్షుడు గువ్వల బుజ్జిబాబు, అన్నా సలీం, కో ఆప్షన్ హజరత్ ఖాదర్ వలీ,మాజీ కౌన్సిలర్ రామయ్య, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# నలుగురు అంతర్‌రాష్ట్ర దొంగలు అరెస్ట్

### - రూ.16లక్షలు విలువ చేసే 21 బైకులు స్వాధీనం

### - ఏపీ, తెలంగాణలో చోరీకి పాల్పడినట్లు విచారణలో వెల్లడి

### - మీడియా సమావేశంలో ఎస్పీ అన్బురాజన్ వెల్లడి





**కడప క్రైం, మే 8, ప్రభాతవార్త:**

ఏపీ, తెలంగాణ రాష్ట్రాల్లో ద్విచక్ర వాహనాలు దొంగతనానికి పాల్పడుతున్న నలుగురు అంతర్ రాష్ట్ర దొంగలను ఎర్రగుంట్ల పోలీసులు అరెస్టు చేసినట్లు కడప ఎస్పీ కేకేఎన్ అన్బురాజన్ తెలిపారు. వారి వద్ద నుంచి సుమారు రూ.16లక్షలు విలువ చేసే 21 బైకులు స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు. మంగళవారం పోలీసు కాన్ఫరెన్సు హాలులో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఈ వివరాలు వెల్లడించారు. చెడు వ్యసనాలకు బానిసలై జల్సాలకు అలవాటు పడి నేరాలకు పాల్పడుతున్న ఈ ముఠాను ఎర్రగుంట్ల పోలీసులు అరెస్టు చేయడం జరిగిందన్నారు. అరెస్టు అయిన వారిలో ఎర్రగుంట్ల సుందరయ్య నగర్‌కు చెందిన ఎం.ప్రసాద్, అంబేద్కర్ నగర్‌కు చెందిన దండు నరసింహులు, మైలవరం మండలం బుబ్బుసానిపల్లెకు చెందిన జి.పుల్లారెడ్డి, ఎర్రగుంట్ల ప్రకాష్‌నగర్‌కు చెందిన పి.చరణ్‌కుమార్‌లను అరెస్టు చేశామన్నారు. జమ్మలమడుగు డీఎస్పీ నాగరాజు ఆధ్వర్యంలో ఎర్రగుంట్ల సీఐ మంజునాథరెడ్డి, ఎస్సైలు బి.వి.కృష్ణయ్య, ప్రవీణ్‌కుమార్, వారి సిబ్బంది రాబడిన సమాచారం మేరకు మంగళవారం ఎర్రగుంట్ల సమీపంలోని ఐసీఎల్ ఫ్యాక్టరీ వద్ద వారిని అరెస్టు చేసి ఈ చోరీ చేసిన బైకులు స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు. వీరు ఎర్రగుంట్ల, కర్నూలు జిల్లా ఎమ్మిగనఊుఐరు, నంద్యాల జిల్లా ఆళ్లగడ్డ, అనంతపురం, గుంతకల్లు, సత్యసాయి జిల్లా బత్తెలపల్లి, సి.కొత్తపల్లి పోలీసు స్టేషన్లతో పాటు తెలంగాణ రాష్ట్రం సైబరాబాదు, ముసీరాబాద్, షంషాబాద్ అలాగే కర్నాటకలోని వివిధ పోలీసు స్టేషన్ల పరిధిలో బైకులు చోరీ చేసినట్లు ఎస్పీ తెలిపారు. వీరిపై కేసు నమోదు చేసి కోర్టులో హాజరుపరుస్తామన్నారు. ముద్దాయిలను అరెస్టు చేయడంలో విశేష ప్రతిభ కనబరిచిన సీఐలు, ఎస్సైలను ఎస్పీ అభినందించారు. విలేకరుల సమావేశంలో డీఎస్పీ, వారి సిబ్బంది పాల్గొన్నారు.

# తెలుగుదేశం పార్టీకి ప్రజల నుంచి అపూర్వ స్పందన

### - మాజీ ఎమ్మెల్యే రమేష్‌కుమార్‌రెడ్డి

**రాయచోటి, మే 9ప్రభాతవార్త:**

రాయచోటి నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీకి వాడవాడల అపూర్వస్పందన లభిస్తుందని రాయచోటి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇన్‌ఛార్జ్, మాజీ ఎమ్మెల్యే ఆర్. రమేష్‌కుమార్‌రెడ్డి అన్నారు. మంగళవారం రాయచోటి పట్టణం 25వ వార్డులో రాష్ట్రానికి ఇదేమి కర్మ కార్యక్రమాన్ని తెలుగుదేశం పార్టీ కార్యకర్తలతో నిర్వహించారు. ఈ సందర్భంగా రమేష్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ రాయచోటి నియోజకవర్గంలో నిర్వహిస్తున్న రాష్ట్రానికి ఇదేమి కర్మ రచ్చబండ కార్యక్రమాలకు యువతి యువకులు ప్రజలు మంచి భారీ స్పందన లభిస్తుందని, వైసిపని ప్రభుత్వంపై ప్రజా వ్యతిరేకత ఏర్పడిందన్నారు. వచ్చే ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ అఖండ మెజార్టీతో విజయం సాధిస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. తాము నియోజకవర్గంలో విస్తృతంగా పర్యటించి ప్రజల సమస్యలు తెలుసుకుని తాము అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రజా సమస్యలు పరిష్కరించడానికి మొదట ప్రాధాన్యమిస్తామన్నారు. 25వ వార్డులో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు, అభిమానులు, శ్రేయోభిలాషులు భారీగా పాల్గొన్నారు.



## స్థలాలను పరిశీలించిన జేసీ, ఆర్డీవో



**దువ్వూరు, మే 8, ప్రభాతవార్త:**

మండల కేంద్రమైన దువ్వూరులో ఆర్టీసీ బస్టాండు నిర్మించేందుకు అవసరమైన స్థలాలను అలాగే డీసీసీ బ్యాంక్ నిర్మాణానికి అవసరమైన స్థలాన్ని జిల్లా జేసీ గణేష్‌కుమార్, జమ్మలమడుగు ఆర్డీవో శ్రీనివాసులు పరిశీలించారు. వివరాల్లోకి వెళ్తే.. మండల కేంద్రమైన దువ్వూరులో ఆర్టీసీ బస్టాండు నిర్మించాలని పలు మార్లు ప్రజా సంఘాలు, రాజకీయ పార్టీ నాయకులు, ప్రజలు ప్రభుత్వం దృష్టికి తెచ్చారు. అందులో భాగంగా బస్టాండు నిర్మించేందుకు గాను శిథిలమైన పోలీసు నివాస గృహాల స్థలాన్ని, పాత దువ్వూరులోని గ్రామ కంఠం స్థలాన్ని అలాగే పోలీసు స్టేషన్ పక్కన ఉన్న స్థలాన్ని పరిశీలించారు. ఈమూడు స్థలాల్లో ఏదో ఒక చోట బస్టాండు నిర్మించేందుకు ఏర్పాటు చేస్తున్నారు. అందులో భాగంగానే స్థలాలు పరిశీలించామన్నారు. దువ్వూరులోని డీసీసీ బ్యాంక్ శాఖ సొంత భవనాన్ని నిర్మించేందుకు తెలుగు గంగ భవనంలో స్థలాన్ని కేటాయించాలని సహకార బ్యాంకు అధికారులు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారు. దీంతో దీనికి కూడ స్థలాన్ని పరిశీలించారు. ఆర్టీసీ బస్టాండు, డీసీసీ బ్యాంక్‌కు అవసరమైన స్థలాన్ని పరిశీలించి కలెక్టరుకు నివేదిక ఇస్తామన్నారు. వీరి వెంట రాష్ట్ర వ్యవసాయ సలహాదారుడు ఇరగంరెడ్డి తిరుపాల్‌రెడ్డి, తహసీల్దార్ రమాకుమారి, సర్వేయర్ పద్మావతి, ఆర్ఐ జాన్సన్, వీఆర్వోలు పాల్గొన్నారు.

# ఏపీఎండీసీలో పెనుమార్పులు

### - ఉద్యోగ విధులపై ప్రక్షాళన - తప్పులకు అవకాశం లేకుండా చర్యలు

**ఓబులవారిపల్లె, మే 8, ప్రభాతవార్త:**

ఓబులవారిపల్లె మండలం మంగంపేట ఏపీఎండీసీ ప్రాజెక్టులో పెనుమార్పులకు సీపీవో సుదర్శన్‌రెడ్డి ఆధ్వర్యంలో శ్రీకారం చుట్టారు. అంతేకాకుండా సంస్థ శాఖల్లో పని చేస్తున్న ఉద్యోగులు ఒకే చోట విధులు చేపట్టకుండా బ్లాస్టింగ్, డ్రిల్లింగ్, ఖనిజం, స్టాక్‌మార్కెట్, జియాలజీ పలు శాఖల్లో మార్పులు తెచ్చి ఉద్యోగులు షిఫ్ట్‌ల ప్రారం వారం వారం జంబ్లింగ్ పద్ధతిలో పనులు చేయాల్సి ఉంటుందని విజయవాడ ఉన్నతాధికారుల నుంచి ఆదేశాలు జారీ అయినట్లు అధికార వర్గాల ద్వారా తెలుస్తోంది. ఏది ఏమైనా మంగంపేట స్టాక్ పాయింట్ నుంచి అక్రమంగా తరలి వెళ్లిన ముగ్గురాయి రికవరీ కోసం లోలోపల విజిలెన్స్ అధికారుల ద్వారా విచారణ చేపడుతున్నట్లు విశ్వసనీయంగా తెలిసింది అంతేకాకుండా టీవీ అనే కంపెనీ ఒక కేజీ ముగ్గు రాయికి కూడా డీవోలు కట్టకుండా కొంత మంది పల్వరైజింగ్ మిల్లుల యజమానుల నుంచి వేల టన్నులు ముగ్గురాయిని ఎక్స్‌పోర్టు చేయడం పలు ప్రశ్నలకు తావిస్తోంది. ముగ్గురాయి పౌడర్ ఆడి ఎక్స్‌పోర్టు చేయాలని అయితే దీనికి విరుద్ధంగా కొంత మంది మిల్లుల యజమానులు తక్కువకు రాయిని విక్రయించి అధిక రేట్లకు రాయి సరఫరా చేస్తుండడంతో పలు విమర్శలకు తావిస్తున్నాయి. అంతేకాకుండా ఇకపై సంస్థ నుంచి అక్రమంగా ఒక్క ముగ్గు రాయిని కూడా తరలించేందుకు వీలులేకుండా గట్టి చర్యలు తీసుకుంటున్నట్లు తెలుస్తోంది.





**బయ్యర్లతో సమావేశం..**

స్థానిక ఏపీఎండీసీ కార్యాలయంలో సీపీవో సుదర్శన్‌రెడ్డి ముగ్గురాయి ఎక్స్‌పోర్టుకు సంబంధించిన వ్యాపారులతో సమావేశం ఏర్పాటు చేశారు. అన్ని విధాలా సంస్థ నియమ నిబంధనల ప్రకారం ముగ్గురాయి డీవోలు అనుమతులు పొందాలని అందుకు ముగ్గురాయి వ్యాపారులు సహకరించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. సంస్థ నిబంధనలు ప్రకారం ప్రతి ఒక్కరికి వర్తిస్తాయన్నారు. వీటికి అనుకూలించి అధికారులు, వ్యాపారులు సమన్వయంతో సంస్థ నియమ నిబంధనలు పాటించి వ్యాపార లావాదేవీలు కొనసాగించాలన్నారు. ఈ కార్యక్రమంలో మంగంపేటలో ముగ్గురాయి వ్యాపారస్థులు పాల్గొన్నారు.

# నిందితుల గాలింపు కోసం బృందాల ఏర్పాటు

### జిల్లా ఎస్పీ గంగాధరరావు

**మదనపల్లెక్రైం, మే 9 ప్రభాతవార్త :**

హత్యకేసు నిందితుల గాలింపు కోసం మూడు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసినట్లు జిల్లా ఎస్పి ఆర్.గంగాధర్‌రావు పేర్కొన్నారు. సత్యసాయిజిల్లా తనకల్లు మండలం కోటూరుకు చెందిన అక్రమ్ ఆదివారం రాత్రి మదనపల్లె మండలం వేంపల్లి పంచాయితీ కూకటిమానుగడ్డ సమీపంలో దారుణహత్యకు గురైన విషయం విధితమే. అయితేకారు నెంబర్ ఆధారంగా నిందితులు కడపజిల్లా పులివెందుల వాసులుగా నిర్ధారణ చేశారు. ఈ నేపథ్యంలో ఎస్పి మంగళవారం మదనపల్లెకు చేరుకొని సంఘటనా స్థలాన్ని పరిశీలించారు. ఘటనపై స్థానికులను విచారించారు. అలాగే ఖాదర్‌వల్లీ, సుధాకర్, బషీర్, రెడ్డిబాషా, వీరేంద్రప్రనసాద్‌లను తాలూకా పోలీస్‌స్టేషన్‌కు రప్పించి క్షుణ్ణంగా విచారించారు. ముఖ్యంగా హత్యకు గల కారణాలను అడిగి తెలుసుకొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కారు నంబర్ ఆదారంగా నిందితులను గుర్తించి వారి కోసం గాలిస్తున్నామన్నారు. మూడు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి గాలిస్తున్నట్లు చెప్పారు. కాగా ఇరువర్గాల వారు పెట్రోల్‌బంకులో చీకలబైలు చెక్‌పోస్టుల్లో గొడవ పడినట్లు ఆధారాలు ఉన్నాయన్నారు. సిసిపుటేజీలను పరిశీలించి ఆధారాలు సేకరించామన్నారు. దాంతో నిందితులు పులివెందుల వాసులుగా నిర్ధారణ చేశామని స్పష్టం చేశారు. అలాగే కేసు కొలిక్కి వచ్చిందన్నారు. అయితే నిందితులు సెల్‌పోన్లు స్విచ్ఛాప్ చేసుకొని పరారీలో ఉన్నట్లు తెలిపారు. టవర్ లోకేషన్ ఆదారంగా నిందితుల కోసం గాలిస్తున్నట్లు చెప్పారు. దర్యాప్తులో భాగంగా ఇద్దరి నిందితులను అదుపులోకి తీసుకొన్నట్లు సమాచారం. రహస్య ప్రదేవంలో ఉంచి క్షేత్రస్థాయి విచారణ చేస్తున్నట్లు తెలుస్తోంది. అనంతరం ఆయన ఆంధ్రా, కర్నాటక సరిహద్దు ప్రాంతమైన చీకలుబైలు చెక్‌పోస్టులు తనికీ చేసి సిబ్బందికి పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. కర్నాటక సరిహద్దు మండలాలైన రామసముద్రం, మదనపల్లె, పిటిఎం, బి.కొత్తకోట మండలాల్లో ఏర్పాటు చేసిన బార్డర్ చెక్‌పోస్టులను తనిఖీ చేశారు. సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ముఖ్యంగా హైవే బార్డర్ పెట్రోలింగ్‌ను ముమ్మరం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో డిఎస్‌పి కేశప్ప, సిఐలు మురళీక్రిష్ణ, సత్యనారాయణ, ఎస్ఐ హరిహరప్రసాద్, సిబ్బంది పాల్గొన్నారు.

## పిడుగుపడి రైతు మృతి

**పోరుమామిళ్ళ రూరల్, మే 09ప్రభాతవార్త:**

పోరుమామిళ్ళలో మంగళవారం మధ్యాహ్నం 3.10 గంటలకు రైతుమూల రామలక్ష్మిరెడ్డి (59) మీద పిడుగు పడడంతో మృతి చెందినట్లు గ్రామస్తులు తెలిపారు. సదరు విషయమై గ్రామ రెవెన్యూ అధికారిని విచారణ కోరగా కుడి చెవిమీద గాయం ఉన్నదని తెలిపారు. ఈ విషయం తహశీల్దార్‌కి తెలపడమైనానా ్నరు.



## అక్రమ ఏజెంట్ల ద్వారా గల్ఫ్‌కు వెళ్లి మోసపోవద్దు : ఎస్పీ

IVలో

## టమోటా వ్యాపారులపై తిరగబడ్డ రైతన్నలు

యార్డు గేటుకు తాళాలు రైతుల నిరసనలతో దిగివచ్చిన యార్డు అధికారులు
పక్క మార్కెట్‌లో మాదిరిగా రేట్లు వేయకుంటే లైసెన్సులు రద్దు
జాక్‌పాట్‌ను నిలిపివేయాలని, మూడు రోజులలో పట్టీలను రైతులకు చెల్లించాలి
మార్కెట్‌యార్డు ఛైర్మన్ రవినాయక్

III లో

# మైనార్టీలకు ప్రభుత్వంలో రక్షణకరువు

## టిడిపి నాయకులు ఆర్‌జె.వెంకటేష్

**మదనపల్లె, మే 10 ప్రభాతవార్త :**



వైకాపా ప్రభుత్వంలో దళితు లకు, మైనార్టీలకు రక్షణ కరువైందని టిడిపి రాజంపేట పార్లమెంటు అధి కార ప్రతినిధి ఆర్‌జె.వెంకటేష్ తెలి పారు. బుధవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ ప్రకాశంజిల్లా దర్శి నియోజకవర్గంలో వైసిపికి చెందిన మహిళా సర్పంచ్ ధనలక్ష్మి ఆత్మహత్య చేసుకోవడం అత్యంత భాదాకరమన్నారు. అప్పులు చేసి పనులు చేసిన వారికి బిల్లులు రాకపోవడంతో ఆమె ఆత్మహత్యకు పాల్పడిందన్నారు. ఎంతోమంది కాంట్రాక్టర్లు పనులు చేసి బల్లులు కోసం ఎదురుచూస్తూ అప్పుల పాలయ్యా రన్నారు. రాష్ట్రంలో దళితులపై, మైనార్టీలపై ప్రభుత్వం దాడులు చేయిస్తాం దన్నారు. వచ్చే ఎన్నికల్లో వైకాపా ప్రభుత్వానికి ప్రజలే తగిన బుద్ధి చెబుతా రన్నారు. కార్యక్రమంలో నాగూర్‌వల్లి, బాలుస్వామి, నవీన్‌చౌదరి, శివప్రసాద్, మధుబాబు పాల్గొన్నారు.

# వికాస్ స్కూల్ విద్యార్థిని లక్ష్మీ చేతనను అభినందించిన నారా లోకేష్

**కడప వైద్యవిభాగం, మే 10, ప్రభాతవార్త:**



పదో తరగతి ఫలితాలలో 596 మార్కులు సాధించిన వికాస్ స్కూలు విద్యార్థిని బి.లక్ష్మీ చేతనను స్కూలు కరస్పాండెంట్ వికాస్ హరికృష్ణ బుధ వారం కర్నూలు జిల్లాలో పాదయాత్ర చేస్తున్న నారా లోకేష్‌ను పశ్చిమ రాయలసీమ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామగోపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో గౌరవ ప్రదంగా కలిశారు. ఈ సందర్భంగా తెదేపా జాతీయ కార్యదర్శి నారా లోకేష్ వికాస్ స్కూలు విద్యార్థిని లక్ష్మీచేతన 596 మార్కులు సాధించడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. చేతనను అభినం దించి భవిష్యత్తులో మరింత ఉన్నత చదువులు చదవాలని ఆయన ఆకాంక్షిం చారు. కార్యక్రమంలో లక్ష్మీ చేతన తల్లిదండ్రులు, స్కూలు హెడ్మాస్టర్ హమీద్, 22, 44, 46 డివిజన్ ఇన్‌ఛార్జిలు పాల్గొన్నారు.

# ఎన్‌సిడిసిడి సర్వే లక్ష్యాన్ని చేదించాలి

## జిల్లా డిపిఎంఓ డాక్టర్ లోకవర్ధన్

**మదనపల్లెక్రైం, మే 10 ప్రభాతవార్త :**



మదనపల్లె అర్బన్ పరిధిలోని ఐదు అర్బన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యులు, ఏఎన్ఎంలు, వార్డు వాలంటీర్స్‌తో రామారావు కాలనీలోని యూపి హెచ్‌సిలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి అన్నమయ్య జిల్లా డిపిఎంఓ డాక్టర్ లోకవర్ధన్, ఎన్‌సిడిసిడిపిఓ డాక్టర్ శేషగిరిబాబులు పాల్గొని మాట్లాడుతూ జనాభాలో మొత్తం 74శాతం మాత్రం హెల్త్‌ఐడిలు చేవారని మిగి లిన జనాభాలోని వారికి అబాహెల్త్‌ఐడి చేయాల్సి ఉంది. భారతదేశంలోని ప్రతి పౌరుడికి ఆయుష్మాన్ భారత్ హెల్త్ అకౌంటు అవసరం అన్నారు. ప్రజలు వారి సమీప సచివాలయంలో ఉన్న హెల్త్ సెక్రటరీని కలసి వారి ఆధార్ నెంబర్ లింకు తో చేసుకోవాలి అన్నారు. ఒకే రోగికి ఐడిలింక్ చేయబడుచున్నది. దేశవ్యాప్తంగా ఒకే ఐడి నెంబర్‌లో రోగి ఆరోగ్య పరిస్థితి ఆన్‌లైన్ చేయబడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్యులు డాక్టర్ సల్మాన్‌ఖాన్, డాక్టర్ ముదాశిర, హెల్త్ ఎడ్యుకేటర్ మహమ్మద్‌రఫి, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# అమీర్‌బాబు ఆధ్వర్యంలో వడుగుల కార్యక్రమం

**కడప వైద్యవిభాగం, మే 10, ప్రభాతవార్త:**



అమీర్‌బాబు చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో స్వర్గీయ ఆల్ హజ్ వీఎస్ అమీర్ జాన్, తాహిర్ ఉన్నీ షా, జ్ఞాపకార్థంగా ఈనెల 23న మంగళవారం ముస్లిం మైనార్టీల పిల్ల లకు ఉచిత వడుగులు కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు కడప టీడీపీ నియో జకవర్గ ఇన్‌ఛార్జ్ అమీర్‌బాబు తెలిపారు. కావుతమ పిల్లలను వడుగులు చేయించాలను కునే ముస్లిం మైనార్టీలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్య క్రమంలో నగర అధ్యక్షులు సానపురెడ్డి శివకొండారెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నాసర్ అలీ, నగర ఉపాధ్యక్షులు కొండా సుబ్బయ్య, బీసీ సెల్ ఉపాధ్యక్షులు నాదెళ్ల దస్తగిరి, డివిజన్ ఇన్‌ఛార్జిలు బండి జయశేఖర్, కొండ్రెడ్డి జనార్ధన్‌రెడ్డి పాల్గొన్నారు.

# హిందూ ముస్లింల అనుబంధాన్ని విడదీయలేరు

## – సంఘ సేవకులు సలావుద్దీన్, సుబ్బారెడ్డి

**కడప వైద్యవిభాగం, మే 10, ప్రభాతవార్త:**



దేశంలో నివసిస్తున్న హిం దూ ముస్లిం సోదరులను మత తత్వ దుష్ట శక్తులు ఏవీ విడ దీయ లేవని అందుకు అసత్యా లతో తీసిన కేరళ స్టోరీ వల్ల ఎటువంటి చిచ్చు రగలక పోవ డమే నిదర్శనమని సంఘ సేవ కులు సయ్యద్ సలావుద్దీన్, సుబ్బారెడ్డి అన్నారు. విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ గుజరాత్ రాష్ట్రంలో గత ఐదేళ్లుగా 41,628 మంది మహిళలు అదృశ్యం అయ్యారని పోలీసుస్టేషన్‌లలో నమోదైన మిస్సింగ్ కేసులు చెబు తున్నా యన్నారు. కేవలం కర్ణాటకలో జరుగుతున్న ఎన్నికల దృష్ట్యా హిందూ ముస్లింల మధ్య వ్యతిరేక భావం సృష్టించి పబ్బం గడుపుకోవాలని బీజేపీ, ఆర్ఎస్ఎస్ ఆడిన నాటకమే కేరళ స్టోరీ సినిమా అన్నారు. కేరళ స్టోరీ సినిమా ప్రకారం 32వేల హిందూ యువతులు ముస్లిం యువకులను వివాహ మాడి ఇస్లాం మతం స్వీకరించి దేశ సరిహద్దులు దాటి సిరియా చేరుకొని ఐఎస్ఐలో చేరారని అనుకుందాం. మన దేశ రక్షణ వ్యవస్థ నిద్రపోతుందా? మోదీ పరిపా లనలో లోపం ఉందన్న అను మానం ప్రతి భారతీయుడిలో కలగకుండా ఉంటుందా అనుమానం కలగడం తోనే కేరళ స్టోరీ సినిమా అసత్యాన్ని హిందూ సోదరులే బయట పెట్టడంతో ఎటు వంటి ఘర్షణలు చోటు చేసుకోలేదన్నారు. బీజేపీ, మోదీ, షాల అసలు రంగును గుర్తించి హిందూ సోదరులు తగిన గుణ పాఠం నేర్పుతున్నారన్నారు. భారతదేశం లౌకికత్వానికి నిదర్శనమని సమైక్యతకు మత సామరస్యానికి నిదర్శనం హిందూ, ముస్లిం, శిక్, క్రైస్తవుల ఐక్యతే ప్రపం చానికి ఆదర్శమన్నారు. ఈ సమావేశంలో శివచంద్ర పాల్గొన్నారు.

# మినీ గోకులం షెడ్డు నిర్మాణ పనులు వేగవంతం

**వాల్మీకిపురం, మే 10 ప్రభాతవార్తః**



మినీ గోకులం షెడ్డు నిర్మాణ విషయంలో సంబంధిత రైతులకు త్వరితగతిన బిల్లులు చెల్లించాలని ఉపాధి సబ్బందిని పశుసంవర్ధకశాఖ వైద్యులు సుధీర్‌రెడ్డి అన్నారు. బుధ వారం స్తానిక మండల పరిషత్తు కార్యాలయంలో మినీగోకులం షెడ్ల నిర్మాణంపై ఎంపీడీఓ షబ్బీర్ అహ్మద్ అధ్యక్ష సమీక్ష సమావేశాన్ని నిర్వ హించారు. ఈ సమావేశానికి హాజరైన అధి కారులు, ఉపాధి సిబ్బందిని ఉద్దేశించి వైద్యులు సుధీర్‌రెడ్డి మాట్లాడుతూ చెల్లిం పులు విషయంతో త్వరితగతిన వివరా లను అప్‌లోడ్ చేయాలని షెడ్యేల్‌కులాలు, షెడ్యూలు తెగలు, వికలాం గుల లబ్దిదారులకు తొలి ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. అనంతరం ఎంపీ డీఓ మాట్లాడుతూ షెడ్ల నిర్మాణాన్ని వేగవం తం చేయడంతో పాటు సకాలంలో లబ్దిదారులకు బిల్లులు చెల్లించేలా ఉపాధి సిబ్బంది పనితీరు మెరుగుపరచు కోవాలన్నారు. కార్యక్రమంలో పశుసంవర్ధకశాఖ వైద్యులు అనూష, చరిత ఉపాధి సిబ్బంది చిన్నప్ప, చంద్రబాబు, సాయి, ఏపీఓ ప్రసాద్ పాల్గొన్నారు.

# జాతీయ లోక్ అదాలత్ విజయవంతం చేయండి

**వాల్మీకిపురం, మే 10 ప్రభాతవార్తః**



అధిక సంఖ్యలో కేసులు పరిష్కరించడం ద్వారా జాతీయలోక్ అదాలత్‌ను అందరం కలిసి విజయ వంతం చేద్దామని స్తానిక జూనియర్ సివిల్ కోర్టు ఇన్‌చార్జి ఆసిఫా సుల్తా నా అన్నారు. బుధవారం కోర్టు ఆవరణంలో జాతీయ లోక్ అదాలత్ ను విజయవంతం చేయడంపై వివిధ శాఖల అధికారులు సమావేశాన్ని ఉద్దేశించి జడ్జి మాట్లాడుతూ అప్పీలు లేని అందిమ విజయం లోక్‌అదాలత్ ముఖ్య ఉద్దేశ్యం అన్నారు. ఈనెల 13వ తేదీన కోర్టు ఆవరణంలో జాతీయ లోక్ అదాలత్ నిర్వహిస్తామన్నారు. దీర్ఘకాలిక పెండింగ్ కేసులు, సివిల్, క్రిమినల్ కేసులను లోక్ అదాలత్ ద్వారా ఒకే రోజులో పరిష్కారం పొందవచ్చునని సూచిం చారు. అన్ని శాఖల అధికారులు కక్షిదారులకు అవగాహన కల్పించి లోక్ అదాలత్ లో కేసులు పరిష్కారం అయ్యే విధంగా చూడాలన్నారను. లోక్‌అదాలత్‌పై కక్షి దారుల్లో అవగాహన కల్పిస్తే ప్రయోజనం ఉంటుందన్నారు. కార్యక్రమంలో న్యాయ వాధులు, పోలీసు అధికారులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# మట్టి మాఫియాను అదుపు చేయండి

**కడప వైద్యవిభాగం, మే 10, ప్రభాతవార్త:**



మట్టి మాఫియాను అదుపు చేయాలని ఏఐసీసీ మెంబర్ బండి జకరయ్య, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్ఏ సత్తార్‌లు అన్నారు. ఈ సంద ర్భంగా వారు బుధవారం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఇసుక మాఫియా, ఎర్రచందనం మాఫియా, మద్యం మాఫియా, భూ మాఫియాల కంటే మిన్నగా మట్టి మాఫి యా తయారైందని ఆరోపించారు. ఒక రైతు తన పొలానికి సారవంతమైన మట్టిని తోలుకోవడానికి ఇరిగేషన్, రెవెన్యూ అధికారుల అనుమతి తీసుకోవాల్సి న అవసరం ఉంటుంది. కానీ అవినీతి అధికారులు మాత్రం ఇచ్చే అనుమతులలో ఏ సర్వే నంబరులో ఉన్న భూమికి ఏ రైతుకు ఎప్పటి నుంచి ఎప్పటి వరకు ఎంత మట్టి తోలుకోవ డానికి అనుమతి ఇస్తున్నది వివరాలు ఇవ్వకపోవడం వలన రైతులు అవసరాల కోసమని రైతుల పేరు చెప్పి మట్టి మాఫియా అదుపు లేకుం డా ఇష్టం వచ్చినట్లు తవ్వుకుంటూ మట్టిని మనీ చేసుకుంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ మాఫియా గురించి కాంగ్రెస్ పార్టీ నాయకులం విషయాలు తెలుపుతూ చర్యలు తీసుకోవాలని కలెక్టరుకు ఫిర్యాదు చేశామన్నారు. అయినా ఎటువంటి చర్యలు తీసుకోలేదని భవిష్యత్తు తరాల అవసరం కోసం మట్టిని కాపాడకపోతే అనేక ఇబ్బందులు మొదలవుతాయన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి వెంటనే మట్టి మాఫియాను అదుపు చేయకపోతే కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆందోళనలు నిర్వహిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి కదిరి ప్రసాద్, ఆనంద్ పాల్గొన్నారు.

# తెదేపా శ్రేణులు మహాభారతానికి రూ.10,116లు విరాళం

**పీలేరు, మే 10 ప్రభాతవార్తః**



అన్నమయ్య జిల్లా పీలేరు తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి, నియోజక వర్గ బాధ్యులు నల్లారి కిశోర్ కుమార్‌రెడ్డి ఆదేశాల మేరకు పట్టణ అధ్యక్షులు సురేష్‌కుమార్‌రెడ్డి (కంచిసూరి) మండల ప్రధాన కార్య దర్శి లక్ష్మీకర ఆధ్వర యంలో మహా భారత కార్యక్రమానికి రూ.10,116లు విరాళం ఇచ్చారు. మహాభారత కమిటీ సభ్యులు వారికి ఘనంగా శాలువాతో సత్కరిం చారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ మనిషి జీవితంలో ఎదు రయ్యే సంఘర్షణలన్నింటిని మహా భారతంలోని కథలు స్పశిస్తూ ఉంటాయని వందల సంవత్సరాల నుంచి బాసిల్లుతున్న మహాభారతం మానవాళి మనుగడ ఉన్నంత వరకు ప్రకాశిస్తూ ఉంటుందన్నారు. ప్రతి ఒక రు ధర్మాన్ని ఆచరించాలని ఆధ ర్మమే మనల్ని కాపాడుతుందని వారు భక్తాదులను ఉద్దేశించి అన్నారు. కార్య క్రమంలో యువత అధ్యక్షులు రియాజ్, షామియానా జయన్న, కష్ణయ్య, లక్ష్మీ ప్రసాద్, హనీఫ్, చిరంజీవి, రామకష్ణ, సురేంద్ర, రమాదేవి, రామాంజులు, దాము, ఆనంద పాల్గొన్నారు.

# సామాజిక పోరాట యోధులు పీవీ.రావు


**పీలేరు, మే 10 ప్రభాతవార్తః**



మాలమహానాడు అన్నమయ్య జిల్లా ఉపాధ్యక్షులు జెట్టి మల్లి కార్జు న ఆధ్వర్యంలో మాలమహా నాడు వ్యవస్థాపకులు స్వర్గీయ పీవీ. రావు 74వ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికిమాలమహానాడు నాయ కులు గట్టప్ప, సుభాష్ పూలమాల వేసి జయంతి వేడుకలను ఘనంగా జరుపు కున్నారను. ఈ సందర్భంగా దరణీకుమార్ వారు మాట్లాడుతూ దళితులు ఐక్యత కోసం మొదటి నుంచి పోరాడటమే కాకుండా దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీం కోర్టు ద్వారా దళితులు కలిసే ఉండాలని తీర్పు తీసుకువచ్చి ఆపోరాటంలో తన ఐఎస్ ఉద్యోగాన్ని జాతి కోసం తణప్రాయంగా వదులుకొని ఎస్సీ వర్గీకర ణకు వెళ్లి పోరాడి విజయం సాధించిన పోరాట యోధుడు పీవీ.రావు వర్గీకరణ వ్యతిరేక పోరాటంలో భాగంగా దేశ రాజధాని డిల్లీలో తన ప్రాణాన్ని సైతం పోగొట్టుకున్న గొప్ప ఉద్యమ ధీరుడు మార్గదర్శకుడు పీవీ.రావు అని కొనియా డారు. కార్యక్రమంలో మాలమహానాడు నాయకులు ఆనంద, లోకనాధం, సుం దర్, రవీంధ్ర పాల్గొన్నారు.

# ఏపీఆర్ మైనారిటీ బాలికల గురుకుల జూనియర్ కళాశాలకు దరఖాస్తులు ఆహ్వానం

**వాల్మీకిపురం, మే 10 ప్రభాతవార్తః**



స్థానిక ఏపీఆర్ మైనారిటీ బాలి కల గురుకుల జూనియర్ కళాశాల 2023-24 విద్యాసంవత్సరానికి 2022-23 విద్యాసంవత్సరంలో 10 పాసైన విద్యా ర్థినిలు దరఖాస్తులు చేసుకోవాలని కళా శాల ప్రిన్సిపాల్ డాక్టర్ రమా మంజుల బుధవారం తెలిపారు. కళాశాలలో బైపీసీ 32, ఎంపీసీ లో 32, సీఈసీ గ్రూపులలో 28 సీట్లు ఖాళీ ఉన్నట్లు తెలిపారు. దర ఖాస్తు చేసుకునే అభ్యర్తులు ఏపీలో చదివి ఉంఆలన్నారు. పదోతరగతిలో తత్సమాన అర్హత పరిక్షలలో 50శాతం మార్కులు, ఆంగ్లంలో కనీసం 40 శాతం మార్కులు సాధించి ఉండాలన్నారు. ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలన్నారు. వివరాలకు సెల్ నెంబరు 8008304066 ను సంప్రదించాలన్నారు.

# ఆర్ట్స్ కాలేజ్ సెంటర్‌ను పరిశీలించిన కలెక్టర్

**కడప మే 10, ప్రభాతవార్త**



వైఎస్ఆర్ జిల్లా వ్యాప్తం గా పాలి సెట్ పరీక్షలు ప్రశాం తంగా నిర్వహించినట్లు కలెక్టర్ విజయ రామ రాజు పేర్కొన్నారు. బుధ వారం పాలీసెట్ 2023 పరీక్షలకు వైఎస్ఆర్ జిల్లా లో కడప టౌన్ 13 సెంటర్లలో ప్రొద్దుటూరు టౌన్‌లో 10 సెంటర్లలో పరీక్షలు జరిగాయి. పాలిసెట్ పరీక్షల నిర్వహణలో బాగంగా జిల్లా కలెక్టర్ కడప టౌన్ లోని ఆర్ట్స్ కాలేజ్ సెంటర్ ను సందర్శించి అక్కడ జరిగే పరీక్ష విధానాన్ని పరిశీలించడం జరిగిం ది. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... జిల్లా వ్యాప్తంగా 4304 మంది బాలురు 2920 బాలి కలు మొత్తం 7224 మంది 91.29 శాతం విద్యార్థులు హాజరయ్యా రన్నారు.

జిల్లా స్థాయిలో ముందస్తు చర్యలు చేపట్టి అధికారుల సహకారంతో ప్రతి సెంటర్‌లో పారదర్శకంగా పరీక్షల నిర్వహణకు ఇన్విజి లేటర్లు, చీఫ్ సూపెరిం డెంట్స్, రూట్ ఆఫీసర్లు , ఫ్లయింగ్ స్క్వాడ్స్ ను ఏర్పాటు చేశారు. పరీక్ష సెంట ర్‌లలో అన్ని రకాల మౌలిక ఏర్పాట్లతో ముంద స్తుగా ప్రతి సెంటర్లో ఫ్యాన్లు లైట్లు టాయిలెట్స్ త్రాగునీరు ఉండే విధంగా చర్యలు తీసుకొని పార దర్శకంగా పాలిసెట్ ప్రశాంతంగా నిర్వహించినట్లు తెలిపారు.

# వైవీయూ వీసీగా ఆచార్య చింత సుధాకర్

**వైవీయూ, మే 10, ప్రభాతవార్త:**



యోగి వేమన విశ్వవిద్యాలయం ఉపకులపతిగా ఆచార్య చింత సుధాకర్ నియమితులయ్యారు. ఈయన శ్రీ కృష్ణా దేవరాయ విశ్వవిదా ్యలయంలో వృక్షశాస్త్ర ఆచార్యులుగా పనిచేసి రిటైర్డు అయ్యారు. కొన్ని నెలలుగా వైవీయూకు ఇన్‌చార్జ్ వీసీ పాలన కొనసాగింది. ఉన్నత విద్యాశాఖ బుధవారం ఆచార్య చింత సుధాకర్‌ను వీసీగా నియమించారు. ఈయన మూడు సంవత్సరాలు యోగి వేమన విశ్వవిద్యాలయం వీసీగా కొనసాగుతారు. ఆచార్య చింత సుధాకర్ నేడు వైవీయూ వీసీగా బాధ్యతలు చేపట్టారు.

# గుంట వెంకట సుబ్బయ్య జ్ఞాపకార్థం అన్నదానం

**పులివెందుల, మే 10, ప్రభాతవార్త ః**



పులివెందులలోని పాత మార్కెట్ ఆంజనేయస్వామి ఆలయంలో బుధవారం భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహిం చారు. గుంట వెంకటసుబ్బయ్య జ్ఞాప కార్థం ఆయన కుమారుడు పాత్రికేయుడు గుంట క్రిష్ణకుమార్ (కిట్టు) అన్నదానం చేశారు. తన తండ్రి సామాజిక సేవ చేసుకుంటూ ఉపాధ్యాయ వృత్తిలో మంచి గుర్తింపు తెచ్చుకున్నారన్నారు. ఆయన ఆశయాలకు అనుగుణంగా అన్నదానం చేసినట్లు కిట్టు తెలిపారు. కార్యక్రమంలో గుంట విజయమ్మ, గుంట మధు, గుంట రమణమ్మ, దుర్గాప్రసాద్, ఓంప్రకాష్, భాను ప్రకాష్‌రెడ్డి, హితేంద్ర, ఆలయ నిర్వాహకులు చలమారెడ్డి, ప్రతాప్‌రెడ్డి, రామిరెడ్డి, రంగారెడ్డి, మల్లారెడ్డి, చంద్రప్రతాప్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సంక్షేమమే వైకాపా ధ్యేయం

**పులివెందుల రూరల్, మే 10, ప్రభాతవార్త ః**



ప్రజా సంక్షేమమే వైకాపా ప్రభుత్వ ధ్యేయమని కడప ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి అన్నారు. పులి వెందుల మండ లంలోని చంద్ర గిరి గ్రామంలో బుధవారం గడప గడపకు వైకాపా కార్యక్రమం లో ఆయన పాల్గొని స్థానికులతో మాట్లా డారు. ప్రతి ఇంటి వద్దకు వెళ్లి సమస్యలపై ఆరా తీశారు. ప్రభుత్వం అందించిన ట్రై సైకిళ్లను దివ్యాంగులకు పంపిణీ చేశారు. అంతకు ముందు లింగాల మండలం మురారిచింతల గ్రామం లోని సీతారాముల కల్యాణం, విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమాలు ఎంపీ అవినాష్‌రెడ్డి హాజరయ్యారు. పార్టీ కార్యాలయంలో పలు ప్రాంతాల నుండి వచ్చిన వైకాపా నాయకులు ఎంపీని కలిశారు.

# న్యాయం చేయాలని ఎస్పీకి వినతి

**కడప వైద్యవిభాగం, మే 10, ప్రభాతవార్త:**

బద్వేలు మండలం చెన్నంపల్లె గ్రామంలో గత నెల 27న వైసీపీ నేతల ఇంటిపై దాడి చేసి ఇళ్లు ధ్వం సం చేసిన కేసులో న్యాయం చేయా లని బాధిత మహిళ లక్ష్మీదేవి బుధ వారం జిల్లా ఎస్పీ కేకేఎన్ అన్బు రాజన్‌కు వినతిపత్రం సమర్పిం చారు. తెదేపా రాష్ట్ర మహిళా కమిటీ ఉపాధ్యక్షురాలు ఝాన్సీ, పార్లమెంటు మహిళా కమిటీ నిర్వాహక కార్యదర్శి ఆదిలక్ష్మి, మార్తమ్మతో కలిసి జిల్లా పోలీసు కార్యాలయంలో ఎస్పీని కలిశారు. దాడి చేసి ఎత్తుకెళ్లిన తన ఇంటి సామాన్లు, బీరువా, సర్టిఫికెట్లు ఇప్పించాలని ఆమె విజ్ఞప్తి చేశారు. దాడికి పాల్ప డిన వారిపై కఠిన చర్యలు తీసుకొని న్యాయం చేయాలని కోరారు.


# చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

**దువ్వూరు మే 10, ప్రభాతవార్త**

మండల పరిధిలోని చింతకుంట గ్రామానికి చెందిన బైరవుడు (40) అనే వ్యక్తి చికిత్స పొందుతూ బుదశారం మృతి చెందినట్లు దువ్వూరు పోలీసులు తెలి పారు. చింతకుంటకు చెందిన భైరవుడు గత నెల 30వ తేదీ కూలి పనుల నిమిత్తం దువ్వూరుకు వెళ్లి పనులు ముగించుకొని ఇంటికి వస్తుండగా చింతకుంట గ్రామ పంచాయతీలోని అరుంధతీనగర్ వద్ద కడప-కర్నూలు జాతీయ రహదారి పై భైరవుడు వస్తున్న మోటారు బైకును వెనక నుంచి కారు ఢీకొంది దీంతో బైరవు నికి గాయాలు కాగా చికిత్స నిమిత్తం ప్రొద్దుటూరు ప్రభుత్వ ఆసు పత్రికి తరలిం చారు. మెరుగైన చికిత్స కోసం కర్నూలుకు తరలించగా అక్కడ చికిత్స పొందు తూ మృతి చెందినట్లు బంధువులు తెలిపారు. ఈ మేరకుమృతుడి భార్య ఇచ్చిన పిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై రాఘవేంద్రరెడ్డి తెలిపారు.

# కర్నాటక బిజెపి అభ్యర్థి రాథోడ్‌పై ఫిర్యాదు

**పోరుమామిళ్ళ రూరల్, మే 10ప్రభాతవార్త:**



కర్నాటక ఎన్నికల నేపథ్యంలో ఓటమి దాదాపు ఖాయం చేసుకున్న బిజెపి నేతలు అధికారంలో ఉన్నప్పుడు ఎలాంటి అభివృద్ధి పనులు చేయ కుండా, రాష్ట్రంలో మంత విద్వేషాలతో రెచ్చగొడుతూ, ప్రభుత్వ ఆస్తులను అమ్ము తూ పరిపాలన సాగించిన ఈ నేతలు, ఆ రాష్ట్రంలో అనేక దౌర్జన్యాలకు పాల్పడుతున్నారు. ఈ క్రమంలోనే చిత్తాపూర్ బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి విక్రమ్ సింగ్ రాథోడ్, జాతీయ కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేతో పాటు, వారి కుటుంబ సభ్యులను హత్య చేస్తానంటూ ఫోన్ సంభాషణలో తీవ్రంగా దూషిస్తూ మాటా ్లడిన కారణంగా కాంగ్రెస్ పార్టీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షుడు గిడుగు రుద్రరాజు ఆదేశాల మేరకు రాష్ట్ర వ్యాప్తంగా కా ంగ్రెస్ శ్రేణులు, పోలీసుస్టేషన్‌లలో విక్రమ్ సింగ్ రాథోడ్‌పై ఫిర్యాదులు చేయడం జరుగుతుంది. అందులో భాగంగా బుధవారం పోరుమామిళ్ళ పోలీసుస్టేషన్ ఎస్ఐ హరిప్రసాద్ కి, చిత్తూరు ఎమ్మెల్యే, బిజెపి అభ్యర్థి విక్రమ్ సింగ్ రాథోడ్‌పైన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రతినిధిఅన్వర్ ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు బుడిగి శ్రీను, యువజన కాంగ్రెస్ నాయకులు సలీంలు పాల్గొన్నారు.

# జగనన్నకు చెబుదాంతో మరింత బాధ్యత : కలెక్టర్ గిరీషా

**రాయచోటి మే 10, ప్రభాతవార్త**



'జగనన్నకు చెబుదాం' కార్యక్రమం ద్వారా ప్రజల అర్జీల పరిష్కార విధానంలో మరింత బాధ్యత పెరిగిందని జిల్లా కలెక్టర్ గిరీషా పిఎస్ తెలిపారు. బుధవారం అన్నమయ్య జిల్లా కేంద్రం రాయ చోటి కలెక్టరేట్ లో "జగనన్నకు చెబుదాం" అనే కార్యక్రమం పై జిల్లా కలెక్టర్ గిరీషా పిఎస్, జిల్లా ఎస్పీ గంగా ధరరావు సంయుక్తంగా కలిసి ప్రెస్ మీట్ నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ గిరీషా పిఎస్ మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేనివిధంగా ప్రజా సంక్షేమ పథకాలను అమలు చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం "జగనన్నకు చెబుదాం" అనే మరో కొత్త కార్యక్రమాన్ని రాష్ట్ర ముఖ్య మంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి మంగళవారం లాంఛనంగా ప్రారం భిం చారన్నారు. వినతులను సంతృప్తికర స్థాయిలో పరిష్కరించడమే 'జగనన్నకు చెబుదాం' కార్యక్రమ ప్రధాన లక్ష్యం అన్నారు. కార్యక్రమంలో డిఆర్ ఓ సత్య నారాయణ, జిల్లా సమాచార మరియు పౌర సంబంధాల అధికారి భరత్ కుమార్ రెడ్డి, కలెక్టరేట్ ఏఓ బాలకృష్ణ పాల్గొన్నారు.

# భక్తుల కొంగు బంగారం ఇరుగులమ్మ



**రామాపురం, ప్రభాతవార్త:**



కడపజిల్లా రామాపురం మండలం హసనాపురం గ్రామం పప్పిరెడ్డి వంశీయుల ఇలవేల్పుగా వెల్లివిరుస్తున్న ఇరుగులమ్మ సిరిసంపందలకు , ధనధాన్యాలకు నెలవుగా విరిసిల్లుతూ అలనాటి నుంచి నేటి వరకు పప్పిరెడ్డి వంశీయులకు అరాధ్యదైవం ఇరుగులమ్మ పూర్వ పరాలు ఇలా వున్నాయి. .. స్థానికుల కథనం ప్రకారం ఇరుగులమ్మ పుట్టినిల్లు గాలివీడు మండలం నక్కలవారిపల్లె గ్రామం పందికుంట వంశీయులలో సంతాన లేమితో బాధపడుతూ అనేక పుణ్యక్షేత్రాల దర్శనానంతరం ఇరుగులమ్మ మహిమ తెలిపిన భక్తుల అనతి ప్రకారం పందికుంట వంశీయులు మావురాగిరిపట్టణం చేసి అమ్మను ప్రార్థించగా అమ్మ కృపవలన పట్టిన బిడ్డకు ఇరుగులమ్మ నామకరణం చేశారు. ఇరుగులమ్మ యుక్తవయస్సు వచ్చు సమయానికి తల్లిదండ్రులు సరైన వరుడి కోసం ప్రయత్నించు చుండగా ఇరుగులమ్మ తన ఇష్టప్రకారం కడప జిల్లా రామాపురం మండలం హసనాపురం పప్పిరెడ్డి వంశీయులలో తనకు తగిన వరుడు గలడని తల్లిదండ్రులకు తెలపగా వారికి ఇష్టం లేదని తెలియడంతో ఇరుగులమ్మ స్వయంగా ఎకాకిగా హసనాపురం చేరుకున్నది. పప్పిరెడ్డివారి ఇంట వివాహమాడిన నాటి నుంచి నేటి వరకు ఇరుగులమ్మ ప్రతివ్రత లక్షణాలతో ఆ కుటుంబ ఇలవేల్పుగా మారింది.

పూర్వం కృత, త్రేత, ద్వాపర యుగాలకంటే ముందు ఆదిపరాశక్తి అవతరించిన ఇరుగులమ్మ ఆలయం మావురాగిరి పట్టణం నందు వెలసింది.అప్పటి నుంచి రాజులు మౌళిక పార్వతీదేవి ఆదర్శదంపతులుగా ఉండి అమ్మవారిని పూజిస్తూ ఎలాంటి లోటు లేకుండా ప్రజలను పూజించేవారు. శివధర్మరాజులు పూజలతో నారికేళములతో జంతుబలులతో అమ్మవారిని పూజించుచుండిరి. అనంతరం ఒరుగంటి రాజులు శివుని పూజించాలి కానీ రక్తపిపాసి అయిన ఇరుగులమ్మను పూజింపవద్దని ఇరుగులమ్మను కారడవినందు వదిలి కాళ్ళు, చేతులు నరికి కంటముగోసి అడవిలో పరుండ బెట్టమని రాజగిరిరాజు కాటమరెడ్లు ఆదేశించిరి. అలాగే అడ్డబొట్టు పెట్టినా ఇరుగులమ్మను అమ్మ అని పిలిచిన నాలుక కోస్తామని ప్రజలకు ఆజ్ఞ చేసిరి. అనంతరం రాజదంపతులు సంతానం లేక అనేక పుణ్యక్షేత్రాలను దర్శించి కాశీ పట్టణం చేరుకున్నారు. వారు ప్రయాణంలో అలసి నిదురించిరి. స్వప్నం నందు అమ్మవారు కనిపించి మాకు సంతానం కావాలంటే కాశీలోని శివాలయంలో తడిబట్టలతో శివుని పూజించిన సంతానం కలుగునని చెప్పినడిట మాకు కులదేవతను కానలకు పంపి అష్టకష్టాలు పెట్టినారు కావున సంతానలేమి అలని తెలిపెను. అప్పుడు వారికి వివారలు తెలిపి 7 సంవత్సరాలు ఎండిన గజనిమ్మతోట కలదని అందు ముందు శివాలయం కలదు. అక్కడ ఒక్క చెట్టుకు ప్రదక్షిణ చేసిన అది చిగురించును. కాయ కాయను ఆ పండును సగం భాగంగా పంచుకుని భుజించు మనేను. అలాగేనని శివుడు ప్రత్యక్షమై విషయంము అలాగదే చెప్పును. అనంతరం పదినెలలకు కాన్పు కావాల్సిన సమయానికి ఇరుగులమ్మ గర్భమున ప్రవేశించి రాహుకాల సమయమున జన్మించెను. అప్పుడు పురోహితులు గ్రహ స్తితులు పరికించి బిడ్డను ఇనుప పెట్టే నందు పెట్టి అడవిలో వదిలిపెట్టి రమ్మని సేవకులను ఆదేశించగా వారు అడవిలోనికి తీసుకుపోయి ఒక చెట్టు నీడను వదిలిపెట్టిరి. ఆ రాజుకు వేలాది ఆవుల మందల కలవు. వాటిలో కామధేనువు ఒకటి ఇరుగులమ్మ అజ్ఞ మేరకు బిడ్డకు ప్రతి నిత్యం పాలు ఇస్తుండేను. ఒకనాడు రాజు ఆవుల మందలోని ఆవును పాలు పిండమని ఆజ్ఞాపించేను మరుసటి రోజు గోపాలకు ఆవు పాలు పిండగా రక్తము వచ్చే చుండేను. అనంతరం గోపాలకులు ఆవును వెంబడించగా అడవిలోని పొదలోనికి పుట్టపై బాలిక కనిపించెనునని తెలపగా రాజు రాజ్యంగా వడ్డెరలను పురమాయించి పుట్టను తవ్వి పాప రహవ్యము తెలపమునగా బోయుల పుట్ట తవ్విన కొలది పెరుగుతుండేను. ఆవిషయం రాజుకు తెలిపిరి. ఆనాటి రాత్రి బోయలకు స్వప్నము నందు ఇరుగులమ్మ కనిపించి పసుపు , కుంకుమ , బలిపిల్ల , బోనాలతో రాజు రాజ్యానికి తీసుకుని పోవలయునని ఆదేశించేను. అనంతరం రాజు అలాగేనని ఇరుగులమ్మను తీసుకువచ్చెను. పరపురుషుడితో వివాహం చెస్తే రాజ్యం నాశనం అవుతుందని తెలిపెను.అనంతరం తన ఇష్ట ప్రదేశం ఎంపిక చేసుకుని భక్తులకు కొంగుబంగారంగా ఇరుగులమ్మ నిలిచిందని పూర్వీకుల కథనం.

**ఆలయ ధర్మకర్త ఎమన్నారంటే ...**

తమ ఇలవేల్పు అయిన ఇరుగులమ్మ స్వప్నంలో కనిపించి ఆలయ పున:నిర్మాణం చేపట్టాలని ఆదేశించగా పప్పిరెడ్డి సహదేవరెడ్డి మరుసటి రోజు నుంచి ఆలయ జీర్ణ వ్యవస్థ నుంచి తన సొంత ఖర్చులతో పున:నిర్మాణం గావించుటకు పూనుకునగా స్థానికు లు, గ్రామస్థులు , పప్పిరెడ్డి వంశీయు ల అందరితో కలసి చందాల రూ పంలో రూ.8లక్షలు విరాళాలు సేక రించి ఆలయాన్ని పున:నిర్మాణం చేయుటకు దేవాదాయ శాఖలో జమ చేయడం జరిగింది. దేవాదాయ శాఖ వారు రూ.43లక్షలు మంజూరు చేయగా తానే ముందు ఉండి ఆలయ నిర్మాణాలను పూర్తి చేయించి విగ్రహ ప్రతిష్ట కూడా చేయడం జరిగింది. మొత్తం రూ.75లక్షలు ఖర్చు అయినట్లు ఆలయ ధర్మకర్త తెలిపారు. అనంతరం ధర్మకర్తగా వ్యవహరించిన సహదేవరెడ్డిని దేవాదాయ శాఖ వారు ఛైర్మన్ బాధ్యతలు అప్పగించడం జరిగింది.

**పేరు మార్చుకోబడినది**

మర్రికుంట ఇరగం రెడ్డి s/o. మర్రికుంట చిన్నప్పరెడ్డి డో.నెం. 6/196, పక్కిరెడ్డి గారి పల్లె, గాలివీడు (పో,గ్రా), మండలం. అన్నమయ్య జిల్లా. అను నేను నా పేరును మర్రి కుంట చిన్న ఇరగంరెడ్డి s/o. మర్రికుంట చిన్నప్పరెడ్డిగా మార్చుకోవడం జరిగింది. నా ఆధార్ కార్డు, పాన్‌కార్డులో కూడా ఇలానే ఉంది. అఫిడవిట్ తేదీ: 09-05-2023

**WANTED**

Diploma E.E.E : BC(B) for the Post of High skilled Contract Labour and 10th Pass : BC (B) for the post of Un-skilled contract Labour.

**M/s. S.N. CONSTRUCTIONS**
KADAPA , Mob: 99858 67887



జాతీయ వెనుకబడిన తరగతుల కమిషన్ ఛైర్మన్ గంగారం అహిర్‌తో సమావేశమైన సిఎస్ శాంతికుమారి, డిజిపి అంజనీకుమార్

## జాతీయ బిసి కమిషన్ ఛైర్మన్‌తో సిఎస్, డిజిపి భేటీ

**హైదరాబాద్ మే 9, ప్రభాతవార్త:** వెనుకబడిన తరగతుల జనగణన, సమస్యలు తదితర అంశాలను పరిశీలించేందుకు జాతీయ వెనుకబడిన తరగతుల కమిషన్ ఛైర్మన్ గంగారం అహిర్ హైదరాబాద్ పర్యటనకు విచ్చేశారు. ఆయన వెంట జాతీయ బిసి కమిషన్ సలహాదారు రాజేష్ కుమార్ కూడా ఉన్నారు. ఈ సందర్భంగా మంగళవారం ఉదయం ఛైర్మన్ అహిర్‌ను రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, డిజిపి అంజనీకుమార్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఒకరోజు పర్యటన నిమిత్తం హైదరాబాద్ వచ్చిన అహిర్‌తో హరిత ప్లాజాలో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ బలహీనవర్గాల పథకాలను గూర్చి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి వివరించారు. రాష్ట్రం బడుగు, బలహీనవర్గాలకు అమలవుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలు తీరుతెన్నులను గూర్చి తెలియచేశారు. అంతేకాకుండా ఓబీసీలకు రిజర్వేషనడ్లు, రిజర్వేషన్లలో రోస్టర్ అమలును గూర్చి వెల్లడించారు. కాగా రాష్ట్రంలో మహిళల భద్రత కోసం ఏర్పాటుఉ చేసిన షీ టీమ్స్, పోలీస్ విభాగం చేపట్టిన వివిధ కార్యక్రమాలనడు గూర్చి డీజీపీ అంజనీకుమార్ తెలియచేశారు. అదేవిధంగా జాతీయ వెనుకబడిన తరగతుల కమిషన్ ఛైర్మన్ గంగారంతో మెదక్‌లోని ఆర్డినెన్స్ ఫ్యాక్టరీ సీఎండీ, భారత్ డైనమిక్ లిమిటెడ్ (బీడీఎల్) చీఫ్, హైదరాబాద్, ఉస్మానియా యూనివర్సిటీల ఛాన్సలర్లు, డీడీ న్యూస్ రీజినల్ హెడ్ తదితరులు భేటీ అయ్యారు.

## జనాభా కంటే సెల్‌ఫోన్లు ఎక్కువ!

3.5 కోట్ల జనాభాకు 4 కోట్ల కనెక్షన్‌లు

దేశంలోనే అత్యధికం: సిఎస్ శాంతికుమారి

**హైదరాబాద్ మే 9, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రం అనే టెలికాం సూచిలలో ఇతర రాష్ట్రాల కంటే చాలా ముందుందని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి పేర్కొన్నారు. మంగళవారం ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి అధ్యక్షత స్టేట్ బ్రాడ్‌బ్యాండ్ కమిటీ సమావేశంలో టెలికాం రంగంలో మౌలిక సదుపాయాలకు సంబంధించి ఇంటర్ డిపార్ట్‌మెంట్ సమస్యలపై చర్చించారు. ఇంధన శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సునీల్ శర్మ, ఐటి ముఖ్యకార్యదర్శి జయేష్‌రంజన్, ఆర్ అండ్ బి కార్యదర్శి శ్రీనివాసరాజు, పి అండ్ ఆర్ కార్యదర్శి సందీప్‌కుమార్‌సుల్తానియాతో పాటు బిఎస్ఎన్ఎల్ అధికారులు పాల్గొన్నారు. ఖదాపు 3.5కోట్ల జనాభాకు నాలుగు కోట్లకు పైగా మొబైల్ కనెక్షన్‌లతో టెలిసాంద్రత 107శాతం దేశంలో అత్యధికం అన్నారు. 97.7శాతం గ్రామాలు మొబైల్ కనెక్టివిటితో ఉన్నాయన్నారు. దేశంలో 5 జి ప్రారంభించిన అతికొద్ది రాష్ట్రాల్లో తెలంగాణ ఒకటన్నారు. పెండింగ్‌లో ఉన్న రైట్ ఆఫ్ వే దరఖాస్తుల పరిస్థితిని సమావేశంలో సమీక్షించారు. 5 జి సేవలను వేగవంతం చేసేందుకు వర్కింగ్ కమిటీని ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. రాష్ట్రంలో ఎక్కడైనా ఏ రకమైన తవ్వకాలనైనా ప్రారంభించేందుకు కాల్ బి ఫోర్ యు డిగ్ యాప్ ద్వారా ముందస్తు సమాచారం అందించిన తరువాత తవ్వకాలు చేయాలని సమావేశంలో నిర్ణయించారు. రాష్ట్ర ప్రభుత్వంలోని అన్ని ఇంజనీరింగ్ విభాగాలు ముందుగా యాప్‌ను ఉపయోగించేలా అవసరమైన ఆదేశాలు జారీ చేయాలని ప్రభుత్వా ప్రధాన కార్యదర్శి కోరారు.

## జార్ఖండ్ నక్సల్స్ కాల్పుల్లో నగరవాసి మృతి

**హైదరాబాద్ (ఎల్.బి.నగర్), మే 9, ప్రభాతవార్త:** జార్ఖండ్ రాష్ట్రంలో నక్సలైట్లు నగరానికి చెందిన ఓ వ్యక్తిని కాల్చి చంపారు. హైదరాబాద్ కొత్తపేటలోని విజయపురికాలనీలోని సన్‌షైన్ అపార్ట్మెంట్లో వీ.శరత్‌బాబు(55) నివాసం ఉంటున్నాడు. ఆంధ్రప్రదేశ్‌కు చెందిన రాజ్యసభ సభ్యుడు సీఎం రమేష్ కంపెనీలో మేనేజర్‌గా పనిచేస్తున్నాడు. గతంలో ఒరిస్సాలో జరిగిన ప్రాజెక్టు వర్క్‌లో కూడా ఇతను పనిచేశాడు. కాంట్రాక్టు వర్క్ విషయమై నాలుగు రోజుల క్రితం శరత్‌బాబు ఝార్ఖండ్ వెళ్ళాడు. కాగా మంగళవారం విధి నిర్వహణ నిమిత్తం వాహనంలో వెళ్తుండగా అతన్ని కాల్చి చంపారు. శరత్‌బాబుకు భార్య ఒక కొడుకు ఉన్నారు. మృతదేహాన్ని ప్రత్యేక విమానంలో అర్ధరాత్రి వరకు నివాసానికి తీసుకు వస్తున్నట్లు బంధువులు తెలిపారు. శరత్‌బాబు మృతితో స్థానికంగా విషాద ఛాయలు నెలకొన్నాయి.

# అయిదు, ఆరేళ్లుగా ఇంటర్ ఫలితాల్లో బాలికలదే హవా

● ప్రైవేటు కాలేజీల కంటే గురుకులాల్లోనే ఉత్తీర్ణత శాతం ఎక్కువ

**హైదరాబాద్, మే 9, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో గత 5, 6 ఏళ్లుగా ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షల ఉత్తీర్ణతలో బాలికలే ముందంజలో ఉంటున్నారు. ఉత్తీర్ణతా శాతంలో సెకండియర్‌తోపాటు మొదటి సంవత్సరం ఫలితాల్లోనూ బాలికలే ముందుంటున్నారు. సెకండియర్ ఫలితాల్లో బాలుర కంటే బాలిలకల ఉత్తీర్ణత 15.97 శాతం ఎక్కువగా ఉండగా.. మొదటి సంవత్సరంలో 14.02 శాతం ఉత్తీర్ణత ఎక్కువగా సాధించారు. మొదటి సంవత్సరంలో 23 మంది విద్యార్థులపై మాల్‌ప్రాక్టీస్ కేసులు నమోదు చేయగా.. ఒక్కరి ఫలితాలను విత్‌హెల్డ్‌లో పెట్టారు. ఇక ద్వితీయ సంవత్సరంలో 46 మందిపై మాల్ ప్రాక్టీస్ కేసులు నమోదు చేయగా.. 11 మంది విద్యార్థుల ఫలితాలను విత్‌హెల్డ్‌లో పెట్టారు.

**ఇంటర్ ఫలితాల్లో వివిధ గణాంకాలు**

మొదటి సంవత్సరంలో 4,82,675 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కాగా వారిలో 2,97,741 మంది ఉత్తీర్ణత సాధించారు. ఉత్తీర్ణత శాతం 61.68 శాతంగా నమోదు. వీరిలో బాలికలు 68.68 శాతం కాగా బాలురు 54.66 శాతంగా ఉన్నారు. ద్వితీయ సంవత్సరంలో 4,65,478 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కాగా వారిలో 2,95,550 మంది పాసయ్యారు. వారిలో బాలికలు 71.57 శాతం ఉత్తీర్ణత సాధించగా.. బాలురు 55.60 శాతం పాసయ్యారు.

**గ్రేడుల వారీగా విద్యార్థుల వివరాలు**

ఏ గ్రేడ్ సాధించిన వారు మొదటి సంవత్సరంలో 1,75,505 మంది ఉండగా ద్వితీయ సంవత్సరంలో 1,91,698 మంది ఉన్నారు. అలాగే బి గ్రేడ్ సాధించిన వారు ఫస్టియర్‌లో 75,820 మంది కాగా ద్వితీయ సంవత్సరంలో 64,385 మంది ఉన్నారు. సి గ్రేడ్ సాధించిన వారు ఫస్టియర్‌లో 31,659 మంది ఉండగా ద్వితీయ సంవత్సరంలో 21,166 మంది ఉన్నారు. డి గ్రేడ్ సాధించిన వారు ఫస్టియర్‌లో 14,757 మంది ఉంటే ద్వితీయ సంవత్సరంలో 7784 మంది ఉన్నారు. కంపార్ట్‌మెంటల్‌లో 10,517 మంది పాసయ్యారు.

**యాజమాన్యాల వారీగా ఫలితాల వివరాలు..**

రాష్ట్రంలో మార్చిలో జరిగిన ఇంటర్‌ఫలితాల్లో ప్రైవేటు జూనియర్ కాలేజీల్లో చదివిన విద్యార్థుల కంటే ప్రభుత్వ గురుకులాల్లో చదివిన విద్యార్థుల ఉత్తీర్ణత శాతం ఎక్కువగా ఉంది. ఇంటర్ ద్వితీయ సంవత్సరంలో ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో 54 శాతం ఉత్తీర్ణత సాధించగా ప్రభుత్వ రెసిడెన్షియల్ కాలేజీల్లో 92 శాతం, సోషల్ వెల్ఫేర్ గురుకులాల్లో 89 శాతం, బీసీ వెల్ఫేర్ గురుకులాల్లో 87 శాతం, మోడల్ స్కూల్స్ జూనియర్ కాలేజీల్లో 66 శాతం, కేజీబీవీ జూనియర్ కాలేజీల్లో 77 శాతం, గిరిజన గురుకులాల్లో 84 శాతం, మైనారిటీ గురుకులాల్లో 83 శాతం, ప్రైవేటు ఎయిడెడ్ జూనియర్ కాలేజీల్లో 46 శాతం, ప్రైవేటు జూనియర్ కాలేజీల్లో 63 శాతం ఉత్తీర్ణత సాధించారు.

### గ్రూపుల వారీగా ఉత్తీర్ణత శాతం

మొదటి సంవత్సరం ఫలితాలు

| గ్రూపు | హాజరు | ఉత్తీర్ణత | శాతం |
|---|---|---|---|
| ఎంపీసీ | 2,07,752 | 1,57,773 | 75.94 |
| బైపీసీ | 1,00,336 | 64,358 | 64.14 |
| సీఈసీ | 98,600 | 37,449 | 37.98 |
| హెచ్ఈసీ | 11,294 | 3,408 | 30.18 |
| ఎంఈసీ | 14,674 | 8,927 | 60.84 |

### రెండవ సంవత్సరం ఫలితాలు

| గ్రూపు | హాజరు | ఉత్తీర్ణత | శాతం |
|---|---|---|---|
| ఎంపీసీ | 1,65,708 | 1,20,515 | 72.73 |
| బైపీసీ | 1,11,275 | 75,040 | 67.44 |
| సీఈసీ | 1,11,765 | 52,807 | 47.25 |
| హెచ్ఈసీ | 10,263 | 4,792 | 46.69 |
| ఎంఈసీ | 19,557 | 11,729 | 59.97 |

### అయిదేళ్లుగా ఇంటర్ ఫలితాల వివరాలు..

ఇంటర్(జనరల్) మొదటి సంవత్సరం ఫలితాలు

| సంవత్సరం | హాజరు | ఉత్తీర్ణత | శాతం |
|---|---|---|---|
| 2019 | 4,09,141 | 2,47,973 | 60.60 |
| 2020 | 4,31,358 | 2,63,463 | 61.07 |
| 2021 | 4,09,911 | 4,09,911 | 100 |
| 2022 | 4,14.380 | 2,68,763 | 64.85 |
| 2023 | 4,33,082 | 2,72,208 | 62.85 |

### ఇంటర్(జనరల్) ద్వితీయ సంవత్సరం ఫలితాలు

| సంవత్సరం | హాజరు | ఉత్తీర్ణత | శాతం |
|---|---|---|---|
| 2019 | 3,82,529 | 2,48,412 | 64.94 |
| 2020 | 3,74,492 | 2,60,703 | 69.61 |
| 2021 | 4,07,684 | 4,07,684 | 100 |
| 2022 | 3,92,258 | 2,69,431 | 68.68 |
| 2023 | 3,80,920 | 2,56,241 | 67.27 |

## సిఎం ముఖ్యసలహాదారుగా సోమేశ్‌కుమార్ నియామకం



పదవీకాలం మూడేళ్లు,

కేబినెట్ ర్యాంక్ హోదా కల్పిస్తూ ఉత్తర్వులు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, మే 9:** తెలంగాణ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు మరో కీలక నిర్ణయం తీసుకున్నారు. మాజీ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సోమేశ్‌కుమార్(రిటైర్డ్)కు కీలక బాధ్యతలు అప్పగించారు. సోమేశ్‌కుమార్‌ను తన ముఖ్య సలహాదారుగా నియమించుకున్నారు. మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి మంగళవారం సాయంత్రం ఉత్తర్వులు జారీ చేశారు. ముఖ్య సలహాదారుకు కేబినెట్ హోదా కల్పిస్తున్నట్లు ఆ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. సోమేశ్‌కుమార్ మూడేళ్ల పాటు ఆ పదవిలో కొనసాగుతారు. గతంలో ఆయన తెలంగాణ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా పనిచేసిన సంగతి తెలిసిందే. అయితే ఆయనను హైకోర్టు తీర్పు మేరకు ఏపీకి కేటాయిస్తూ కేంద్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో ఆయన ఆంధ్రప్రదేశ్‌లో జాయినింగ్ రిపోర్ట్ ఇచ్చారు. ఇక, ఇటీవలే సోమేశ్‌కుమార్ విఆర్ఎస్ తీసుకున్నారు. దీంతో సిఎం కెసిఆర్ ఆయనకు కీలక బాధ్యతలు అప్పగించారు. బిహార్‌కు చెందిన ఆయన 1989 బ్యాచ్ ఐఏఎస్ అధికారి... రాష్ట్ర విభజన సమయంలో ఆయనను ఆంధ్రప్రదేశ్ క్యాడర్‌కు కేటయించినా... సెంట్రల్ అడ్మినిస్ట్రేటీవ్ ట్రిబ్యునల్(క్యాట్) ఉత్తర్వుల మేరకు తెలంగాణలోనే కొనసాగారు. ఆ తర్వాత తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా సుదీర్ఘకాలం పనిచేశారు. అయితే క్యాట్ ఉత్తర్వులను డీవోపీటీ తెలంగాణ హైకోర్టులో సవాల్ చేయడంతో హైకోర్టు ఆయనను తక్షణం ఏపీలో రిపోర్టు చేయాలని ఆదేశించింది. మరో అవకాశం లేకపోవడంతో 2023 ఫిబ్రవరిలో ఆయన ఏపీ జీఏడీలో రిపోర్టు చేశారు. ఆ వెంటనే హైదరాబాద్‌కు వచ్చారు. ఏపీ ప్రభుత్వం కూడా ఆయనకు ఎలాంటి పోస్టింగ్ ఇవ్వలేదు. ఒక రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా పనిచేసి, మరో రాష్ట్రంలో అంతకంటే తక్కువ పోస్టులో పని చేయడానికి సోమేశ్ ఇష్టపడలేదు. ఆయన స్వచ్ఛంద పదవీ విరమణకు ఏపీ సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఆమోద ముద్ర వేశారు. వాస్తవానికి సోమేశ్‌కుమార్‌కు 2023 డిసెంబర్ వరకూ సర్వీస్‌లో కొనసాగే అవకాశం ఉంది. కానీ తెలంగాణ ప్రభుత్వంలో మరో పోస్టులో కొనసాగడానికి వీలుగా ఆయన ముందుగా విఆర్ఎస్ తీసుకున్నట్లు వార్తలు వచ్చాయి. ఇటు డీవోపీటీ నిబంధనల ప్రకారం 30 ఏళ్ల సర్వీస్ పూర్తి చేసిన వవారు స్వచ్ఛంద పదవీ విరమణ చేస్తే... దానిని కేంద్రం ఆమోదించాల్సిన అవసరం లేదు. సదరు అధికారులు ఏ రాష్ట్రానికి కేటాయించిన వారు అయితే ఆ రాష్ట్ర ప్రభుత్వమే విఆర్ఎస్‌ను ఆమోదించవచ్చు. సోమేశ్‌కుమార్ కూడా ఈ నిబంధనలను ఉపయోగించుకుని విఆర్ఎస్‌ను ఆమోదింప చేసుకున్నట్లు ఐఏఎస్ వర్గాల్లో చర్చ జరిగింది. ఇన్ని నెలల తర్వాత సోమేశ్‌కుమార్‌ను మళ్లీ తెలంగాణ ప్రభుత్వమే కీలక పదవి ఇచ్చింది. తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక తొలి చీఫ్ సెక్రటరీగా పనిచేసిన రాజీవ్‌శర్మ ఇప్పటికే తెలంగాణ ప్రభుత్వ ముఖ్య సలహాదారు పదవిలో కొనసాగుతున్నారు. అయినప్పటికీ సోమేశ్‌కుమార్‌కు ముఖ్య సలహాదారు పేరుతో కీలక పనులు అప్పగిస్తున్నట్లు తెలుస్తోంది.

## ఉద్యమకారుల కోసం సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలి

తెలంగాణ ఉద్యమకారుల ఫోరం డిమాండ్

**హైదరాబాద్ (సైఫాబాద్), మే 9, ప్రభాతవార్త:** ప్రాణాలను సైతం లెక్కచేయకుండా పోరాడి ఉద్యమించిన తెలంగాణ ఉద్యమ కారుల సంక్షేమం కోసం సిఎం కెసిఆర్ తక్షణమే సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలని తెలంగాణ ఉద్యమ కారుల ఫోరం డిమాండ్ చేసింది. ఈ మేరకు మంగళవారం ట్యాంక్‌బండ్ వద్దగల డా.బి.ఆర్.అంబేద్కర్ విగ్రహానికి ఉద్యమ కారుల ఫోరం ప్రతినిధి బృందం వినతి పత్రాన్ని సమర్పించింది. ఈ సందర్భంగా ఫోరం రాష్ట్ర ఛైర్మన్ డాక్టర్ చీమా శ్రీనివాస్ మాట్లాడుతూ సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ నేటి నుంచి నెల రోజులపాటు జూన్ 9వ తేదీ వరకు రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న తమ ఫోరం ప్రతినిధులు, ఉద్యమకారులు అంబేద్కర్ విగ్రహాలకు వినతి పత్రాలను సమర్పిస్తారని చెప్పారు. సోమ వారం తెలంగాణ పిసిసి అధ్యక్షుడు రేవంత్ రెడ్డి తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ కోసం పలు వాగ్దానాలు చేసినందుకు ఆయన ధన్యవాదాలు తెలిపారు. తెలంగాణ ఉద్యమ కారుల సంక్షేమానికి కాంగ్రెస్ పార్టీతోసహా ఇతర రాజకీయ పార్టీలు సంక్షేమ బోర్డును ఏర్పాటు చేస్తామని ఎన్నికల మ్యానిఫెస్టోలో చేర్చాలని డిమాండ్ చేశారు. ప్రతి ఉద్యమకారుడికి ప్రతినెల పెన్షన్ సౌకర్యం కల్పించాలని, సంక్షేమ పథకాల్లో 20 శాతం కోటా ఉద్యమ కారులకు కేటాయించాలని, ఉద్యమకారులను స్వాతంత్ర్య సమరయోధులుగా గుర్తించాలని ఆయన డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఫోరం ప్రధాన కార్యదర్శి సురేందర్‌రెడ్డి, ఉపాధ్య క్షులు జంగా సుదర్శన్, రవీందర్, శ్రీని వాస్‌గౌడ్, విష్ణు వర్ధన్, నరేందర్‌గౌడ్, కోలా జనార్ధన్, జెరు షాలెం మత్తయ్య తదితరులు పాల్గొన్నారు.



అంబేద్కర్ విగ్రహానికి ఇచ్చిన వినతిపత్రాన్ని ప్రదర్శిస్తున్న కోలా జనార్దన్, డాక్టర్ చీమా శ్రీనివాస్

## చీకోటి ప్రవీణ్‌కు ఇడి మరోసారి తాఖీదులు

మరో ఇద్దరికి కూడా నోటీసులు

15న విచారణకు రావాలని ఆదేశం

**హైదరాబాద్, మే 9, ప్రభాతవార్త:** క్యాసినో నిర్వాహకుడు హైదరాబాద్‌కు చెందిన చీకోటి ప్రవీణ్‌కు కేంద్ర దర్యాప్తు సంస్థ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరక్టరేట్ (ఈడీ) అధికారులు మరోసారి తాఖీ దులు జారీ చేశారు. ఈ నెల 15వ తేదీన విచారణకు రావాలని అందులో ఆదేశించారు. థాయ్ లాండ్‌లో ఇటీవల వెలుగుచూసిన గ్యాంబ్లింగ్ వ్యవహారంలో చీకోటి సహా 90 మంది వరకు పట్టుబడడం తెలిసిందే. ఇందులో తెలుగు రాష్ట్రాలకు చెందిన వారు కూడా వున్నారు. వీరిలో కొందరు రాజకీయ నేతలు, ఇంకొందరు సర్కారీ విభాగాల అధికారులున్నారు. అక్కడి ఘటనలో వీరంతా అరెస్టు కావడం, బెయిలుపై విడుదల కావడం తెలిసిందే. కాగా ఈడీ అధికారులు చీకోటి ప్రవీణ్‌తో పాటు అతని అనుచరులు సంపత్, మాధవ రెడ్డిలకు కూడా నోటీసులు ఇచ్చారు. థాయ్‌లాండ్ ఘటనలో అక్కడ పట్టుబడ్డ వారంతా ఫెమా నిబంధనలను ఉల్లంఘించి నట్లు ఈడీ గుర్తించిందని సమాచారం. ఈ క్రమంలోనే ఇందులో కొందరిని విచారించేందుకు ఈడీ రెడీ అయినట్లు సమాచారం. వీరి విచారణ వారం పది రోజులకు పైగా సాగే వీలుందని సమాచారం.

## నోటిఫికేషన్ తరువాతనే అడ్మిషన్లు తీసుకోవాలి

- మానిటరింగ్ కమిటీ అనుమతి లేకుండా ప్రకటనలు ఇవ్వరాదు
- త్వరలో అనుబంధ గుర్తింపు పూర్తి
- మాటామంతిలో మంత్రి సబిత, ఇంటర్ బోర్డు కార్యదర్శి, నవీన్ మిత్తల్

**హైదరాబాద్, మే 9, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ప్రైవేటు, కార్పొరేట్ జూనియర్ కాలేజీల్లో అడ్మిషన్లను నోటిఫికేషన్ కంటే ముందుగానే తీసుకుంటే చర్యలు తప్పవని ఇంటర్ బోర్డు కార్యదర్శి నవీన్ మిత్తల్ స్పష్టం చేశారు. అలాగే కార్పొరేట్, ప్రైవేటు జూనియర్ కాలేజీలు పత్రికలు, ఛానల్స్‌లో ఇవ్వదలచిన ప్రకటనలకు సంబంధించి ముందుగానే ఇంటర్ బోర్డు ఏర్పాటు చేసిన మానిటరింగ్ కమిటీ అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలని స్పష్టం చేశారు. జూనియర్ కాలేజీలు కరపత్రాల ప్రచారానికి సంబంధించి.. అలాగే వాల్ రైటింగ్‌కు సంబంధించి కూడా తప్పనిసరిగా మానిటరింగ్ కమిటీ అనుమతి తీసుకో వాలన్నారు. మంగళవారం ఇంటర్ ఫలితాల అనంతరం విద్యా శాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి, ఇంటర్ బోర్డు కార్యదర్శి నవీన్ మిత్తల్ విలేకరులతో కొద్దిసేపు ఇష్టాగోష్టిగా మాట్లాడారు. ప్రైవేటు, కార్పొరేట్ జూనియర్ కాలేజీలు ఇష్టానుసారంగా ప్రకటనలు ఇవ్వడానికి లేదని స్పష్టం చేశారు. మానిటరింగ్ కమిటీ అనుమతి లేకుండా ప్రకటనలు జారీ చేస్తే ప్రకటనలకు ఎంత ఖర్చు చేశారో అంతే మొత్తం ఫైన్ వేస్తామన్నారు. కాలేజీలు ప్రచారం చేసుకునే కరపత్రాలు, వాల్‌రైటింగ్ కోసం కూడా అనుమతి తీసుకోవాలని స్పష్టం చేశారు. కాలేజీలకు సంబంధించిన వివరాలను.. అలాగే విద్యార్థి సాధించిన విజయాలను ప్రచారం చేయాలనుకుంటే.. ఆయా కాలేజీల కోడ్‌లను తప్పనిసరిగా రాయాలన్నారు. అలాగే విద్యార్థి విజయాలను ప్రచారం చేసుకునే క్రమంలో అతని హాల్‌టికెట్ నంబర్ తప్పనిసరిగా రాయాలన్నారు. అలాగే నీట్, జేఈఈ, ఎంసెట్‌లో తప్పకుండా ర్యాంకులు అంటూ ప్రచారం చేయరాదని స్పష్టం చేశారు. నిబంధనలను అతిక్రమిస్తే.. ఇంటర్ బోర్డున ఇబంధనల మేరకు వారికి తగిన పెనాల్టీతోపాటు ఇతర చర్యలు ఉంటాయన్నారు. రాష్ట్రంలోని ప్రైవేటు, కార్పొరేట్ జూనియర్ కాలేజీలకు సంబంధించిన అనుబంధ గుర్తింపు(అఫ్లియేషన్) త్వరగా పూర్తి చేస్తామన్నారు. ఇప్పటికే ప్రభుత్వ, ప్రభుత్వరంగ కాలేజీలకు 2023-24 విద్యా సంవత్సరానికి సంబంధించిన అనుబంధ గుర్తింపును పూర్తి చేసినట్టు చెప్పారు. ప్రైవేటు, కార్పొరేట్ కాలేజీలకు సంబంధించిన గుర్తింపు ప్రక్రియ 40 శాతం పూర్తి అయిందని.. త్వరలోనే పూర్తి చేస్తామన్నారు. జూన్ 1 నుంచి ఈ ఏడాది ఇంటర్ మొదటి సంవత్సరం విద్యార్థులకు కూడా క్లాసులను ప్రారంభిస్తామన్నారు. త్వరలోనే ఇంటర్ అడ్మిషన్లకు సంబంధించిన నోటిఫికేషన్‌ను జారీ చేస్తామని తెలిపారు. నోటిఫికేషన్‌ను జారీ చేసిన తరువాతనే ఇంటర్ అడ్మిషన్లను చేపట్టాలని స్పష్టం చేశారు.

## జూనియర్ పంచాయతీ సెక్రటరీలను క్రమబద్ధీకరణ చేయండి

అసెంబ్లీ సాక్షిగా ఇచ్చిన హామీకే దిక్కులేదా?

సిఎం కెసిఆర్‌కు

టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి బహిరంగ లేఖ

**హైదరాబాద్, మే 9, ప్రభాతవార్త:** రాష్ట్రవ్యాప్తంగా ఉన్న జూనియర్ పంచాయతీ సెక్రటరీలను క్రమబద్ధీకరణ చేయాలని టిపిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి సిఎం కెసిఆర్‌ను కోరారు. ఈ మేరకు మంగళవారం బహిరంగ లేఖ రాసారు. మీ ప్రభుత్వంలో జూనియర్ పంచాయతీ కార్యదర్శుల పరిస్థితి బానిసల కంటే హీనంగా మారిందన్నారు. వాళ్లతో గొడ్డు చాకిరి చేయించుకోవడం తప్ప, వారి హక్కులను పరిరక్షించడంలో ప్రభుత్వం నిర్లక్ష్యంగా ప్రదర్శిస్తోందన్నారు. న్యాయంగా వారికి దక్కాల్సిన హక్కు అయిన ఉద్యోగాలను రెగ్యులర్ చేయాలని, గత 12 రోజుల నుంచి సమ్మె చేస్తున్న మీ ప్రభుత్వానికి చీమ కుట్టినట్లు లేదన్నారు. ఎంత సేపు రాజకీయాలే తప్ప జూనియర్ పంచాయతీ కార్యదర్శుల గోసను పట్టించుకునే సోయి లేకుండా పోయిందన్నారు. దేశంలోనే మా పంచాయతీలు ఆదర్శం అందుకు కేంద్ర ప్రభుత్వం అవార్డులు ఇస్తుందని గొప్పలు చెప్పుకుంటుందన్నారు. ఆ గొప్పల వెనుక పగలనక, రాత్రనక కుటుంబాలను సైతం పట్టించుకోకుండా పంచాయతీ కార్యదర్శులు పడిన శ్రమ ఉందన్నారు. వారి కష్టంలో రాష్ట్రంలోన గ్రామపంచాయతీలకు 79 అవార్డులు వచ్చాయన్నారు.

నూతన పంచాయతీ రాజ్ చట్టం మేరకు గ్రామాల అభివృద్ధి కోసం బాండ్ లేబర్ మాదిరిగా మూడేళ్ల ప్రొబేషనరీ పిరియడ్‌తో 2018లో నోటిఫికేషన్ ఇచ్చిందన్నారు. 2019 నప్రిల్ 12న 9355 మందిని పలు రకాల షరతులను విధించి రూ.100రూపాయల బాండ్ పేపర్ మీద సంతకాలు తీసుకుని ఉద్యోగాలు తీసుకున్నారన్నారు. మూడు సంవత్సరాల పిరియడ్ 2022 నప్రిల్ 11న పూర్తయిందన్నారు. అయితే వారిని క్రమబద్ధీకరణ చేయకుండా వారి ప్రొబేషనరీ పిరియడ్‌ను పెంచుతున్నట్లు సిఎం హోదాలో అసెంబ్లీలో ప్రకటన చేశారన్నారు. వారికి క్రమబద్ధీకరణ చేస్తామన్నారు. నలయతే ప్రొబేషన్‌ను యేడాది పెంచడ కోసం 2022 జూలై 17న తెలంగాణ రెగ్యులరైజేషన్ ఆఫ్ అపాయింట్‌మెంట్ యాక్టుకు విరుద్ధంగా జిఒనెం.26 ద్వారా జరాఈ చేశారు. పొడగించిన గడువు కూడా ఏప్రిల్ 11తో ముగిసిందన్నారు. గ్రామపంచాయతీలలో 56 రకాల విధులను అప్పగించి, 10 నుంచి 12గంటల పాటు వెట్టిచాకిరి చేయించుకున్నారన్నారు. ఇప్పటికే స్థానిక రాజకీయాల కారణంగా రాష్ట్రంలో 1500 మంది ఉద్యోగాలు వదిలేశారని, 44 మంది మృతి చెందారన్నారు. నోటిఫికేషన్ ప్రకారం మూడు సంవత్సరాల తరువాత గ్రేడ్ 4 ఉద్యోగులుగా గుర్తించాలని, కానీ నాలుగు సంవత్సరాలు కావోస్తున్నా ఆ దిశగా మీ ప్రభుత్వం చర్యలు తీసుకోకుండా చోద్యం అసెంబ్లీ సాక్షిగా ముఖ్యమంత్రి ఇచ్చిన హామీకే దిక్కు లేకపోతే రాష్ట్రంలో పాలన ఉన్నట్లా లేనట్లా అంటూ ప్రశ్నించారు. తక్షణమే వారిని క్రమబద్ధీకరణ చేయాలని డిమాండ్ చేశారు. మహిళా పంచాయతీ కార్యదర్శులకు ఆరునెలల ప్రసూతి సెలవులు, 90 రోజుల చైల్డ్‌కేర్ సెలవులు ఇవ్వాలంటూ లేఖలో పేర్కొన్నారు.

## టాప్ మార్కులతో ప్రభుత్వ జూనియర్ కాలేజీ విద్యార్థులు

**మొదటి సంవత్సరంలో బైపిసిలో 434 మార్కులు.. ఎంపిసిలో 465 మార్కులు**

**సెకండియర్‌లో ఎంపిసిలో 991 మార్కులు.. బైపిసిలో 990 మార్కులు సాధించిన విద్యార్థులు**

**హైదరాబాద్, మే 9, ప్రభాతవార్త:** రాష్ట్రంలో మంగళవారం ప్రకటించిన ఇంటర్ ఫలితాల్లో ప్రభుత్వ జూనియర్ కాలేజీల విద్యార్థులు టాప్ మార్కులు సాధించి తామేమీ ప్రైవేటు, కార్పొరేట్ కాలేజీల విద్యార్థులకు తక్కువ కాదని నిరూపించారు. ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో చదివి ఇంటర్మీడియట్‌లో 1000 మార్కులకు గానూ ఎంపీసీలో 991 బైపీసీలో 990 మార్కులను సాధించారు. మొదటి సంవత్సరంలో ఎంపీసీలో 465 మార్కులను సాధించగా.. బైపీసీలో 434 మార్కులను సాధించారు.

ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో చదివి అత్యంత ప్రతిభ కనబరిచిన విద్యార్థిని, విద్యార్థులను విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి అభినందించి భుభాకాంక్షలు తెలిపారు. ప్రైవేటు కాలేజీల్లో చదివే విద్యార్థులతోపాటు.. గురుకులాల్లో చదివే విద్యార్థులకు తామేమీ తీసిపోలేదని ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో చదివిన విద్యార్థులు 99 శాతం మార్కులు సాధించి నిరూపించారు. ప్రభుత్వ జూనియర్ కాలేజీ హుజూర్‌నగర్‌కి చెందిన ఎస్‌వి వైష్ణవీ దేవి ఎంపీసీలో 1000కి 991 మార్కులు సాధించింది. అలాగే ప్రభుత్వ జూనియర్ కాలేజ్ భైంసాకు చెందిన జవేరియా ఫిర్‌దోస్ నిబా ఎంపీసీలో 1000 మార్కులకు గానూ 990 మార్కులను సాధించింది. గవర్నమెంట్ జూనియర్ కాలేజ్ న్యామలకొపేట్‌కి చెందిన మీనాక్షి 986 మార్కులను.. ఏఎస్ఆర్ గవర్నమెంట్ జూనియర్ కాలేజీ సంతోషినగర్, ఖమ్మంకు చెందిన తప్పెట రోహిణి బైపీసీలో 1000కి 990 మార్కులను సాధించింది. బైపీసీలో గవర్నమెంట్ జూనియర్ కాలేజీ సొక్కయ్యగుట్ట, బీంగల్‌కు చెందిన నిచ్చమొల్ల సౌమ్య బైపీసీలో 1000కి 989 మార్కులు సాధించింది.

ఒకేషనల్ కోర్సులో గవర్నమెంట్ జూనియర్ కాలేజ్ గోదావరిఖనికి చెందిన టేకు రజిత 1000కి 989 మార్కులు సాధించింది. సీఈసీలో గవర్నమెంట్ జూనియర్ కాలేజీ రాజేంద్రనగర్‌కు చెందిన వర్య మంజుల మంగియా చౌహాన్ 1000కి 973 మార్కులను సాధించాడు. హెచ్ఈసీలో గవర్నమెంట్ జూనియర్ కాలేజ్ ఫర్ గరల్స్ సత్తుపల్లికి చెందిన దాసరి సిరి 1000కి 972 మార్కులను సాధించింది. మొదటి సంవత్సరంలో ప్రభుత్వ జూనియర్ కాలేజ్ బాయ్స్, పెద్దపల్లికి చెందిన ఉట్ల సాయి అమూల్య 470కి 465 మార్కులు, గవర్నమెంట్ జూనియర్ కాలేజ్ గరల్స్, ఫలక్‌నూమాకు చెందిన సైమా జమా 470కి 465 మార్కులు సాధించింది. బైపీసీలో గవర్నమెంట్ జూనియర్ కాలేజ్ ఖమాన్‌పూర్‌కి చెందిన రాడారపు శ్రీనిధి 440కి 434 మార్కులను సాధించింది.

గవర్నమెంట్ జూనియరన కాలేజ్, గూడూరుకి చెందిన ఉప్పునూతల రుచిత 440కి 432 మార్కులు సాధించింది. గవర్నమెంట్ జూనియర్ కాలేజ్ తాండూర్‌కి చెందిన సైదా ఆసిఫియా హాష్మి బైపీసీలో 440కి 432 మార్కులు సాధించింది. హెచ్ఈసీలో గవర్నమెంట్ జూనియర్ కాలేజ్, హన్మకొండకి చెందిన కల్లా సందేష్ 500కి 487 మార్కులు సాధించాడు. సీఈసీలో గవర్నమెంట్ జూనియర్ కాలేజ్, నాంపల్లికి చెందిన సానియా 500కి 481 మార్కులు సాధించింది. మొదటి సంవత్సరంలో ఒకేషనల్ కోర్సులో గవర్నమెంట్ జూనియర్ కాలేజ్, గోదావరిఖనికి చెందిన కన్నూరి రాజలక్ష్మి 500కి 496 మార్కులు సాధించింది

## జూన్ తొలి వారంలో రైతుబంధు విడుదల

తెలంగాణ సర్కార్ కీలక నిర్ణయం

**హైదరాబాద్, మే 9, ప్రభాతవార్త:** వచ్చే వానాకాలం సాగుకు సంబంధించి రైతు బంధు నిధులను జూన్ మొదటి వారంలో విడుదల చేయాలని తెలంగాణ సర్కార్ కీలక నిర్ణయం తీసుకుంది. వాస్తవానికి వానాకాలం సీజన్ ప్రారంభం అయ్యాక రైతు బంధు పథకం కింద పెట్టుబడి సాయం నిధులను రైతుల బ్యాంకు ఖాతాలకు జమ చేస్తోంది. ఈసారి వానా కాలం సీజన్ ప్రారంభానికి ముందే జూన్ తొలి వారంలోనే రైతు బంధు పథకం కింద పెట్టుబడి సాయాన్ని అందించేందుకు ఏర్పాట్లు చేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేసినట్లు తెలియవచ్చింది.


తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం
రోడ్లు మరియు భవనముల శాఖ
ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండర్
CE(R&B) D&P, LWE & RSW NIT NO. LC 37/2309/CE(RSW)/EE(RSW)/AEE-1/2023 తేది: 08.05.2023 ప్రకారం నల్గొండ సర్కిల్‌లో రైల్వే భద్రత పనుల క్రింద నల్గొండ జిల్లా (యాదాద్రి-భువనగిరి కొత్త జిల్లా) "ఆలేరు వద్ద కిమీ 262/4-6 రైల్వేలో, ప్రస్తుత L.C.నెం.37 వద్ద RUB యొక్క నిర్మాణం"కు యాదాద్రి-భువనగిరి జిల్లాలో (1) పనికి టెండర్లు కోరబడుతున్నవి. 2) టెండరుదారులు టెండర్ షెడ్యూల్స్ మరియు తదుపరి వివరాలు https://tender.telangana.gov.in వద్ద డౌన్‌లోడ్ చేసుకొనవచ్చును. చివరి తేదీ: 25.05.2023 మ.3.30గం.వరకు.
సం/-. చీఫ్ ఇంజనీర్ తరఫున
(Admn, Q.C, D&P, LWE&RSW, R.R)
DIPR.No.319-DP/CL/Advt/1/2023-24 తేదీ: 09.05.2023



తెలంగాణ ప్రభుత్వం
సూపరింటెండింగ్ ఇంజనీర్ కార్యాలయం, మిషన్ భగీరథ, సర్కిల్-భువనగిరి
ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండర్ ప్రకటన
ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండర్ ప్రకటన నెం.13/T2/MB సర్కిల్ భువనగిరి/2023-24, తేది: 08.05.2023, 1వ పిలుపు
1. యాదగిరిగుట్ట గుడి చుట్టూ 6 లేన్ రింగ్ రోడ్ ఏర్పాటు కారణంగా ప్రభావితమైన 77 ఇళ్ల కుటుంబాలకు లేఅవుట్-1కు నీటి సరఫరా అంచనా ధర: రూ.50.00 లక్షలతో ఏర్పాటు. 15.05.2023 నుండి 31.05.2023 మ.3.00 గం.వరకు. 31.05.2023 సా.4.00 గం. వద్ద. బిడ్డర్లు వారి వివరాలు ZIP నమూనాలో https://tender.telangana.gov.in వద్ద అందజేయ వలసినదిగా కోరుతున్నాము. సంప్రదించవలసిన నెం.9100120084.
సం/- సూపరింటెండింగ్ ఇంజనీర్, MB సర్కిల్ భువనగిరి,
DIPR.No.322-DP/CL/Advt/1/2023-24, తేది: 09.05.2023

## వేసవి శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

పులివెందుల రూరల్, మే 10, ప్రభాతవార్త ః



గ్రంథాలయంలో నిర్వహిస్తున్న వేసవి శిక్షణ శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని లింగాల శాఖ గ్రంథాలయ అధికారిణి జయమ్మ అన్నారు. శిబిరంలో భాగంగా బుధవారం పిల్లలకు స్పోకన్ ఇంగ్లీష్, గేమ్స్, తదితర వాటి గురించి వివరించారు.

## జగనన్నకు చెబుదాం ఎందుకో?

వేంపల్లె, మే 10, ప్రభాతవార్త ః



ఇప్పటి వరకు పలుమార్లు చెప్పిన వాటికే దిక్కు లేదు.. మళ్లీ జగనన్నకు చెబుదాం కార్యక్రమం ఎందుకని కాంగ్రెస్ రాష్ట్ర మీడియా ఛైర్మన్ డాక్టర్ ఎన్.తులసిరెడ్డి ఎద్దేవా చేశారు. ఇది ఒక పనికిమాలిన కార్యక్రమం అని ఆయన అన్నారు. డబ్బు, సమయం వృథా అవుతుందన్నారు. జగన్‌ను దించుదాం అనే నిర్ణయానికి ప్రజలు వచ్చారని తులసిరెడ్డి అన్నారు.

## విద్యుత్ షాక్‌తో సబ్‌స్టేషన్ ఆపరేటరు మృతి

పులివెందుల, మే 10, ప్రభాతవార్త ః



విద్యుత్‌షాక్‌తో వేముల మండలంలోని వేల్పుల సబ్‌స్టేషన్‌లో పనిచేస్తున్న ఆపరేటరు ప్రతాప్‌రెడ్డి (47) బుధవారం మృతిచెందారు. గ్రామస్థులు తెలిపిన మేరకు వివరాలిలా ఉన్నాయి.. వేల్పుల సబ్‌స్టేషన్‌లో ఆపరేటరుగా పనిచేస్తున్న ప్రతాప్‌రెడ్డి విధులు నిర్వహిస్తుండగా వేల్పులలో విద్యుత్ లైను మరమ్మత్తుల్లో భాగంగా ఎల్‌సి తీసుకోవడంలో విద్యుత్ సరఫరా నిలిపివేయడంలో జరిగిన పొరపాటు కారణంగా ప్రతాప్‌రెడ్డి గాయపడ్డాడు. చికిత్స నిమిత్తం పులివెందుల ఏరియా ఆసుపత్రికి తరలించగా ప్రతాప్‌రెడ్డి మృతిచెందాడు. మృతునికి భార్య, కుమారుడు, కుమార్తె ఉన్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## పాడి పరిశ్రమ అభివృద్ధికి జగన్ ప్రభుత్వం ప్రోత్సాహం

– విజయ పాలడెయిరీ ప్రారంభించిన ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి



రాయచోటి, మే 10ప్రభాతవార్త:

పాడి పరిశ్రమ అభివృద్ధికి జగన్ ప్రభుత్వం తోడ్పాటు అందిస్తోందని వైఎస్సార్ సిపి రాయచోటి అన్నమయ్య జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి అనా న్నరు. రాయచోటి పట్టణంలోని గాలివీడు రింగ్‌రోడ్డు- కడప బైపాస్ రహదారిలో కర్నూల్ మిల్క్ యూనియన్ ఆధ్వర్యంలో విజయపాల డెయిరీని కర్నూలు మిల్క్ యూనియన్ అధ్యక్షుడు జగన్‌మోహన్‌రెడ్డితో కలసి శ్రీకాంత్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా శ్రీకాంత్‌రెడ్డి మాట్లాడుతూ పాడి రైతులను ఆదుకోవాలన్న ఉద్దేశ్యంతో పాల ఉత్పత్తుల పెంపుదలకు ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. ప్రతి నియోజకవర్గంలో పశువ్యాధి నిర్ధారణ కేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. పాలడెయిరీ అభివృద్ధికి తమ వంతు సహకారం అందిస్తామన్నారు. డైయిరీ నిర్వాహకులు క్రమం తప్పకుండా రైతులుకు పాల బిల్లులు చెల్లించాలని, రైతులను ప్రోత్సహించాలన్నారు. అమూల్, విజయ డెయిరీల ఏర్పాటుతో రైతులకు మంచి పాల రేట్లు వచ్చాయని శ్రీకాంత్‌రెడ్డి తెలిపారు. కర్నూలు మిల్క్ యూనియన్ అధ్యక్షుడు జగన్‌మోహన్‌రెడ్డి మాట్లాడుతూ ముఖ్య మంత్రి వైఎస్. జగన్ ఆశయ సాధనకు అనుగుణంగా ప్రతి పాడి రైతుకు ఒక లీటర్‌కు రూ.3 చొప్పున బోనస్ అందిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో కర్నూలు మిల్క్ యూనియన్ ఎండి ప్రదీప్‌కుమార్, డిడి నాగరాజేష్, అర్బన్ సిఐ సుధాకర్ రెడ్డి, వైఎస్సార్ సిపి నాయకులు రియాజ్, ప్లాంట్ ఇన్‌ఛార్జ్ శ్రీనివాస కుమార్, ఫీల్డ్ ఇన్‌ఛార్జ్ బాలసుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా శ్రీరామచంద్రస్వామి వార్షికోత్సవం

దువ్వూరు, మే 10, ప్రభాతవార్త:

మండల పరిధిలోని కటికపల్లె గ్రామంలో బుధవారం శ్రీరామచంద్రస్వామి నవమి వార్షికోత్సవ వేడుకలను వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీసీతారామలక్ష్మణులకు వివిధ రకాల పూజలు, అభిషేకం, కుంకుమార్చన, మహా మంగలహారతి, మంత్రపుష్పం తదితర పూజలు నిర్వహించారు. ఉత్సవాల సందర్భంగా ఎద్దులకు బండలాగుడు పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో 17 జతల ఎద్దులు పాల్గొన్నాయి. వాటిలో దువ్వూరు పెద్దబాకరాపురం ఎద్దులు ప్రథమ స్థానం లాగగా మైదుకూరు ఎద్దులు 2వ స్థానం చెన్నూరుకు చెందిన 3 స్థానం, బాబాయ్య ఎద్దులు 4వ స్థానం లాగినట్లు నిర్వాహకులు తెలిపారు వీరికి వరుసగా రూ.30 వేలు, రూ.20వేలు, రూ.15వేలు, రూ.10వేలు నగదు అందజేశారు.

## లారీ-బైక్ ఢీ – వ్యక్తి మృతి

పోరుమామిళ్ళ రూరల్, మే 10ప్రభాతవార్త:



మండలంలోని నాగలకుంట్ల పెట్రోల్ బంక్ సమీపంలో ప్రధాన రహదారిపై లారీ, బైక్ ఢీకొన్న ఘటనలో వ్యక్తి మృతి చెందిన గటన బుధవారం సాయంత్రం చోటు చేసుకుంది. బెస్తవారిపేట నుండి పోరుమామిళ్ల వైపు వెళ్తున్న బండి నెం. ఎపి27 వై 0909 గల లారీని కొమరోలు వైపు బైక్‌పై వెళ్తూ లారీని ఢీకొట్టడం వలన అక్కడికక్కడే మృతి చెందడం జరిగింది. మృతి చెందిన వ్యక్తి వివరాలు తెలియవలసి ఉంది.

## శంకరయ్య మృదుస్వభావి, ఆదర్శప్రాయుడు

– ప్రభుత్వ విప్ కొరముట్ల

ఓబులవారిపల్లె, మే 10, ప్రభాతవార్త:



మంగంపేట చరిత్రలోనే రెండు దశాబ్దాల పాటు భారత కమ్యూనిస్టు పార్టీ నాయకుడిగా, సర్పంచ్‌గా ఎన్నో పోరాటాల నడుమ అనేక ఉద్యమాలు చేపట్టి పేదల హక్కుల కోసమై పోరాడిన మహా నేత చౌడవరం శంకరయ్య అని ఆయన చేసిన సేవలను కొనియాడారు. అంతేకాకుండా మంగంపేటలో అన్ని వర్గాల వారికి కులం, మతం తేడా లేకుండా అందరితో కలిసి, మెలిసి మంచి వ్యక్తిత్వాన్ని పొందారన్నారు. అంతేకాకుండా కమ్యూనిస్టు నాయకులు ఈశ్వరయ్య, చిన్నయ్య, సీపీఎం, సీపీఐ, ఏఐటీయూసీ నాయకులు చంద్రశేఖర్, పందుగొల్ల మణి, పెంచలయ్య, పందికాళ్ల మణి, ప్రసాద్, ఓబులవారిపల్లె తహసీల్దార్ పీర్ మున్నీ, టీడీపీ నాయకులు చంద్రమోహన్, చలపతి, వైసీపీ నాయకులు టి.వి. వెంకటరమణారెడ్డి, కొటారు మణి, పలువురు సీపీఎం, సీపీఐ దళిత నాయకులు తదితరులు పాల్గొని ఆయన భౌతిక కాయానికి నివాళులు అర్పించి ఆయన కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు.

## ప్రజలందరికీ భక్తిభావం పెంపొందాలి

– విగ్రహ ప్రతిష్టలో ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి

రామాపురం, మే 10ప్రభాతవార్త:



ప్రజలందరిలో భక్తిభావం పెంపొందాలని వైఎస్సార్ సిపి రాయచోటి అన్నమయ్య జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి అన్నారు. రామాపురం మండల రాచపల్లె గ్రామంలోని కొవ్వూరివాండ్లపల్లెలో విశ్వనాథరెడ్డి కుమారుడు వెంకటసుబ్బారెడ్డి ఆధ్వర్యం లో జరిగిన 11 అడుగుల ఆంజనేయస్వామి విగ్రహ ప్రతిష్టలో శ్రీకాంత్‌రెడ్డి పాల్గొ న్నారు. విగ్రహ ప్రతిష్టకు విచ్చేసిన ఎమ్మెల్యేకు స్థానిక ప్రజలు పూర్ణకుంబ స్వాగతం పలికి ఆయన చేత ప్రత్యేక పూజలు గావింప చేసి తీర్థప్రసాదాలు అందించి సత్కరించారు. మార్కెట్ కమిటీ ఛైర్మెన్ కర్ణపు విశ్వనాథరెడ్డి, సర్పంచ్ వెంకటరెడ్డి,సింగల్ విండు అధ్యక్షుడు ఆదినారాయణ రెడ్డి, ముమ్మసాని రాజా రెడ్డి, నాగసుబ్బారెడ్డి, చలమారెడ్డి, వెంకట్రామిరెడ్డి, అమృతనాయుడు, రాజేంద్ర, వెంకటచలమా, వెంకట రామరాజు, నాగార్జున,

## కర్నాటి యువసేన ఆధ్వర్యంలో గర్భిణీ మహిళకు రక్తదానం

పోరుమామిళ్ళ రూరల్, మే 10ప్రభాతవార్త:



పోరుమామిళ్ళలోని శ్రీ వెంకటేశ్వర హాస్పిట ల్‌లో ఎబి-ప్లస్ పాజిటివ్ రక్తం కావాలని బాలకృ ష్ణ సంప్రదించగా కర్నాటి యువసేన అధ్యక్షుడు షరీఫ్ మంగళవారం రాత్రి 11 గంటల సమయం లో రక్తం ఇవ్వడం జరిగింది. వెంటనే స్పందించి నందుకు షరీఫ్‌కు కృతజ్ఞతలు తెలియజేశారు. షరీఫ్ ఇంకా మీకు రక్తం అవసరమయితే నన్ను సంప్రదించండని వాళ్లకు ధైర్యాన్ని ఇవ్వడం జరి గింది. కార్యక్రమంలో సిలార్ రామాంజనేయులు,

## పుల్లంపేటలో పివి రావు జయంతి

పుల్లంపేట, మే 10 ప్రభాతవార్త



పుల్లంపేట మండల కేంద్రంలోని ఎస్‌బివిడి సభ జూనియర్ కళాశాలలో మాల మహానాడు వ్యవస్థాపకులు పివి రావు 74 వ జయంతి వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. మాలమహానాడు నాయకులు సుధాకర్, సంజీవ్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వైసిపి రాష్ట్ర నాయకులు మడగలం శ్రీనివాసులు పాల్గొనగా కరస్పాండెంట్ శ్రీరాములు, ప్రిన్సిపల్, మాలమహానాడు నాయకులు పాల్గొన్నారు.

## గ్రంథాలయంలో విద్యార్థులకు ఆటల పోటీలు

దువ్వూరు, మే 10, ప్రభాతవార్త:



మండల కేంద్రమైన దువ్వూరులోని గ్రంథాలయంలో బుధవారం వేసవి శిక్షణ శిబిరాలలో భాగంగా విద్యార్థినీ విద్యార్థులకు ఆటల పోటీలు, చిత్రలేఖనం, క్యారమ్స్ తదితర పోటీలు నిర్వహించారు. బుధవారం జరిగిన కార్యక్రమంలో సుమారు 28 మంది విద్యార్థులు పాల్గొన్నట్లు గ్రంథాలయ అధికారి శ్రీనివాసరావు తెలిపారు. గ్రంథాలయానికి వచ్చే విద్యార్థులు చదువు పట్ల ఆసక్తి కల్పించేలా వేసవి శిక్షణ శిబిరాలు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## ఉపాధి హామీ పని దినాలు పెంచాలి

ఓబులవారిపల్లె, మే 10, ప్రభాతవార్త:



ఉపాధి హామీ పథకంలో చేస్తున్న కూలీల పని దినాలు పెంచి వారికి ఉపాధి అవకాశాలు కల్పించాలని ఎండీవో విజయారావు సూచించారు. అంతేకాకుండా ఉపాధి హామీ అధికారులు ప్రతి రోజు మస్టర్ ప్రకారం పనులు జరుగుతున్న ప్రదేశానికి టెన్నికల్ అసిస్టెంట్లు వెళ్లి హాజరు పట్టిక పరిశీలించి కూలీలు లెక్కించి ఆ నివేదికను కూలీల ఫొటోలను సంబంధిత అధికారులకు ప్రతి రోజు పంపించి పనులు వేగవంతం చేయించాలన్నారు. రైతులకు సంబంధించి భూములకు, వాటి వివరాలు సేకరించి అర్హులైన లబ్ధిదారులందరికీ ఉపాధి అవకాశాలు కల్పించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధి హామీ ఏపీవో వెంకటేష్, టెక్నికల్ అసిస్టెంట్లు, పీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

## రెండవ జూనియర్ అదనపు న్యాయమూర్తికి ప్రత్యేక ఆహ్వానం

నందలూరు, మే 10 ప్రభాతవార్త



ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ఈనెల 12 నుంచి 17వ తేది వరకు విజయవాడలో తలపెట్టిన యజ్ఞానికి ఉమ్మడి వైఎస్ ఆర్ జిల్లా ధార్మిక సంస్థల పరిరక్షణ సమితి అధ్యక్షుడు, రాజంపేట రెండవ జూనియర్ అదనపు న్యాయ మూర్తి పసుపులేటి శంకర్‌ను ఆహ్వానించారు. యజ్ఞంలో అష్టోత్తర శత కుండాత్మక, చండీ, రుద్ర, రాజా శ్యామల, సుదర్శన సహిత శ్రీలక్ష్మీ మహాయజ్ఞం జరుగుతుంది. ఈ కార్యక్రమానికి శంకర్‌ను ప్రత్యేక అతిథిగా ఆహ్వానించడం పట్ల స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. భారతీయ, సంస్కృతి, సనాతన, ధర్మపరిరక్షణార్థం ఆంధ్ర రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధి, సమస్త రాష్ట్ర ప్రజల శాంతి సౌభాగ్యల కోసం, పాడి పంటల సమృద్ధి, పక్రృతిమాత అనుగ్రహం కోసం చేపట్టిన యజ్ఞం, ఒంటిమిట్ట పోతన సాహిత్య పీటం అధ్యక్షుడిగా పలు ఆధ్యాత్మికత కార్యక్రమాల్లో శంకర్ చురుకుగా పాల్గొనడం వల్ల ఇతను స్వర్ణ నంది అవార్డు పొంది ఉన్నారు.

## ప్రతిఒక్కరూ చదవాల్సిన గ్రంథం మహాభారతం

రాజంపేట అర్బన్, మే 10 ప్రభాతవార్త



అన్నదమ్ముల బిడ్డలైన కురు పాండవులకు సంబంధించిన కథ గల మహాభారతాన్ని ప్రతిఒక్కరూ వినాలని చదవాలని అందులోని చతుర్విత పురుషార్థాలకు సంబంధించిన విషయాలను తెలుసుకోవాలని తిరుమల తిరుపతి దేవస్థానం హిందూ ధర్మ ప్రచార పరిషత్తు ధర్మాచార్యులు గంగనపల్లి వెంకటరమణ పేర్కొన్నారు. టిటిడి వారి ధార్మిక కార్యక్రమాల్లో భాగంగా రెండో రోజు బుధవారం సాయంత్రం ఆయన రెడ్డివారి వీధిలోని చౌడేశ్వరిదేవి ఆలయంలో మహాభారతాన్ని గురించి ఉపన్యసించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అందరూ సుఖంగా ఉండాలని అందరికి శుభం కలగాలనే భావనను ప్రచారం చేయడానికి భారతీయ వేదాలు, పురాణాలు, ఇతిహాసాలు, కావ్యాలు విశేషంగా కృషి చేశాయని ఆయన చెప్పారు. అలాంటి ఇతిహాస్యమైన మహాభారతంలో చెప్పబడిన చతుర్విత పురషార్థాలకు సంబంధించిన విషయాలు భారతంలో ఉన్నాయని, ఇందులో లేని విషయాలు ప్రపంచంలో ఎక్కడా లేవన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు రవికుమార్, తొగటవీర క్షత్రియ సేవా సంఘం కార్యదర్శి బొమ్మిశెట్టి నాగభూషణం, గౌరవ సలహాదారు యుపి రాయుడు, ఎన్.రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## నాడు-నేడు పనులు సకాలంలో పూర్తి చేయాలి

డిప్యూటి డిఇఒ వరలక్ష్మీ



చిట్వేలి, మే 10 ప్రభాతవార్త

నాడు నేడు 2వ విడత మంజూరైన 10 రకాల పనులన్నింటిని ప్రభుత్వ ఆదేశాల మేరకు జూన్ 12వ తేది నాటికి మండలంలోని అన్ని పాఠశాలల్లో తప్పనిసరిగా పూర్తి చేయాలని రాయచోటి డివిజన్ డిప్యూటి డిఇఒ వరలక్ష్మీ ఆదేశించారు. నందలూరు మండలంలోని నాడు నేడు 2వ విడతలో ఎంపికైన పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో సమీక్ష సమావేశం బుధవారం నందలూరు మండల రిసోర్‌సెంటర్‌లో మండల విద్యాశాఖాధికారి డి.చెంగల్‌రెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా డిప్యూటి డిఇఒ మాట్లాడుతూ నాడు నేడు పనులకు రెండో విడత నధులు అన్ని పాఠశాలలకు విడుదలయ్యాయని అన్నారు. స్కూల్ కమిటీల పర్యవేక్షణలో నాణ్యతగా పనులు చేయాలని, అన్నిరకాల రికార్డులను, రిజిస్ట్రర్‌లను తప్పక నిర్వహించాలని సూచించారు. ప్రధానోపాధ్యాయులందరూ ప్రతిరోజు పాఠశాలకు హాజరై నాడు నేడు పనులను పర్యవేక్షించాలని సూచించారు. ఈ సమావేశంలో ఎఇ రామ్మోహన్‌రెడ్డి, నాడు నేడు పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, సిఆర్‌పిలు పాల్గొన్నారు.

## జిల్లాలో ఒక్క ప్రసూతి మరణం కూడా సంభవించరాదు

లింగ నిర్ధారణకు పాల్పడితే క్రిమినల్ కేసులు : కలెక్టర్ గిరీష పిఎస్

రాయచోటి, మే 10ప్రభాతవార్త:



జిల్లాలో ఒక్క ప్రసూతి మరణం కూడా సంభవించరాదని... ఆ మేరకు పటిష్టమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ గిరీష పి.ఎస్ సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం రాయచోటి కలెక్టరేట్లోని మినీ వీడియో కాన్ఫరెన్స్ హాల్లో పిసి పీఎన్డిటీ (గర్భస్థ శిశు నిర్ధారణ పరీక్షల నిర్మూలన), డిస్ట్రిక్ట్ లెవెల్ మల్టీ మెంబర్ అప్రాప్రియేట్ అథారిటీ (డీఎల్ఎంఎంఏఏ) జిల్లా స్థాయి కమిటీపై వైద్య ఆరోగ్యశాఖ, ఐసిడిఎస్, విద్యాశాఖ, పంచాయతీ, పోలీస్ అధికారులు, స్వచ్ఛంద సంస్థలు జిల్లా కలెక్టర్ గిరీష పి.ఎస్ సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... బలహీనంగా ఉన్న వారు, అనారోగ్య సమస్యలు ఉన్న మహిళలు ఎక్కువ సార్లు గర్భం దాల్చకుండా ఏఎన్ఎం, ఆశా, వైద్యాధికారులు అవగాహన కల్పించాలన్నారు. ఈ సందర్భంగా జిల్లాలో జరిగిన కొన్ని ప్రసూతి మరణాలపై కారణాలను అడిగి తెలుసుకున్నారు. మరణాలకు సంబంధించి తగిన విచారణ జరిపి పరిష్కార చర్యలు తీసుకోవాలని డిఎంహెచ్ఓను ఆదేశించారు. అలాగే లింగ నిష్పత్తిలో అసమానతలను తొలగించి.. సమాజంలో ఆడపిల్లల శాతాన్ని పెంచేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. గర్భస్థ శిశు నిర్ధారణ పరీక్షలను నిర్వహించే వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేసి, చట్టపరమైన శిక్షలు అమలు చేయాలన్నారు. ప్రైవేట్ హాస్పిటలలో, స్కానింగ్ సెంటర్లలో లింగ నిర్ధారణ, భ్రూణ హత్యలు జరగకుండా తనిఖీలు నిర్వహించి ఏదైనా అవకతవకలకు పాల్పడితే వారిపై చర్యలు చేపట్టాలన్నారు. అలాగే ప్రైవేట్ హాస్పిటల్స్ లో డెలివరీ అయిన పిల్లల బర్త్ సర్టిఫికెట్ వారి తల్లిదండ్రులకు త్వరగా అందించేలా చూడాలన్నారు. జిల్లాలో ఆరోగ్యకరమైన లింగ నిష్పత్తిని తీసుకురావాలన్నారు. అదేవిధంగా డెకాయ్ ఆపరేషన్లు తప్పనిసరిగా నిర్వహించాలన్నారు. జిల్లాలో జరుగుతున్న అబార్షన్ల పై ఎప్పటికప్పుడు వైద్యాధికారులు సమాచారాన్ని సేకరించాలన్నారు. బాల్యవివాహాలపై నిఘా ఉంచి అవి జరగకుండా చూడాలని... మహిళా పోలీస్, అంగన్వాడీ కార్యకర్తలు, ఏఎన్ఎం సమన్వయంతో పని చేయాలన్నారు. పిసిపీఎన్డిటీ చట్టంపై విద్యార్థులకు అవగాహన కల్పించాలని విద్యాశాఖ అధికారులను ఆదేశించారు. స్వచ్ఛంద సంస్థలు భాగస్వామ్యులై పనిచేయాలన్నారు.

## పార్టీకి పనిచేసేవారికి గుర్తింపు తప్పనిసరి

ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు



రైల్వేకోడూరు రూరల్, మే 10 ప్రభాతవార్త

రాష్ట్రంలో వైసిపి పార్టీకి పనిచేసేవారిని తప్పక గుర్తిస్తుందని ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు అన్నారు. బుధవారం స్థానిక ప్రైవేటు కళ్యాణమండపంలో ఎపి టూరిజం డైరెక్టర్ మందల నాగేంద్ర, సింగిల్‌విండో ప్రెసిడెంట్ బలరాంలను సన్మానించే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు మాట్లాడుతూ పార్టీకి పనిచేసే ప్రతిఒక్క వ్యక్తిని వైసిపి పార్టీ గుర్తించి సముచిత న్యాయాన్ని చేస్తుందని అందుకు నిదర్శనమే ఈ సన్మాన కార్యక్రమమని ఆయన అన్నారు. ముఖ్యంగా వైసిపి ప్రభుత్వం ముఖ్యమంత్రి చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాలను విరివిగా జనాల్లోకి తీసుకెళ్లి అన్నివిధాల పార్టీకి అభివృద్ధి చేసేవారిని తప్పక పార్టీ గుర్తిస్తుందని ఆయన అన్నారు. ముఖ్యంగా పార్టీ ప్రవేశపెడుతున్నప్పటి నుండి మందల నాగేంద్ర నిరంతరం అహర్నిశలు పార్టీకి పనిచేశారని అదేకోవలో టౌను అధ్యక్షులు సిహెచ్ రమేష్ కూడా పార్టీకి విధేయుడిగా పనిచేశారని అన్నారు. అదేవిధంగా అనంతరాజుపేటలో సింగిల్‌విండో ప్రెసిడెంట్‌కు రాజీనామా చేసి తన మనిషికి పదవిని కట్టబెట్టడం ఎంతో సంతోషకరమైన విషయమని వారు మరింత పార్టీకి పనిచేసేవిధంగా కృషి చేయాలని అప్పుడే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని గౌరవిస్తున్నట్లు అని అన్నారు. అదేవిధంగా ప్రతిఒక్కరు పార్టీకి క్రమశిక్షణతో కంకణబద్ధులై విజయవంతంగా జనాల్లోకి వైసిపి పార్టీని ముందంజలో ఉంచాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో అన్నమయ్య జిల్లా వ్యవసాయ సలహామండలి ఛైర్మన్ పంజం సుకుమార్‌రెడ్డి, వైస్ ఎంపిపి రామిరెడ్డి ధ్వజారెడ్డి, ఉపసర్పంచ్ తోట శివసాయి, సిహెచ్ రమేష్, మందల కొండయ్య, సర్పంచ్‌లు బి.శివయ్య, నాయిని హరిక్రిష్ణారెడ్డి, గోపి, దార్ల చంద్రశేఖర్, యజ్ఞం చంద్రశేఖర్, శ్రీరామ్‌వినోద్, మార్కెట్‌కమిటి ఛైర్మన్ ముద్దలూరు సుబ్బరామరాజు, విపిఆర్‌కండ్రిక సొసైటి ఛైర్మన్ సుదర్శన్‌రాజు, గుంటిమడుగు సుధాకర్‌రాజు, విజిలెన్స్ మెంబరు బత్తల సుబ్రమణ్యం, బుల్లెట్ శివ, వైఎస్ కరిముల్లా, జడ్‌పిటి పాలెంకోట రత్నమ్మ, జిల్లా కోఆప్షన్‌మెంబర్ వైఎస్ అన్వర్‌బాషా, రవూఫ్, కొప్పల శంకరయ్య, మహేశ్వర్‌రెడ్డి, వైసిపికి చెందిన ప్రముఖులు పాల్గొన్నారు. అనంతరం నూతనంగా బాధ్యతలు చేపట్టిన మందల నాగేంద్ర, బలరాంను పూలమాలతో ఘనంగా సన్మానించారు.

## బిందు సేద్యంలో ఆర్‌బికె సిబ్బందికి శిక్షణ



చిట్వేలి, మే 10 ప్రభాతవార్త

రాష్ట్ర నీటిపారుదలశాఖ అధికారి వెంకటేశ్వర్‌రెడ్డి ఆదేశాల మేరకు అన్నమయ్య జిల్లా మైక్రో ఇరిగేషన్ అధికారి చంద్రశేఖర్ ఆధ్వర్యంలో చిట్వేలి మండల పరిధిలోని కెఎస్ అగ్రహారం ఆర్‌బికె పరిధిలో బుధవారం బిందు సేద్యం ఉపయోగాలు, సంరక్షణ ఎరువులను ఉపయోగించే తీరు తదితర అంశాల గురించి ఆర్‌బికె సిబ్బందికి శిక్షణ నిర్వహించారు. ఇందులో భాగంగా పరికరాల సంస్థాపన, నీటి వినియోగం ఆవశ్యతకను, తనిఖీ నివేదికలో ఎలాంటి అంశాలు పొందుపరచాలో అధికారి చంద్రశేఖర్ క్లుప్తంగా వివరించారు. తదుపరి ఉద్యానశాఖ అధికారిని ఆసియా మాట్లాడుతూ నీటి ద్వారా ఎరువులు పంపే విధానం అయిన ఫర్టిగేషన్ గురించి క్లుప _ంగా వివరించారు. ఆర్‌బికె సిబ్బందికి సూచనలు సలహాలు ఇచ్చా రు. ఈ కార్యక్రమంలో ఎంఐఒఎ సాయి, నజీర్, ఆర్‌బికె సిబ్బంది

# శ్రీ సీతారామ లక్ష్మణ హనుమంత్ సమేత విగ్రహ ప్రతిష్ఠ

బద్వేలు అర్బన్, మే 10 ప్రభాతవార్త :

ఈ నెల 12వ తారీఖు శుక్రవారం నుండి 14వ తారీఖు ఆదివారం వరకు బద్వేలు మండల పరిధిలోని తిప్పనపల్లె పంచాయతీ కొత్తూరు గ్రామంలో పలువురు గ్రామ ప్రజలు మరియు దాతల సహకారంతో శ్రీ సీతారామ లక్ష్మణ హనుమత్ సమేత ధ్వజ సహిత నూతన విగ్రహ ప్రతిష్ఠ కుంబాభిషేకం కార్యక్రమాన్ని గ్రామ పెద్దలు మరియు ఆలయ ఉత్సవ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుందని కాంట్రాక్టర్ గంగసాని వేణుగోపాల్ రెడ్డి తెలియజేశారు. ఈ సందర్భంగా వార్త విలేకరితో కాంట్రాక్టర్ గంగసాని వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ ఈ నెల 12వ తారీఖున శుక్రవారం విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవంలో భాగంగా ఉదయం గంగా నయనము, గణపతి పూజ, స్వస్తి పున్యాహవచనం, పంచగవ్య ప్రాసనం, రక్షా బంధనం, మాతృక పూజ, రుత్విగరణం, యాగశాల ప్రవేశం, రక్షోజ్ఞం, కలశ స్థాపనం, నవగ్రహ వాస్తు సర్వతో భద్రాది మండల ఆరాధన, ఆవాహనాలు, జప పారాయణ, అభిషేకం, అర్చనలతో పాటు పలు రకాల విశేష పూజలు నిర్వహించడం జరుగుతుందన్నారు. సాయంత్రం మృత్యుంగ్రహణం, అంకురారోహనం, అగ్ని ప్రతిష్ట, దీక్షా హోమం, జలాధివాసం, జప అర్చనలు నిర్వహించడం జరుగుతుందన్నారు. అనంతరం వెంకట్ ఆర్కెస్ట్రా వారి బృంధంతో సాంస్కృతిక కార్యక్రమాలు కలవన్నారు. 13వ తారీఖు శనివారం ప్రాత:కాల పూజ, జప పారాయణములు, ఆవాహిక దేవతా హోమములు, గణపతి రుద్ర నవగ్రహ సుదర్శన మూల మంత్ర హోమములు, గ్రామోత్సవం కలదన్నారు. 14వ తారీఖున ప్రాత: కాల పూజ, దీక్షా హోమం, ప్రతిష్ఠా హోమంగా శాంతి, పౌష్టిక, మూలమంత్ర హోమములు, యంత్ర ప్రతిష్ఠ, విగ్రహ ప్రతిష్ఠ, ధ్వజ శిఖర ప్రతిష్ఠలు, ప్రాణ ప్రతిష్ఠ, బింబ కళ్యాణం, మహోదనం, బలి ప్రదానములు, పూర్ణాహుతి, కుంబాభిషేకం, సర్వ దర్శనం, ఆశీర్వచనం, శ్రేయ సంపాదనలు నిర్వహించడం జరుగుతుందన్నారు. 10 గంటలకు స్వామివారి కళ్యాణ మహోత్సవం నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమాలన్నీ బ్రహ్మశ్రీ కనమర్ల సత్యనారాయణ శర్మ ఆధ్వర్యంలో బ్రహ్మశ్రీ అన్నదానం సుబ్రమణ్య శర్మ ప్రసాద్ మంత్రోచ్చరణల మధ్య నిర్వహించడం జరుగుతుందని, కావున పరిసర ప్రాంత ప్రజలందరూ స్వామివారి విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవంలో పాల్గొని జరగబోవు కార్యక్రమాలను జయప్రదం చేయాలని గ్రామ ప్రజలతో పాటు వేణుగోపాల్ రెడ్డి కోరారు.

### విగ్రహ ప్రతిష్ఠకు ఏర్పాట్లు పూర్తి :

బద్వేలు మండల పరిధిలోని తిప్పనపల్లె పంచాయతీ కొత్తూరు గ్రామంలో





నూతనంగా నిర్మించిన శ్రీ సీతారామ లక్ష్మణ హనుమత్ సమేత స్వాముల వారి విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవానికి అవసరమైన ఏర్పాట్లను గ్రామ ప్రజల ఆధ్వర్యంలో పూర్తి చేశారు. ఈ నెల 12 నుండి 14వ తారీఖు వరకు జరగబోవు విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవమునకు స్వామివారి విగ్రహ ప్రతిష్ఠలో స్వామివారిని దర్శించుకునేందుకు విచ్చేయు భక్తుల సౌకర్యార్థం అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేశారు. స్వామివారి విగ్రహ ప్రతిష్ఠ చివరి రోజున ఆదివారం రాత్రి రాష్ట్రంలో మంచి గుర్తింపు కలిగిన కళాకారులచే ఐదు సీన్లు పౌరాణిక డ్రామా నిర్వహించడం జరుగుతుందని, ఈ డ్రామాకు గంగసాని కృష్ణారెడ్డి మరియు గంగసాని లక్ష్మీరెడ్డి కుటుంబ సభ్యులు సహకరించడం జరిగిందని గ్రామ ప్రజలు తెలిపారు. కావున అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్న విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవంలో ప్రజలందరూ పాల్గొని స్వాముల వారి కృపకు పాత్రులు కాగలరు.

– గంగసాని వేణుగోపాల్ రెడ్డి, కాంట్రాక్టర్, కొత్తూరు గ్రామ వాసి.

# వాసవీ క్లబ్ మాజీ అధ్యక్షులు సేవలు అభినందనీయం

బద్వేలు అర్బన్, మే 10 ప్రభాతవార్త :





వాసవీ క్లబ్ అధ్యక్షులుగా పనిచేసిన దొంతంశెట్టి జయకుమార్ కాల పరిధిలో నిరుపేదలకు అనేక రకాలుగా చేయూతనిచ్చి క్లబ్‌లో మంచి గుర్తింపు తెచ్చుకోవడం జరిగిందని ఆర్యవైశ్య వర్తక సంఘం అధ్యక్షులు కె.వి.సుబ్బారావు, మొబైల్స్ అసోషియేషన్ సభ్యులు కనమర్లపూటి మస్తాన్ రాజా, భరత్ మొబైల్స్ సముద్రాల భరత్ అన్నారు. బుధవారం జయ శిల్క్స్ శారీస్ యజమాని దొంతంశెట్టి జయకుమార్, సతీమణి శిరీష కుమార్తె యశస్విని జన్మదిన సందర్భంగా మైదుకూరు రోడ్‌లోని చలివేంద్రం వద్ద మజ్జిగ వితరణ కార్యక్రమం చేపట్టారు. సాయంత్రం పలువురు మాట్లాడుతూ వాసవీ క్లబ్ అధ్యక్షులుగా నిరుపేద ఆర్యవైశ్యులకు అనేక రకాలుగా చేయూతనివ్వడమే కాకుండా క్లబ్‌ను అన్ని విధాలుగా ముందుకు తీసుకుపోవడం జరిగిందన్నారు. ఆధ్యాత్మిక కార్యక్రమాలలో కూడా ఎంతో ఉత్సాహంగా పాల్గొంటూ పలు ఆలయాల అభివృద్ధికి కృషి చేస్తూ, వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకొని ప్రజల దాహార్తిని తీర్చుట కొరకు మజ్జిగ వితరణ కార్యక్రమం చేపట్టడం సంతోషకరం అని వారి సేవలను వారు కొనియారు. ఈ కార్యక్రమంలో వాసవీ క్లబ్ ట్రెజరర్ పెసల సుధాకర్, కొలపర్తి కృష్ణ, ఉరిమి నాగేంద్ర, వల్లంకొండు అనీత్, మున్సిపల్ సిబ్బంది సుబ్రమణ్యం పాల్గొన్నారు.

### 300 మందికి మజ్జిగ వితరణ :

నందిపల్లె కూడలిలో ఉండే పొడపాటి వెంకటేష్ నాయుడు, సతీమణి చంద్రకళ వివాహ వార్షికోత్సవం సందర్భంగా మైదుకూరు రోడ్‌లోని చలివేంద్రం వద్ద మజ్జిగ వితరణ కార్యక్రమాన్ని ఆర్యవైశ్య వర్తక సంఘం అధ్యక్షులు కె.వి.సుబ్బారావు చేతుల మీదుగా చేపట్టారు. ముందుగా వెంకటేష్ నాయుడును శాలువాతో సత్కరించి వివాహ వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.

# మధ్యప్రదేశ్ బాటలో యోగి సర్కార్

## ది కేరళ స్టోరీకి పూర్తిగా పన్ను మినహాయింపు

**లక్నో, మే 9:** ట్రైలర్ విడుదలైనప్పటి నుండే ది కేరళ స్టోరీ సినిమా వివాదంలో చిక్కుకుంది. ఈ సినిమాపై పలు రాష్ట్రాల్లో తీవ్ర నిరసనలు వ్యక్తమవుతుండగా బిజెపి పాలిత రాష్ట్రాల్లో మద్దతు లభిస్తోంది. తాజాగా, ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం ఈ సినిమాకు పన్ను మినహాయింపు నిస్తున్నట్లు ప్రకటించింది. ది కేరళ స్టోరీ సినిమాపై ఉత్తరప్రదేశ్‌లో పన్ను రహితం చేస్తున్నాం అని ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ ట్వీట్‌చేశారు. యోగి ఆదిత్యనాథ్ సహా ఆయన క్యాబినెట్ మంత్రుల కోసం సినిమాను ప్రత్యేకంగా ప్రదర్శించనున్నారు. ఇప్పటికే ఈ వివాదాస్పద చిత్రానికి మధ్యప్రదేశ్ ప్రభుత్వం పన్ను మినహాయింపు ఇచ్చింది. దీంతో పన్ను రహితంగా ప్రకటించిన మొదటి రాష్ట్రంగా నిలిచింది. ఉత్తరాఖండ్ ప్రభుత్వం ఈ చిత్రానికి పన్ను రహితంగా ప్రకటించే అవకాశం ఉంది. ఆ రాష్ట్ర సిఎం ముఖ్యమంత్రి పుష్కర్‌సింగ్ ధామి ప్రకటన చేస్తారని తెలుస్తోంది. డెహ్రాడూన్‌లోని పివిఆర్ మల్టీప్లెక్స్ ఆయన సినిమాను చూసే అవకాశం ఉంది. ఆయనతో పాటు క్యాబినెట్ మంత్రి గణేష్ జోషి కూడా పాల్గొననున్నారు. మరోవైపు, సినిమా విడుదలను ఆపేయాలని పలువురు కేరళ హైకోర్టులో పిటిషన్లు దాఖలు చేయగా స్టే విధించేందుకు నిరాకరించింది. ట్రైలర్‌లో ఏ ఒక్క వర్గానికి అభ్యంతరకరమైన అంశాలు లేవని పేర్కొంది. సినిమా ప్రదర్శనకు వ్యతిరేకంగా కేరళ రాష్ట్రంలోని వివిధ యువజన సంఘాలు ప్రదర్శనలు నిర్వహించాయి. తమిళనాడులోని మల్టీప్లెక్స్ థియేటర్లు ఆ రాష్ట్రంలో శాంతి భద్రతల పరిస్థితిని పేర్కొంటూ మే 7 నుంచి కేరళ స్టోరీ ప్రదర్శను నిలిపివేశాయి. బెంగాల్ ప్రభుత్వం కూడా ఈ సినిమాను నిషేధించింది.

# మీ ప్రేమాభిమానాలు నాకు దేవుని ఆశీస్సులు



### కర్ణాటక ఓటర్లకు ప్రధాని

## మోడీ బహిరంగ లేఖ

**న్యూఢిల్లీ, మే 9:** అసెంబ్లీఎన్నికల పోలింగ్‌కు ముందురోజు ప్రధాని మోడీ కర్ణాటక ప్రజలకు బహిరంగ లేఖ రాశారు. ఆదేవిధంగా తనకు ఆశీస్సులు అందజేసినట్లు కర్ణాటకప్రజలంతా ఎంతో ప్రేమాభిమానాలుచూపించారని ఆజాదీకా అమృత్‌కాల్‌సమయంలో మన భారత దేశాన్ని అభివృద్ధిచెందిన దేశంగా తీర్చిదిద్దుకోవాల్సిన అవసరం ఎంతో ఉంది. కర్ణాటక ప్రజలకు అభివృద్ధిపట్ల పూర్తిస్థాయిలో అవగాహన ఉందని పేర్కొన్నారు. పార్టీ అంకితభావంతో కర్ణాటక అభివృద్ధికి పనిచేస్తుందని,ప్రజల అభ్యున్నతికి ప్రాధాన్యతనిస్తుందని అన్నారు. కొవిడ్‌మహమ్మారి సమయంలోకూడా కర్ణాటకకు 90వేల కోట్ల వార్షిక పెట్టుబడులు వచ్చాయని, బిజెపి ప్రభుత్వంలో మాత్రమే ఇది సాధ్యం అయిందన్నారు. గత ప్రభుత్వ హయాంలో కేవలం 30 వేల కోట్లు మాత్రమే పెట్టుబడులు వచ్చాయన్నారు. పెట్టుబడులపరంగా కర్ణాటకను నంబర్‌వన్ స్థాయికి తీర్చిదిద్దుతామని, పెట్టుబడులు, పారిశ్రామికరంగం, సృజనాత్మక ఆవిష్కరణలలోనూ ప్రథమ స్థానానికి తెస్తామన్నారు. అలాగే విద్యారంగం, ఉపాధిరంగం, ఔత్సాహిక పారిశ్రామికవేత్తలనుప్రోత్సహించడంలోకూడా కర్ణాటక ముందడుగు వేస్తుందని ఆయన అన్నారు. మొత్తం 5.2 కోట్లమంది ఓటర్లలో కర్ణాటకలో ఈసారి 9.17 లక్షలమంది మొదటిసారి ఓటుహక్కునువినియోగించుకుంటున్నారు. గ్రామీణ,పట్టణ మౌలికవసతులపరంగా సమస్యలనుపరిష్కరిస్తూ రవాణారంగం, ఉపాధి రంగాలు వృద్ధిచెందాలన్నారు. బిజెపి ప్రభుత్వం నిరంతరం భావితరం మౌలికవసతులను కల్పించేందుకు ఎంతోకృషిచేస్తుందన్నారు. రవాణారంగాన్ని ఆధునీకరిస్తున్నదన్నారు. గ్రామీణ,పట్టణప్రాంతాల్లోకూడా ప్రజల జీవనశైలిని మార్చేదిశగాకృషిచేస్తామని చెప్పారు. మహిళలు,యువతకు ఉపాధి అవకాశాలు మరింతపెరుగుతాయన్నారు. కర్ణాటకలో ప్రతి పౌరుని కలలు తనవిగానే భావిస్తానని ప్రధాని తన లేఖలో పేర్కొన్నారు. కర్ణాటక ఎన్నికల్లో బిజెపి 224 మంది అభ్యర్థులను పోటీకి దింపింది. కాంగ్రెస్ 223 మందిని పోటీకి దించితే జెడిఎస్ 207 మందిని పోటీలో ఉంచింది. మొత్తం అన్ని నియోజకవర్గాలకు పదవ తేదీ పోలింగ్ జరుగుతుంది. 13వ తేదీ ఓట్లలెక్కింపుతో ఫలితాలను వెల్లడిస్తారు.

# హైకోర్టు ఆవరణలోనే మాజీ ప్రధాని ఇమ్రాన్ అరెస్టు

**ఇస్లామాబాద్, మే 9:** పాకిస్థాన్ మాజీ ప్రధాని పిటిఐ అధినేత ఇమ్రాన్‌ఖాన్‌ను మంగళవారం ఇస్లామాబాద్‌హైకోర్టు ఆవరణలోనే అరెస్టుచేసారు. గత ఏడాది ఆయన పదవినుంచి ఉద్వాసనకు గురయిన తర్వాత డజ్లకొద్దీకేసులు ఆయనపై పెండింగ్‌లోఉన్నాయి. 70 ఏళ్ల మాజీ ప్రధానమంత్రిని కోర్టు ఆవరణలోనే పోలీసులు, మిలిటరీ అదుపులోకి తీసుకున్నారు.పారామిలిటరీ సిబ్బంది భారీ స్థాయిలో కోర్టు ఆవరణలోకి వచ్చారు.పాకిస్థాన్ తెహ్రీక్ ఇ ఇన్సాఫ్ పార్టీ తమ అధినేతను అరెస్టుచేయడంపై తీవ్రనిరసన వ్యక్తంచేసింది. అంతేకాకుండా కోర్టు ఆవరణలోకి పోలీసులు ప్రవేశించడాన్ని తప్పుపట్టింది. గదికి ఉన్న అద్దాలను పగులగొట్టారని, ఇమ్రాన్ బయోమెట్రిక్ డేటా తీసుకునే గదిని కూడా ధ్వంసంచేసారని ఆరోపించారు. గదినుంచి ఇమ్రాన్‌ను బయటికి లాక్కుని వచ్చి అరెస్టుచేసి ప్రత్యేకవాహనంలో తరలించారు. అయితేప్రస్తుతం ఇమ్రాన్‌ఖాన్‌ను మాత్రం ఖాదిర్‌ట్రస్ట్‌కేసులో అరెస్టుచేసినట్లు పోలీసులు తెలిపారు. కోట్లాదిరూపాయల విలువైన భూమిని బహ్రియా పట్టణంలో అల్‌ఖాదిర్‌ట్రస్టుకు కేటాయించారని, ఈ ట్రస్టు పిటిఐ ఛైర్మన్ ఇమ్రాన్‌ఖాన్ ఆయన భార్యకు చెందినదని ఇస్లామాబాద్‌పోలీసులు ఉర్దూలో ట్వీట్‌చేసారు. ఆయనపై వచ్చిన అవినీతి ఆరోపణల ఆధారంగానే ఆయన్ను అరెస్టుచేసామని పోలీసులు వెల్లడించారు. కోర్టు ఆవరణపరిసరాల్లో సెక్షన్ 144ను విధించారు. పిటిఐ కార్యకర్తలు రోడ్లపైకి వచ్చి ప్రదర్శనలుచేసినా చర్యలు తీసుకుంటామని పోలీసులు హెచ్చరించారు. దేశ అంతర్గత వ్యవహారాలమంత్రి సనాముల్లా ఇమ్రాన్‌ఖాన్ కోర్టు ఎదుట హాజరయ్యేందుకు విఫలం అయ్యారని, అనేకసార్లు నోటీసులు జారీచేసినా ఆయన హాజరుకాలేదని అందువల్లనే పాక్‌నేషనల్ అకౌంటబిలిటీ బ్యూరో ఆధ్వర్యంలో అరెస్టుచేసారని, దేశ ఖజానాకు నష్టం కలిగించే చర్యలకు పాల్పడినందువల్లనే ఆయన్ను అరెస్టుచేసినట్లు తెలిపారు. ఆయన అరెస్టుపరంగా ఎలాంటి హింస జరగలేదన్నారు. కోర్టును వీడే క్రమంలో ఇమ్రాన్‌ఖాన్ విడియోను కూడా విడుదలచేసారు. గతంలో ఐఎస్ఐకి చెందిన ఒక సీనియర్ అధికారిపై ఇమ్రాన్ నిరాధారమైన ఆరోపణలుచేయడాన్ని ఆదేశ ఆర్మీ తీవ్రంగా ఖండించింది. ఐఎస్ఐ అధికారి మేజర్‌జనరల్ ఫైసల్ నసీర్‌కు తనపై జరిగిన హత్యాప్రయత్నాల్లో ప్రమేయం ఉందని ఆరోపించారు. వజీరాబాద్‌లో తనపై హత్యాయత్నం సంఘటనలో ఆయనప్రమేయం ఉందని ఇమ్రాన్ ఆరోపించిన సంగతి తెలిసిందే. ఐఎస్ఐ చీఫ్ తనను రెండుపర్యాయాలు హత్యచేసేందుకుకుట్రచేసారని ఆ ర్యాలీలో ఇమ్రాన్ ఆరోపించారు. అర్షద్‌షరీఫ్ హత్యకేసులో ఆయన ప్రమేయం ఉందని, తన పార్టీ సెనేటర్ ఆజమ్ స్వాతిని నగ్నంగా చేసి క్రూరంగా హింసించారని పిటిఐ చీఫ్ ఆరోపించారు. ఈనెల ఏడోతేదీ లాహోర్‌లో జరిగిన ర్యాలీలోనే ఇమ్రాన్ తన వాహనంపైనుంచి ర్యాలీలో ఆర్మీ చీఫ్, ఐఎస్ఐ చీఫ్, షరీఫ్‌ప్రభుత్వంపైనా తీవ్రస్థాయి విమర్శలుచేసారు. సెక్యూరిటీ ఏజెన్సీలనుంచే తనకు ప్రాణహాని ఉన్నదన్న భయంతో టివి యాంకర్ అర్షద్‌షరీఫ్ కెన్యాకు పారిపోయినా గత ఏడాది అక్టోబరులో కెన్యాలోనే హత్యకు గురయ్యాడని ఐఎస్ఐ చీఫ్‌ప్రమేయం ఉందని ఆరోపించారు. ఇటీవలికాలంలోనే ప్రధాని ఇమ్రాన్‌ఖాన్‌కూడా అనేకపర్యాయాలు అరెస్టునుంచి తప్పించుకున్నారు. లాహోర్‌లోని జమన్‌పార్క్ నివాసంపై పోలీసుల దాడినుంచి కూడా తృటిలో తప్పించుకున్నారు. పాకిస్తాన్ మిలిటరీ రేంజర్స్ ఇమ్రాన్‌ను చుట్టుముట్టి సాయుధ వాహనంలో ఎక్కించుకుని తరలించుకుని పోతున్న విడియోలు సోషల్‌మీడియాలో హల్‌చల్‌చేసాయి. తమ అధినేతను క్రూరంగా లాక్కుని వెళ్లారని, తీవ్ర గాయాలయ్యాయని ఆరోపించారు. అరెస్టు అయిన 15 నిమిషాలకే ఇస్లామాబాద్ హైకోర్టు చీఫ్‌జస్టిస్ ఆమర్ ఫరూక్ అంతర్గత వ్యవహారాల మంత్రిత్వశాఖ కార్యదర్శి, అదనపు అటార్నిజనరల్, పోలీస్ చీఫ్‌లు 15 నిమిషాల్లోపు తనముందు హాజరుకావాలని ఆదేశించినట్లు పాకిస్థాన్ డాన్‌పత్రిక వెల్లడించింది. కోర్టుకు హాజరయి ఇమ్రాన్‌ను ఎందుకు అరెస్టుచేసారో వివరణ ఇవ్వాలని, ఏకేసులో ఇమ్రాన్‌ను అరెస్టుచేసారన్నది తెలియాలని జస్టిస్‌ఫరూఖ్ ఆదేశించినట్లు పత్రిక ఉటంకించింది. ఇస్లామాబాద్ హైకోర్టు ఆవరణ మొత్తం పాకిస్థాన్ రేంజర్స్ ఆక్రమించుకున్నట్లుగా ఉందని న్యాయవాదులను హింసించారని, ఇమ్రాన్ ఖాన్ కారునుసైతం చుట్టుముట్టారని పిటిఐ నేత ఫవద్‌చౌదరి ఆరోపించారు. ఇమ్రాన్‌ఖాన్ న్యాయవాదిగా చెపుతున్న ఒక వ్యక్తిని తీవ్రంగా గాయపరిచారని, కోర్టు ఆవరణలోనే గాయపరిచినట్లు పిటిఐ ఆరోపించింది. దేశప్రజాసామ్యవ్యవస్థలో ఇదొక దుర్దినమని పిటిఐ వ్యాఖ్యానించింది.



# కర్ణాటకలో ఎన్నికల ఎఫెక్ట్

## ఒకేసారి 5,500 బస్సులు మాయం



**బెంగళూరుమ్రంగళూరు, మే 9:** కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ మే 10వ తేదీన జరగనుంది. మే 13వ తేదీన ఎన్నికల కౌంటింగ్ నిర్వహించనున్నారు. ఈ ఎన్నికల పోలింగ్‌కు ఎన్నికల అధికారులు, పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. ఇన్ని రోజులు కర్ణాటకలోని వివిధ ప్రాంతాల్లో సంచరిస్తున్న 5,500 బస్సులు మాయం అయ్యాయి. బెంగళూరు నగరంతో పాటు కర్ణాటకలో మొత్తం 224 అసెంబ్లీ నియోజక వర్గాల్లో పోలింగ్ జరుగుతోంది. ప్రతి నియోజక వర్గంలో పలు ప్రాంతాల్లో పోలింగ్ బూతులు ఏర్పాటు చేశారు. ప్రతి పోలింగ్ బూత్‌లో ఎన్నికల అధికారులతో పాటు ప్రభుత్వ ఉద్యోగులు, పోలీసులు విధులు నిర్వహించడానికి అన్ని ఏర్పాటు చేశారు. ఒక ప్రాంతంలో ఉన్న అధికారలు, పోలీసులను మరో ప్రాంతంలో విధులు నిర్వహించేలా ఎన్నికల అధికారులు చర్యలు తీసుకున్నారు. ఇవిఎం యంత్రాలు, ఎన్నికల అధికారులు, పోలీసులు పోలింగ్ కేంద్రాల్లో విధులు నిర్వహించడానికి పిలుచుకుని వెళ్లి వారిని మళ్లీ స్ట్రాంగ్ రూమ్‌లకు పిలుచుకుని రావడానికి ఎన్నికల అధికారులు కెఎస్ఆర్‌టిసి, బిఎంటిసి బస్సులను వారి ఆధీనంలోకి తీసుకున్నారు. ప్రతి రోజు రోడ్ల మీద వివిధ ప్రాంతాల్లోని ప్రయాణికులను తరలిస్తున్న 5,500 బస్సులు ఎన్నికల విధుల కోసం పంపించడంతో ప్రయాణికులు నానా ఇబ్బందులు పడుతున్నారు. కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల కోసం కెఎస్ఆర్‌టిసి బస్సులు 3,700, బెంగళూరు సిటీలో నిత్యం సంచరించే 1,868 బస్సులు ఎన్నిక విధులు నిర్వహించే అధికారులు, సిబ్బంది, పోలీసులను తరలించడానికి తీసుకున్నారు. కర్ణాటకలో రెండు రోజుల పాటు కెఎస్ఆర్‌టిసికి చెందిన 46శాతం బస్సులు, బెంగళూరులోని 28శాతం బిఎంటిసి బస్సులను రెండు రోజులు ఎన్నికల విధుల కోసం తీసుకోవడంతో ప్రయాణికులు నానా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

# పార్టీ ఎలా నడపాలో మాకు తెలుసు: పవార్ కౌంటర్

**పుణె, మే 9:** నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీకి వారసుడిని తయారు చేయడంలో శరద్ పవార్ విఫలమయ్యారంటూ ఉద్ధవ్ వర్గానికి చెందిన శివసేన చేసిన విమర్శలకు పవార్ తనదైన శైలిలో బదులిచ్చారు. అలాంటి వ్యాఖ్యలను తాము పట్టించుకోబోమంటూనే పార్టీని ఎలా నడపలో తమకు తెలుసని వ్యాఖ్యానించారు. ఈమేర విలేకరులతో ఆయన మంగళవారం మాట్లా డారు. ఎన్సీపీలో ఇటీవలి చోటు చేసుకున్న పరిణామాలపై శివసేన (ఉద్ధవ్ వర్గం) అధికారిక పత్రిక సామ్నాలో సోమవారం ఓ సంపాదకీయం వెలువడింది. పార్టీ వారసుడి ఎంపికలో ఆయన విఫలమయ్యారని పేర్కొంది. పవార్ రాజీనామా తర్వాత ఏర్పాటైన జంబో కమిటీలో బిజెపితో కలిసి వెళ్లాలనుకునే నాయకులూ సభ్యులుగా ఉన్నారని తెలిపింది. అయితే ఎన్సీపి శ్రేణుల నుంచి ఒత్తిడి కారణంగా ఆ కమిటీ పవార్‌కే మళ్లీ బాధ్యత అప్పగించాలని నిర్ణయించిందని పేర్కొంది. ఈ నేపథ్యంలో సామ్నా సంపాదకీయంపై పవార్‌ను విలేకరులు ప్రశ్నించగా ఆయన స్పందించారు. పార్టీ నాయకత్వం గురించి ఎవరో ఏదో రాస్తే పట్టించుకోవాల్సిన అవసరం లేదు. రాయడం వారి హక్కు విస్మరించడం మా పని. మేమేం



చేస్తున్నామనే విషయంలో మేం సంతృప్తిగా ఉన్నాం. పార్టీని ఎలా నడపాలో, నాయకత్వాన్ని ఎలా రూపొందించాలో మాకు తెలుసు. ఎవరో చెప్పే వాటిని పట్టించుకోం అని పవార్ వ్యాఖ్యానించారు. రాజకీయ పార్టీల మధ్య అన్ని విషయాల్లో 100శాతం పొంతన ఎప్పుడూ ఉండదని, కొన్ని విషయాల్లో భిన్నాభిప్రాయాలు ఉంటాయని అవేవీ మహావికాస్ అఘాడిపై ప్రభావం చూపవని పేర్కొన్నారు.



# రాహుల్‌గాంధీకి ఢిల్లీ యూనివర్సిటీ నోటీసులు!

**న్యూఢిల్లీ, మే 9:** ఎఐసిసి మాజీ అధ్యక్షుడు రాహుల్ గాంధీకి ఢిల్లీయూనివర్సిటీ నోటీసులు పంపించింది. అనుమతులు లేకుండా భవిష్యత్తులో వర్సిటీ క్యాంపస్‌లోకి ప్రవేశించవద్దని నోటీసు పంపించినట్లు సీనియర్ అధికారులు తెలిపారు. కాంగ్రెస్ నాయకుడు యూనివర్సిటీ హాస్టల్‌లో కొందరు విద్యార్థులను కలుసుకోవడంపై వర్సిటీ తీవ్రంగాపరిగణించింది. మంగళ,బుధవారాల్లో ఈనోటీసులను పంపించనున్నట్లు యూనివర్సిటీ రిజిస్ట్రార్ వికాస్ గుప్తా వెల్లడించారు. ఈతరహా పర్యటనలవల్ల విద్యార్థుల భద్రతకు ముప్పు ఏర్పడుతుందని, సరైన ప్రోటోకాల్‌ను కూడా పాటించాలని, విద్యార్థులతో ముఖాముఃనిర్వహించేందుకు వర్సిటీ అధికారిక ప్రోటోకాల్‌ను పాటించాలని సూచించింది. గత శుక్రవారమే రాహుల్ వర్సిటీలోని పోస్టుగ్రాడ్యుయేట్ మెన్స్ హాస్టల్‌ను సందర్శించి కొందరు విద్యార్థులతో ముఖాముఃనిర్వహించి వారితోనే భోజనంచేసారు. రాహుల్‌పర్యటన అనధికారికమని ఇలాంటి పర్యటనలను సహించబోమని మేం నోటీసు జారీచేస్తామని రిజిస్ట్రార్ వెల్లడించారు. అయితే కాంగ్రెస్ విద్యార్థి విభాగం ఎన్ఎస్‌యుఐ రిజిస్ట్రార్‌చర్యలను తీవ్రంగా ఆక్షేపించింది. ప్రభుత్వ ఒత్తిడితోనే వర్సిటీ అధికారులు ఈచర్యలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. తమపై ఎలాంటి వత్తిడి లేదని, క్రమశిక్షణలోభాగంగా మాత్రమే వ్యవహరిస్తామని రిజిస్ట్రార్ స్పష్టంచేసారు. రాహుల్ పర్యటన జరిగిన వెంటనే వర్సిటీ యాజమాన్యం నోటీసుబోర్డులో ఎలాంటి అక్రమ అనుమతి లేనిప్రవేశాలను ఉపేక్షించబోమని ఇలాంటివాటివల్ల విద్యార్థుల భద్రతతోపాటు వచ్చిన నాయకుని భద్రతకుసైతం ముప్పు వాటిల్లుతుందని అన్నారు.

# 'కీలక మలుపు వద్ద ప్రపంచం'

## విక్టరీ డే సందర్భంగా పుతిన్ వ్యాఖ్యలు

**మాస్కో, మే 9:** రష్యాకు వ్యతిరేకంగా పశ్చిమ దేశాలు యుద్ధాన్ని ప్రారంభించాయని రష్యా అధ్యక్షుడు పుతిన్ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ప్రస్తుతం ఈ ప్రపంచం కీలక మలుపు వద్ద ఉందని అన్నారు. మంగళవారం విక్టరీ డే సందర్బంగా మాస్కోలోని రెడ్‌స్క్వేర్ వద్ద జరిగిన పరేడ్‌లో ఆయన పాల్గొని మాట్లాడారు. రెండో ప్రపంచ యుద్ధంలో నాజీ జర్మనీపై విజయానికి గుర్తుగా యేటా విక్టరీ డే' మే 9న రష్యా ఘనంగా నిర్వహిస్తుంది. 'ప్రస్తుతం ఈ ప్రపంచం ఒక కీలక మలుపు వద్ద ఉంది. మన మాతృభూమికి వ్యతిరేకంగా ఒక అసలైన యుద్ధాన్ని ప్రారంభించారు' అని పుతిన్ తీవ్ర ఆరోపణలుచేశారు. ఈ యుద్ధంలో రష్యా విజయం సాధించాలని పిలుపునిచ్చారు. మనం అంతర్జాతీయ ఉగ్రవాదాన్ని తరిమికొట్టాం. డాన్‌బాస్ ప్రాంత ప్రజలకు రక్షణగా కల్పిస్తాం. అలాగే ఉక్రెయిన్‌లో సైనిక చర్యలో భాగమై నందుకు గర్వంగా ఉంది అని అన్నారు. అంతేకాకుండా హుర్రే అంటూ పరేడ్‌లో పాల్గొన్న సైనికులను ఉత్సాహపరిచారు. ఈ సందర్భంగా భారీ స్థాయి సైనిక కవాతు నిర్వహించారు. గత యేడాది ఫిబ్రవరి నుంచి ఉక్రెయిన్-రష్యా మధ్య యుద్ధం జరుగుతోంది. రోజుల్లో ముగుస్తుందనుకున్న ఈ యుద్ధానికి యేడాది దాటింది. దీంతో ఇరువైపులా ప్రాణ, ఆస్తి నష్టాలు సంభవిస్తున్నాయి. అయినా దీనికి ముగింపు మాత్రం కనిపించడం లేదు. ఈ సమయంలోనే ఇటీవల రష్య అధ్యక్షుడి నివాస, కార్యాలయ భవనాలున్న క్రెమ్లిన్‌పై డ్రోన్ల దాడియత్నం జరిగింది. వాటిని గుర్తించిన పుతిన్ సేన ముందుగానే ఆ డ్రోన్లను పేల్చివేసింది. ఇది ఇరువైపులా తీవ్ర వ్యాఖ్యలకు దారితీసింది. క్రెమ్లిన్ ఘటనవెనుక అమెరికా హస్తం ఉందని రష్యా ఆరోపించింది. మరోపక్కో విక్టరీ డే ముందు ఉక్రెయిన్‌పై రష్యా విరుచుకుపడింది. డ్రోన్లు, క్షిపణులతో దాడి చేసింది.



# ప్రపంచ దేశాల్లో 68.79 కోట్లకు పెరిగిన బాధితులు

## 68.71 లక్షలకు చేరుకున్న మృతులు

**జెనీవా, మే 9:** ప్రపంచదేశాల్లోకరోనా కేసులు పెరుగుతున్నాయి. చిన్నదేశాల్లో మరింతగా కలవరం వ్యక్తం అవుతోంది. మంగళవారం నాటికి మొత్తం 68.79 కోట్లమందికి కరోనాసోకి 68.71 లక్షలమంది చనిపోయారు. మరో 38,977 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 66.03 కోట్లకుపైగ ఆనమోదుకాగా మరో 2.07 కోట్లమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటంచేస్తున్నారు. యూరోప్ దేశాల్లో మొత్తం 24.90 కోట్లకుపైగా కరోనా కేసులుంటే వారిలో 20.55 లక్షలమందిచనిపోయారు. మరో 6333 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 24.49 కోట్లకుపైగా ఉన్నాయి. మరో 2.07 కోట్లమంది ఇప్పటికీ ఆసుపత్రుల్లోనే కొనసాగుతున్నారు. ఉత్తరఅ మెరికా దేశాల్లో మొత్తం 12.63 కోట్లకుపైగా కరోనా కేసులునమోదుకాగా వారిలో 16.30 లక్షలమందిచనిపోయారు. మరో 6267 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 12.21కోట్లకుపైగా నమోదుకాగామరో 25.60 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాడుతున్నారు. ఆసియా దేశాల్లో మొత్తం కరోనా బాధితులు 21.69 కోట్లకుపైగా నమోదుకాగా వారిలో 15.45 లక్షలమందిచనిపోయారు. మరో 15,612 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 20.07 కోట్లకుపైగా నమోదుకాగా మరో 1.46 కోట్లమంది ఇప్పటికీ వైరస్‌తోపోరాటంచేస్తున్నారు. దక్షిణ అమెరికా దేశాల్లో మొత్తం 6.86 కోట్లకుపైగా బాధితులుంటే వారిలో 13,.54 లక్షలమందిచనిపోయారు. మరో 10,128 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది.

# గుజరాత్‌లో ఇప్పటికీ తెలియని 2124 మంది మహిళల ఆచూకీ

**అహ్మదాబాద్, మే 9:** గుజరాత్‌లో మొత్తం 41,621 మంది మహిళల ఆచూకీ తెలియడంలేదన్న సంచలన వార్తలతో గుజరాత్‌పోలీసుల్లోకలకలం బయలుదేరింది. ఒక అంగ్లపత్రిక వెలువరించిన కథనంపై ప్రభుత్వానికి మద్దతుగా పోలీస్‌శాఖ రక్షణగా నిలుస్తూ ఇప్పటివరకూ 39,497 మంది ఆచూకి గుర్తించామని, వారు తిరిగి వచ్చినట్లు ప్రకటించింది. అయితే 2124 మంది మహిళల ఆచూకీ ఇప్పటికీ మిస్టరీగానే ఉందని, పోలీసులు వారి ఆచూకీని గుర్తించలేనిపరిస్థితి నెలకొందని వెల్లడించింది. రాష్ట్రప్రభుత్వం ఇప్పటికీ 2021, మరియు 2022 సంవత్సరాల మహిళల మిస్సింగ్ డేటాను ప్రకటించలేదు. 2016 నుంచి 2020 మధ్యకాలంలో మొత్తం 41,621 మంది మహిళలు అదృశ్యం అయ్యారని, వారిలో ఇప్పటివరకూ 39,497 మంది ఆచూకిని గుర్తించామని పోలీసులు ప్రకటించారు. వారందరినీ కూడా వారి కుటుంబాలతో కలిపామన్నారు. కుటుంబ కలహాలు, లేవదీసుకుపోవడం, పరీక్షల్లో ఫెయిల్ కావడం వంటి అంశాలతోనే ఎక్కువమంది మహిళల ఆచూకీ లభించడంలేదన్నారు. జాతీయ క్రైమ్‌రికార్డుల బ్యూరో డేటాప్రకారం 2016లో 7105మంది, 2017లో 7712 అలాగే 2018లో 9246, 2019సంవత్సరంలో 9268 మంది మహిళలు అదృశ్యం అయినట్లు ప్రకటించింది.

# ఒక్కరోజులో కరోనా కేసులు 1327, మృతులు 11

## దేశంలో మొత్తం కరోనా బాధితులు 4,49,72,800

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,మే9:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది. గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 1327 కేసులు నమోదయ్యాయి. మృతి 11 మంది. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,49,72,800కి చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది.మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,44,18,351మంది కోలుకోగా 22,742మంది దేశంలోని వివిద ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు.ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,31,707చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.77 శాతంగా ఉంది. దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.18శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,67,595కి చేరగా,80,17,530మంది వరకు కోలుకున్నారు.1,48,538మంది ప్రాణాలు కోల్పోయారు.కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 69,01,014కి చేరింది.



# కెనడా, చైనా మధ్య దౌత్యయుద్ధం

## టొరంటో రాజకీయాల్లో బీజింగ్ జోక్యం !

**బీజింగ్, మే 9:** చైనా, కెనడా మధ్య సంబంధాలు నానాటికీ దిగజారుతున్నాయి. ఇరు దేశాలు దౌత్యయుద్ధానికి దిగుతున్నాయి. తమ దేశానికి చెందిన ఎంపిపై నిఘా పెట్టారనే ఆరోపణలతో చైనా దౌత్యవేత్తను కెనడా బహిష్కరించగా, డ్రాగన్ అందుకు ప్రతీకారం తీర్చుకుంది. షాంఘైలోపని చేస్తున్న కెనడా దౌత్యవేత్తను చైనా బహిష్కరించింది. ఝావోవెయ్ బహిష్కరణను తీవ్రంగా ఖండిస్తున్నట్లు చైనా విదేశాంగ శాఖ ప్రకటించింది. టోరంటో చర్యకు ప్రతిగా షాంఘైలోని కెనడా కాన్సులేట్ జనరల్‌లో రాయబారిగా పని చేస్తున్న జెన్నీఫర్ లిన్ లాలోండేను బహిష్కరించింది. మే 13లోగా తమ దేశాన్ని విడిచి వెళ్లాలని జెన్నీఫర్‌ను చైనా ప్రభుత్వం ఆదేశించింది. చైనా, కెనడా మధ్య సంబంధాలు ఇటీవలి కాలంలో ఎన్నడూ లేనంతగా దిగజారుతున్నాయి. కెనడాలో చైనా ప్రాబల్యం పెరుగుతుండటం పట్ల ఆందోళనలు తలెత్తుతున్నాయి. కెనడాలో 2019,2021ల్లో జరిగిన ఎన్నికల్లో జోక్యం చేసుకునేందుకు చైనా ప్రయత్నించిందనే ఆరోపణల పట్ల జనం ఆగ్రహం వ్యక్తం చేశారు. లాలోండేను బహిష్కరిస్తామని బీజింగ్ ప్రకటించిన కొద్ది గంటలకే విదేశాంగ మంత్రిత్వశాఖ ప్రతినిధి కెనడా ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. కెనడా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే తమ దేశం దృఢంగా, బలవంతంగా ప్రతిస్పందిస్తుందని హెచ్చరించారు. కెనడా మీడియా, కొంతమంది రాజకీయ నాయకులు తప్పుడు సమాచారాన్ని రూపొందించారని ఆరోపించారు. ప్రతిపక్షానికి చెందిన చట్టసభ సభ్యుడు మైకెల్ చోంగ్‌తో పాటు చైనాలోని ఆయన బంధువులను చైనా దౌత్యవేత్త లక్ష్యంగా చేసుకునేందుకు ప్రయత్నాలు చేశారని కెనడియన్ సెక్యూరిటీ ఇంటెలిజెన్స్ సర్వీస్ గుర్తించింది. దీనిపై స్పందించాలని కెనడా ప్రభుత్వంపై ప్రజల నుంచి ఒత్తిడి తీవ్రమైంది. దీంతో ఝావోను కెనడా తమదేశం నుంచి బహిష్కరించింది. ఉయ్ఘర్ ముస్లింల పట్ల చైనా వ్యవహరిస్తోన్న తీరును ఖండిస్తూ చోంగ్ కెనడా పార్లమెంట్‌లో ఓ తీర్మానాన్ని ప్రవేశపెట్టారు. అప్పటి నుంచి ఆయన్ను లక్ష్యంగా చేసుకునే ప్రయత్నాలు జరుగుతున్నాయి. తమ అంతర్గత వ్యవహారాల్లో ఏ విధంగాను విదేశీ జోక్యాన్ని సహించబోమని కెనడా విదేశాంగ మంత్రి మెలనీ జోలే వ్యాఖ్యానించారు. దౌత్యవేత్తలు ఎవరైనా ఇలాంటి ప్రవర్తనను కనబరిస్తే వారిని వెనక్కి పంపిస్తామని హెచ్చరించారు. కాగా కెనడాలో రాజకీయ జోక్యం ఆరోపణలు చైనా మరోసారి ఖండించింది. చైనా, కెనడా సంబంధాలు గత కొన్నేళ్లుగా క్షీణిస్తున్నాయి. 2018లో చైనాకు చెందిన మహిళా వ్యాపారవేత్త మెంగ్ వాంఝౌను కెనడా అరెస్ట్ చేయగా అందుకు ప్రతిగా చైనా ఇద్దరు కెనడీయులను అదుపులోకి తీసుకుంది. మాజీ దౌత్యవేత్త కోవ్రిగ్, వ్యాపారవేత్త అయిన మైఖెల్ స్పావోర్‌ను చైనా తిరిగి వెళ్లడానికి 2021లో అనుమతిచ్చింది. కెనడాలో భారీ సంఖ్యలో చైనా సంతతి ప్రజలు నివసిస్తున్నారు. వీరి సాయంతో తమ రాజకీయాల్లో చైనా జోక్యం చేసుకుంటోందని ఆరోపణలు తలెత్తుతున్నాయి. చైనా జోక్యం పెరుగుతుండటం కెనడా ప్రభుత్వానికి, ప్రధాని జస్టిస్ ట్రూడోకు సంకటంగా మారింది.

# ఒక్క మామిడి పండు ధర రూ.1900 - జపాన్‌లో ప్రకృతి సాగుతో కొత్త మామిడి

**టోక్యో, మే 9:** మామిడి ఉత్పత్తిలో జపాన్‌రైతు కొత్తచరిత్ర సృష్టించాడు. మైనస్ 8 డిగ్రీల ఉష్ణోగ్రత ఉండే వాతావరణంలో మామిడిని పండించి అందరి దృష్టి తనవైపు తిప్పుకోగలిగాడు. హక్కైడో ద్వీపంలోనితోకచి ప్రాంతానికి చెందిన హిరోయుకి నకగావా అనేరైతు 2011నుంచి మామిడిసాగుచేస్తున్నారు. గడ్డకట్టే చలి వాతావరణంలో గ్రీన్‌హౌస్ లోపల 36 డిగ్రీల ఉష్ణోగ్రత ఉండేలా ఏర్పాట్లుచేసి మామిడితోటలు పెంచాడు. అక్కడ పండిన ఒక్కొక్క పండును ప్రస్తుతం 230 డాలర్లకు విక్రయిస్తున్నాడు. అంటే భారత కరెన్సీలో 19వేల రూపాయలు అన్నమాట. సుస్థిర వ్యవసాయంలో ఆతడుచేసిన ప్రయోగం ఒక్కరోజున ప్రపంచంలోనే అత్యంత ఖరీదైన మామిడిని ఉత్పత్తిచేస్తుందని భావించలేదు. ఒక పెట్రోలియం కంపెనీని నడిపిన నకగావా తాను వ్యవసాయం చేస్తానంటే ఎవరూ సీరియస్‌గా తీసుకోలేదు. హక్కైడోలో నేను ప్రకృతిసహజమైన ఉత్పత్తులనే సృష్టించాలని నిర్ణయించినట్లు చెప్పాడు. మియాజాకి దక్షి ప్రిఫెక్చర్‌కు చెందిన మరొక మామిడిరైతు మార్గదర్శకత్వంలో శీతాకాలంలో మామిడి పండించడంకూడా సాధ్యమేనని నిరూపించాడు. నోరావర్క్స్ జపాన్ పేరుతో స్టార్టప్ వ్యవసాయ క్షేత్రాన్ని స్థాపించి తన మామడిబ్రాండ్‌నుహకుగిన్ నో తైయోగా అంటే మంచుసూర్యడు బ్రాండ్‌గా మార్చి పండించాడు. నకగావా సాగురహస్యం మంచు వేడినీటి బుగ్గలు రెండు సహజవనరులను మాత్రమే వినియోగించాడు. శీతాకాలంలో మంచును నిల్వచేసి వేసవిలో తన గ్రీన్‌హౌస్‌లను చల్లబరిచేందుకు ఉపయోగిస్తున్నాడు. దీనివలన లపండ్లు ఆలశ్యంగా పక్వానికి వస్తాయి. గ్రీన్‌హౌస్‌ను వేడిచేయడానికి సహజమైన వేడినీటి బుగ్గలు ఉపయోగిస్తాడు. సీజన్‌లో సుమారు ఐదువేల మామిడి పండ్లనుపండిస్తున్నట్లు తెలిపాడు. 2014లో ఇసేటాన్ డిపార్టుమెంటల్‌స్టోర్‌లో తన మామిడిపండును ప్రదర్శనకు ఉంచితే 400 డాలర్లకు అమ్ముడుపోయిందని, ఒక్క మామిడిపండుకు కళ్లుచెదిరే ధర పతాక శీర్షికలకు ఎక్కి అందరి దృష్టిని ఆకర్షించింది. ఇపుడు నకాగవా క్లయింట్లలో మామిడిపువ్వులకేకులలో పండ్లను ఉపయోగించే ఆసియాస్ బెస్ట్ ఫిమేల్‌చెఫ్ నాట్సుకో షోజి వంటి రెస్టారెంట్‌లు కూడా ఉన్నాయి. విదేశాల్లోకూడా వందలాదికస్టమర్లు ఉన్నారు. హాంకాంగ్‌ల్లోని సిటీసూపర్ వంటి అత్యాధునిక రిటైలర్లకు తన మామిడి పండ్లను ఆయన సరఫరాచేస్తున్నాడు. శీతాకాలంలో వ్యవసాయం వల్ల ఆయన ఊహించని విధంగాప్రనయోజనాలు పొందుతున్నట్లు తెలిపాడు. మామిడి టీకోసం ఒక ప్రముఖ కంపెనీ లుపిసియా తనను సంప్రదించిందని నకగవా చెప్పాడు. శీతాకాలంలో టోకాచిని పండ్ల ఉత్పత్తికేంద్రంగా మార్చేందుకు స్థానిక ఆర్థిక వ్యవస్థకు ప్రోత్సాహాన్ని అందించడానికి అదేపద్ధతిని ఉపయోగించి ఇతర ఉష్ణమండల ఉత్పత్తులనెంచాలని లక్ష్యంగాపెట్టుకున్నాడు. వెచ్చని వాతావరణంలో వృద్ధిచెందడానికిప్రసిద్ధిచెందిన పండ్లను సాగుచేయాలని నిర్ణయించాడు.



# విశ్వనగరంగా ముందుకు దూసుకెళ్తోన్న హైదరాబాద్



**రూ. 985కోట్ల ఖర్చుతో స్ట్రాటజిక్ నాలా అభివృద్ధి కార్యక్రమం**

**అత్యాధునిక వసతులున్న వైకుంఠధామాన్ని**

**ప్రారంభించిన ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి కెటిఆర్**

**అద్భుతమంటూ అధికారులకు ప్రశంసలు**

**హైదరాబాద్ (బేగంపేట), మే 9, ప్రభాతవార్త :** హైదరాబాద్ నగరం విశ్వ నగరంగా మరింత అభివృద్ధి చెందుతున్నదని, ముఖ్యమంత్రి కెసిఆర్ విజన్‌తో భాగ్యనగర అభివృద్ధి మరింతగా కొనసాగుతోందని ఐటీ, పురపాలక శాఖ మంత్రి కల్వకుంట్ల తారాకరామారావు అన్నారు. మంగళ వారం కూకట్‌పల్లి నియోజకవర్గం బేగంపేట డివిజన్ పరిధిలోని ధనియాల గుట్టలో నూతనంగా నిర్మించిన వైకుంఠధామం (శ్మశాన వాటిక)ను మంత్రి కెటిఆర్ చేతుల మీదుగా ప్రారంభించారు. సుందరంగా అత్యాధునిక సౌకర్యాలతో నిర్మించిన వైకుంఠధామంలోని ప్రతి ప్రాంతాన్ని మంత్రి పరిశీలించారు. అనంతరం ఏర్పాటుచేసిన సభలో ఆయన ప్రసంగించారు. హైదరాబాద్ నగరంలో నాలాల అభివృద్ధికి రూ. 985 కోట్లు ఖర్చు చేస్తున్నామని, ప్రతి యేటా వర్షాకాలంలో ప్రజలు ఎలాంటి ఇబ్బందులకు గురికాకుండా ఉండేందుకు ఈ కార్యక్రమాన్ని చేపట్టా మన్నారు. హైదరాబాద్ విశ్వనగరంగా ఎదగాలంటే ఫ్లైఓవర్లు, మెట్రో సౌకర్యాలు, తాగునీటితోపాటు చక్కటి వాతావరణాన్ని అందించే శ్మశాన వాటికలు సైతం అవసరం అని అన్నారు. గతంలో జూబ్లీహిల్స్‌లో మహాప్రస్థానం ఉండేదని, నేడు హైదరాబాద్ నగరంలోని అన్ని నియోజకవర్గాల్లో వైకుంఠధామాల నిర్మా ణాన్ని ప్రారంభించి పూర్తి చేయడం సంతోషంగా ఉందన్నారు. ముఖ్యంగా ఎల్బీనగర్‌లో హిందూ, క్రిస్టియన్, ముస్లిం మతాల కోసం ఒకేచోట ఏర్పాటు చేసామని మంత్రి కెటిఆర్ చెప్పారు.

హైదరాబాద్ నగరంలో వరదముంపు ముప్పు తట్టుకునేలా నాలాల అభివృద్ధికి రూ. 985 కోట్లు ఖర్చు చేస్తున్నామని మంత్రి అన్నారు. అదే విధంగా ఆగస్టు 15నాటికి హైదరాబాద్ నగరంలో మురుగును పూర్తిగా శుద్ధి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామని, అందుకోసం 3800కోట్లను ప్రభుత్వం ఖర్చు చేస్తుందని మంత్రి ప్రకటించారు. మౌలికవసతుల కల్పనలో ప్రభుత్వం చిత్తశుద్ధితో ముందుకు వెళుతున్నదని ఆయన అన్నారు.

అలాగే ప్రముఖ సినీనటుడు రజనీకాంత్ ఈ మధ్యకాలంలో హైదరాబాద్ నగరం సందర్శించి న్యూయార్క్‌లా ఉందని అభిప్రాయం వ్యక్తం చేసారని, అలాగే అమెరికాలో నివసిస్తున్న సినీనటి లయ ఈ మధ్య కాలంలో హైదరాబాద్ నగరాన్ని సందర్శించి లాస్‌ఏంజెల్స్‌లా మారిందన్న కితాబు ఇచ్చారని మంత్రి వెల్లడించారు. పల్లె, పట్టణ ప్రగతిలో తెలంగాణా ప్రభుత్వానికి అవార్డులు గెల్చుకుం టున్నదని, ఇది తమ ప్రభుత్వ పనితీరుకు నిదర్శనం అన్నారు. మంచి నాయకులు, మంచి ప్రభుత్వాన్ని ప్రజలు కాపాడుకోవాలని, కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అభివృద్ధి కోసం అహర్నిశలు తపిస్తుంటాడని, అలాంటి నాయకుడికి ప్రజలు అండగా ఉండి కాపాడు కోవాలని పిలుపు నిచ్చారు.

త్వరలోనే డబుల్‌బెడ్ ఇళ్లను పంపిణీ చేయనున్నామన్నారు. ప్రజారవాణాను మరింతగా మెరుగు పరుస్తున్నా మన్నారు. హైదరాబాద్ నగరాన్ని ఈ స్థాయిలో నిలబెట్టిన ఈ ప్రభు త్వాన్ని మరోసారి ప్రజలు ఆశీర్వదించాలని మంత్రి కెటిఆర్ కోరారు. కార్యక్రమంలో మంత్రి తలసాని, ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, ముఠాగోపాల్, ఎమ్మెల్సీలు నవీన్‌రావు, శంభిపూర్ రాజు, జీహెచ్‌ఎంసీ కమిషనర్ లోకేష్‌కుమార్ బేగంపేట కార్పొరేటర్ మహేశ్వరి, కూకట్‌పల్లి నియోజక వర్గంలోని అన్ని డివిజన్ల కార్పొరేటర్లు పాల్గొన్నారు.



మహేశ్వరం నియోజకవర్గంలో పీపుల్స్ మార్చ్ పాదయాత్ర చేస్తున్న సిఎల్‌పి నేత భట్టి విక్రమార్క తదితరులు

## భూములను దోపిడీ చేస్తున్న కెసిఆర్ సర్కార్‌ను గద్దె దింపుతాం

పీపుల్స్ మార్చ్ పాదయాత్రలో సిఎల్పీ నేత భట్టి విక్రమార్క

**హైదరాబాద్ (సరూర్‌నగర్), మే 9, ప్రభాతవార్త:** గత కాంగ్రెస్ పాలనలో పేదలకు, రైతులకు ఇచ్చిన భూములను దోపిడీ చేస్తున్న బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని గద్దె దింపుతామని సిఎల్‌పి నేత భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. పోరాడి సాధించుకున్న తెలంగాణలో అన్యాయానికి గురవుతున్న ప్రజలకు కాంగ్రెస్ అండగా ఉంటుందని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కోల్పోయిన భూములను, ఇంటి స్థలాలను ప్రజలకు తిరిగి పంపిణీ చేస్తామని ఆయన వెల్లడించారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పీపుల్స్ మార్చ్ పేరిట భట్టి విక్రమార్క చేపట్టిన పాదయాత్ర మహేశ్వరం నియోజకవర్గానికి చేరుకుంది. 54వ రోజు పాదయాత్ర మంగళవారం నియోజకవర్గంలోని జిల్లెలగూడ నుండి ప్రారంభమై మీర్‌పేట్, అల్మాస్‌గూడ, బడంగ్‌పేట్, నాదర్‌గుల్‌ల మీదుగా సాగింది. ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మాట్లాడుతూ హైదరాబాద్ శివారు ప్రాంతాల్లో గత కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో పేదలకు, రైతులకు ఇచ్చిన భూముల వివరాలను నియోజకవర్గాల వారీగా లెక్కలు తీస్తున్నామని తెలిపారు. హైదరాబాద్ చుట్టూ సుమారు 25 లక్షల కోట్ల విలువ చేసే ప్రజల భూములను కెసిఆర్ ప్రభుత్వం బలవంతంగా లాక్కున్నదనీ ఇది అతిపెద్ద కుట్ర అని ఆయన అభివర్ణించారు. మహేశ్వరం నియోజకవర్గంలో ఫార్మాసిటీ కోసం రైతులకు చెందిన 500 ఎకరాల భూమిని బలవంతంగా ప్రభుత్వం స్వాధీనం చేసుకుందనీ మరో 400 ఎకరాలు బఫర్ జోన్‌లో పెట్టి ప్రజలకు అన్యాయం చేసిందని భట్టి ఆరోపించారు. ప్రభుత్వం బలవంతంగా గుంజుకున్న భూముల్లో బాధితులతోనే దున్నిస్తామన్నారు. కార్యక్రమంలో ప్రజా గాయకుడు గద్దర్, రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు చల్లా నర్సింహారెడ్డి, టిపిసిసి ప్రధాన కార్యదర్శి, బడంగ్‌పేట్ మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి, టిపిసిసి కార్యదర్శి యెల్మేటి అమరేందర్‌రెడ్డి, మహేశ్వరం నియోజకవర్గ కాంగ్రెస్ సీనియర్ నాయకుడు దేప భాస్కర్‌రెడ్డి తదితరులతోపాటు పెద్ద సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రాణం తీసిన అతివేగం

ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు దుర్మరణం

**మహబూబ్‌నగర్ ప్రతినిధి, మే 9 ప్రభాతవార్త :** అతి వేగంతో బైక్‌పై వెళుతూ డివైడర్ ఢీకొట్టడంతో ముగ్గురు మృతి చెందిన ఘటన మహబూబ్‌నగర్ జిల్లా భూత్పూర్ మండల కేంద్రంలో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే భూత్పూర్‌కు చెందిన ఆనంద్ (26) తన వ్యక్తిగత పని నిమిత్తం మహబూబ్‌నగర్‌కు వెళ్లాడు. తిరుగు ప్రయాణంలో అమిస్తాపూర్ వద్ద ఉన్న తన సోదరి నాగమణి (26), మేనత్త వెంకటమ్మ అలియాస్ లక్ష్మమ్మ (60)లు భూత్పూర్‌కు బబయలుదేరారు. భూత్పూర్ మున్సిపల్ హైసూనకల్ వద్ద తహసిల్దార్ కార్యాలయం ఎదురుగా యూటర్న్ ఉండగా బైక్ అతివేగంగా రావడంతో అదుపుతప్పి డివైడర్‌కు ఢీకొట్టాడు. ఈ ఘటనలో ముగ్గురు అక్కడికక్కడే మృతి చెందారు. ఆనంద్ తల డివైడర్‌ను ఢీకొట్టడంతో నుజునుజ్జుగా మారింది. ఘటనా స్థలానికి సిఐ రజితారెడ్డి, ఎస్సై భాస్కర్‌రెడ్డిలు చేరుకుని మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం జిల్లా ఆసుపత్రికి తరలించారు. ఈ సందర్భంగా సిఐ రజితారెడ్డి మాట్లాడుతూ అతివేగం వల్లేప్రమాదం జరిగిందని బైక్‌పై ముగ్గురు ప్రయాణించడం కూడా ఇందుకు కారణమని పేర్కొన్నారు. వాహనదారులు నిదానంగా ప్రయాణించాలని సూచించారు.

## ఆయన నోటికి అడ్డూ.. అదుపు లేదు!

**పిసిసి చీఫ్ రేవంత్‌రెడ్డిపై నిప్పులు చెరిగిన మంత్రి తలసాని**

**హైదరాబాద్ (బేగంపేట), మే 9, ప్రభాతవార్త :** తెలంగాణ ప్రభుత్వం నూతనంగా నిర్మించి ప్రారంభించిన సచివాలయంపై విపక్షాలు బిఆర్ఎస్ సర్కారుపై విమర్శనాస్త్రాలు సంధిస్తున్నాయి. మంగళవారం బేగంపేట శ్యాంలాల్ బిల్డింగ్ ధనియాలగుట్టలో రూ 8కోట్ల 54లక్షలతో అత్యా ధునికంగా నిర్మించిన వైకుంఠధామాన్ని మంత్రి కెటిఆర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సభలో మంత్రి తలసాని మాట్లాడుతూ తీవ్రపదజాలంతో ప్రతిపక్షాలపై విరుచుకుపడ్డారు. సెక్రటేరియట్ అనేది ఈ రాష్ట్ర పౌరులందరికీ సంబంధించిన విషయం.. ఈ రాష్ట్రంలోని ప్రజలకు అభివృద్ధి, సంక్షేమం, అందించాలంటే సచివాలయమే కేంద్ర స్థానం. పాత సెక్రటేరియట్ స్థానంలో నూతన భవనాన్ని నిర్మిస్తామంటే ఆరోజు (విపక్షాలు) ఎన్ని గొడవలు చేసారో అందరికీ తెలుసు. కోర్టులను కూడా ఆశ్రయించారు. ఈ రోజు వీరంతా సచివాలయంలోకి మేం కూడా వస్తాం అంటారు. అని నిప్పులు చెరిగారు. ఇది అద్భుతమైన సెక్రటేరియట్ అని, చూస్తే అమెరికాలోని వైట్‌హౌస్ చూడాలి. లేకపోతే తెలంగాణలో మన సచివాలయాన్ని చూడాలి అని తలసాని అభివర్ణించారు. రాజ్యాం గాన్ని తెలంగాణలో అమలు చేస్తున్నామని, సచివాలయానికి కూడా అంబేద్కర్ పేరు పెట్టుకున్నామని తెలిపారు. ఈ క్రమంలో తలసాని టీపీసీసీ చీఫ్ రేవంత్‌పై ఘాటైన పదజాలంతో ఆగ్రహం వ్యక్తం చేసారు. నిన్న ఆమె(ప్రియాంక గాంధీ) వచ్చింది. ఆమె ఒక డిక్లరేషన్ ఇచ్చింది. ఆ పొట్టివాడు డిక్లరేషన్ గురించి మాట్లాడుతాడు. ఆయన నోటికి అడ్డు అదుపు లేదు. ఎమ్మెల్యే, మంత్రి లేదు. అందరి గురించి అవాకులు, చవా కులు మాట్లాడుతాడు అంటూ రేవంత్‌రెడ్డి గురించి పరుషంగా మాట్లాడుతూ తన ఉగ్రరూపాన్ని ప్రదర్శించారు. ఇంకొకరు మతాల మధ్య చిచ్చుపెట్టేలా ప్రవర్తిస్తున్నారు. వీరు మాకు బొట్టు పెట్టుకోవడం నేర్పు తారా? వారు సొంతంగా ఏమైనా ఆలయాలు నిర్మించారా? మతాల మధ్య, కులాల మధ్య చిచ్చుపెట్టి పబ్బం గడుపు కోవాలని చూడటం దారుణమైన చర్య అన్నారు. చేసిన అభివృద్ధి ఏమి లేనపుడే ఇలా రెచ్చగొడుతుంటారని, ప్రజలకు అభివృద్ధి ఎవరూ చేస్తున్నారన్న విషయం ఇప్పటికే పూర్తిగా అర్థమైందని, ప్రజలు అలాంటి పగటి వేషగాళ్లను నమ్మరని తలసాని అన్నారు.

## బతుకుదెరువు కోసం గల్ఫ్ దేశం

పిల్లలను చూడకుండా పదేళ్లుగా అక్కడే ఉద్యోగం

ఇంటికొచ్చిన గంటలోనే కొడుకు మృతితో విషాదం



శివకార్తిక్ (ఫైల్)

**జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త :** ఆర్థిక ఇబ్బందుల వల్ల కుటుంబ పోషణకై చౌట్‌పల్లి మోహన్ గల్ఫ్ వెళ్లి డబ్బు సంపాదించుకొని వద్దామని వెళ్లి పది సంవత్సరాలు అక్కడే ఉండి ఇంటి కొచ్చిన గంటలోనే కొడుకు మృతితో ఆ కుటుంబంలో విషాదఛాయలు నెలకొన్నాయి. తండ్రి తన కొడుకు పుట్టిన రెండేళ్లకే ఉపాధి వెతుక్కుంటూ గల్ఫ్ వెళ్లాడు. పదేళ్ల పాటు అక్కడే ఉండి ఒక్కసారి కూడా ఇంటి ముఖం చూడలేదు. కుటుంబ వ్యవహారాలు,పిల్లల బాగోగులు ఫోన్‌లో మాట్లాడి తెలుసుకునేవాడు చాలాకాలం నిరీక్షణ పూర్తయ్యాక ఎట్టకేలకు ఇంటికి బయటు దేరాడు. కుటుంబ సభ్యులు ఎయిర్‌పోర్టుకు వచ్చి ప్రేమతో ఇంటికి తీసుకెళ్లారు. ఇంటికెళ్లిన తర్వాత తాగడానికి నీరు లేకపోవడంతో నీటి డబ్బా తీసుకొస్తానని బైక్‌పైవెళ్లిన కొడుకు తిరిగిరాని లోకాలకు వెళ్లి పోయాడు. విగత జీవిగా పడి ఉన్న కొడుకుని చూసి తండ్రి కుప్పకూలి పోయాడు. ఈ ఘటన జగిత్యాలలో జరిగింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం జగిత్యాలలోని మహాలక్ష్మినగర్‌కు చెందిన చౌట్‌పల్లి మోహన్, పద్మిని దంపతులకు కుమార్తె హర్ష, కుమారుడు శివకార్తిక్ (12) ఉన్నారు. తండ్రి మోహన్ ఉపాధి నిమిత్తం పదేళ్ల క్రితమే సౌదీ అరేబియా వెళ్లారు. సోమవారం ఆయన గల్ఫ్ నుంచి స్వదేశానికి తిరిగి రావడంతో కుటుంబ సభ్యులు ఎయిర్‌పోర్టుకు వెళ్లి తోడ్కొని వచ్చారు. ఇంట్లో తాగునీరు అయిపోవడంతో తాను తీసుకొస్తానని శివకార్తిక్ ద్విచక్రవాహనంపై వెళ్లాడు.బైపాస్ రహదారిలోని దేవిశ్రీ గార్డెన్ సమీపంలో వాహనం అదుపుతప్పి డివైడర్‌ను ఢీకొన్నాడు .తీవ్రగాయాలవడంతో ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలోనే చనిపోయాడు. పదేళ్ల తర్వాత తన కొడుకును చూసుకున్న ఆ తండ్రి ఆనందం అంతలోనే మాయమైపోయిందని అంతా కంటతడి పెట్టారు.

## కార్పొరేట్‌కు దీటుగా తార్నాక ఆర్టీసి ఆస్పత్రి

● అందుబాటులోకి మరో 25 ఐసియు పడకలు: ఎండి విసి సజ్జనార్



తార్నాక ఆర్టీసి హాస్పిటల్‌లో ఆపరేషన్ థియేటర్లను ప్రారంభిస్తున్న ఎండి విసి సజ్జనార్

**హైదరాబాద్ (తార్నాక), మే 9, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ ఉద్యోగుల ఆరోగ్యానికి సంస్థ పెద్ద పీట వేస్తూ కార్పొరేట్ హాస్పిటల్‌ళ్లకు ధీటుగా ఆసుపత్రిలో సేవలందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని టీఎస్‌ఆర్టీసీ ఎండి వీసి సజ్జనార్ పేర్కొన్నారు. తార్నాక ఆర్టీసీ హాస్పిటల్లో నూతనంగా నిర్మించిన 4సూపర్ స్పెషాలిటీ మాడ్యులర్ ఆపరేషన్ థియేటర్లతో పాటు 15 బెండ్ల మెడికల్, 10 బెడ్ల సర్జికల్ ఐసీయూలను మంగళవారం ఎండీ వీసీ సజ్జనార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆపరేషన్ థియేటర్లలోని వైద్య పరికరాలను పరిశీలించి హాస్పిటల్లో సిబ్బందికి అందుతున్న వైద్య సేవలను డాక్టర్లతో అడిగి తెలుసుకున్నారు.ఈసందర్భంగా ఎండీ సజ్జనార్ మాట్లాడుతూ సిబ్బంది ఆరోగ్య సంక్షేమంపై సంస్థ ప్రత్యేక దృష్టి సారించించడంతో పాటు సంస్థ అభ్యున్నతి దిశగా తీసుకెళ్లడానికి అందరి సహకారంతో ముందుకు వెళ్లుతున్నానని వెల్లడించారు. అత్యాధునిక వైద్య పరిజ్ఞానంతో కూడిన 4సూపర్ స్పెషాలిటీ మాడ్యులర్ ఆపరేషన్ థియేటర్లను ప్రారంభించడం సంతోషంగా ఉందన్నారు. కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ (సీఎస్‌ఆర్)లో మద్ద తుతో 25 ఐసీయూ బెడ్లతో పాటు అవసరమైన పరికరాలను సమకూర్చుకుం టున్నామని చెప్పారు. ఈ ఆసుపత్రిపై గతంలో చాలా ఫిర్యాదులు వచ్చేయని నేడు ఆ పరిస్థితిలేకపోవడం మంచి పరిణామం అన్నారు.

**ఉద్యోగుల ఆరోగ్యం కోసం**

**హెల్త్ వలంటీర్ల వ్యవస్థ: ఎండి సజ్జనార్**

తార్నాక ఆర్టీసీ హాస్పిటల్లో ఉద్యోగుల సౌకర్యం కోసం కొత్తగా వాలంటీర్లను అన్ని డిపోలల్లో ఏర్పాటు చేస్తున్నామని ఎండీ సజ్జనార్ పేర్కొన్నారు. వీరు ఉద్యోగుల ఆరోగ్యకరమైన అలవాట్లపై మాట్లాడుతారని, నిత్యం కౌన్సిలింగ్‌తో పాటు పలు సూచనలు చేస్తారని వెల్లడించారు. డాక్టర్లు సూచించిన సమయానికి అనుగుణంగా మందులు వేసుకునేలా, ఆహారపు అలవాట్లపై వీరు సూచిస్తారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టీఎస్‌ఆర్టీసీ జాయింట్ డైరెక్టర్ డా.సంగ్రామ్ సింగ్ జీ పాటిల్, సీపీఎం ఎస్.కృష్ణకాంత్, సీసీవోఎస్ విజయభాస్కర్, సీసీఈ రాంప్రసాద్, తార్నాక హాస్పిటల్లో ఓఎస్డీ సైదిరెడ్డి, ఆసుపత్రి సూపరెండెంట్ డా. శైలజామూర్తి, ఆసుపత్రి అడ్మినిస్ట్రేటర్ డా. శ్రీనివాస్‌తో పాటు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.



వివరాలు వెల్లడిస్తున్న పోలీసు అధికారులు

## మాదకద్రవ్యాలు విక్రయిస్తున్న వ్యక్తి అరెస్టు

గ్రా. 41 ఎండిఎంఎ, ద్విచక్రవాహనం స్వాధీనం

**మేడ్చల్ మే 9, ప్రభాతవార్త:** అత్యంత ప్రమాదకరమైన నిషేధిత మాదకద్రవ్యాలను దొంగ చాటుగా విక్రయిస్తున్న వ్యక్తిని మేడ్చల్ పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు.మేడ్చల్ ఏసిపి వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించారు వివరాల ప్రకారం ...ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం పశ్చిమగోదారి జిల్లా తాడేపల్లి గూడెంకి చెందిన పోతిరెడ్డి మెహర్ బాబా (30) గత కొంతకాలంగా నగరంలోని బేగంపేట్ కుందన్ బాగ్‌లో గల వరద అపార్ట్‌మెంట్‌లో నివాసం ఉంటున్నాడు. కాగా విలాసవంతంగా బతకాలనీ ఉద్దేశంతో అత్యంత ప్రమాదకరమైన ఎండిఏ డ్రగ్ మాదకద్రవ్యాన్ని విక్రయించేందుకు గాను ఢీల్లీకి చెందిన జిన్ని అనే వ్యక్తితో పరిచయం ఏర్పరచుకొని గత రెండు సంవత్సరాలుగా నగరంలో ఈ డ్రగ్ విక్రయిస్తున్నాడు.కాగా గత కొంతకాలంగా తప్పించుకుని తీరుగుతున్న ఇతను మేడ్చల్ పోలీసులకు పట్టుబడ్డాడు..మేడనచల్ ఎస్ఓటీ పోలీసుల అత్యంత విశ్వసనీయ సమాచారం ప్రకారం మేడ్చల్ మున్సిపాలిటీ పరిధిలోని కిష్టపూర్ గ్రామంలో గల సోషల్ వెల్ఫేర్ గురుకుల విద్యాలయం పక్కన 8వ తేది సుమారు 6గంటల సమయంలో మెహర్ బాబా మాదకద్రవ్యాలు విక్రయిస్తుండగా అత్యంత విశ్వసనీయ సమాచారం మేరకు కాపు కాసి పట్టుకున్నారు.కాగా అతని వద్ద నుండి 41 గ్రాముల ఎండిఎంఎతో పాటు రెండు సెల్‌ఫోన్లు ఒక ద్విచక్ర వాహనాన్ని స్వాధీనం చేసుకున్నారు.దీని విలువ రూ. 3లక్షల 40వేలు ఉంటుందని పేర్కొన్నారు.అత్యంత చాకచక్యంతో పట్టుకున్న ఎస్ఓటి పోలీసులుతోపాటు మేడ్చల్ పోలీసులను అభినందించిన ఎసిపి వారికి నగదు రివార్డులను ప్రకటించారు.

## మహిళా రెజ్లర్లపై బిజెపి ఎంపి లైంగిక వేధింపులు దేశానికే అవమానం




ప్రదర్శనలో పాల్గొన్న సిపిఐ నేతలు అజీజ్ పాషా, సాంబశివరావు, వెంకట్‌రెడ్డి తదితరులు

**హైదరాబాద్ (సైఫాబాద్), మే 9, ప్రభాతవార్త:** ఒలింపిక్, కామన్వెల్త్ పోటీలలో పతకాలను సాధించి భారతదేశానికి కీర్తి ప్రతిష్టలు తీసుకువచ్చిన మహిళా రెజ్లర్లపై బిజెపి ఎంపి బ్రిజ్‌భూషన్‌శరన్‌సింగ్ లైంగిక వేదింపులకు పాల్పడటం దేశానికి అవమానకరమని సిపిఐ జాతీయ కార్యదర్శి సయ్యద్ అజీజ్‌పాషా, రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు, జాతీయ కార్యవర్గ సభ్యుడు చాడా వెంకట్‌రెడ్డి అగ్రహాం వ్యక్తం చేశారు. బ్రిజ్‌భూషన్ వంటి నిందితులను కాపాడుతూ న్యాయకోసం పోరాడుతున్న మహిళా క్రీడాకారులను అవమానపరుస్తూ బిజెపి దేశ పరువు ప్రతిష్టలను దిగదార్చుతున్నదని వారు ధ్వజమెత్తారు. గత కొన్ని రోజులుగా ఢిల్లీలోని జంతర్ మంతర్‌వద్ద తమకు న్యాయం చేయాలని నిరసన వ్యక్తం చేస్తున్న రెజ్లర్లులకు సంఘీభావంగా సిపిఐ తెలంగాణ రాష్ట్ర సమితి హిమాయత్‌నగర్‌లోని మఖ్దూం భవన్ నుంచి హిమాయత్‌నగర్‌లోని వైజంక్షన్ వరకు మంగళవారం ప్రదర్శన నిర్వహించింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తక్షణమే బ్రిజ్‌భూషన్‌ను అరెస్టు చేయాలని, మహిళా రెజ్లర్లుకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. మైనర్‌తోసహా 7గురు రెజ్లర్లుపై లైంగిక వేధింపులకు పాల్పడిన శరణ్‌సింగ్ విషయంలో బిజెపి కేంద్ర నాయకత్వం ఎందుకు మౌనంగా ఉంటుందని వారు ప్రశ్నించారు. రెజ్లర్లుకు న్యాయం జరిగేంతవరకు సిపిఐ దేశవ్యాప్తంగా నిరసనలు కొనసాగిస్తుందని హెచ్చరించారు. ఈ ప్రదర్శనలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వి.ఎస్.బోస్, టి.శ్రీనివాస్‌రావు, శంకర్, ఎన్.బాలమల్లేష్, ఇటి నరసింహా , పశ్య పద్మ, ఎఐటియుసి రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎస్.బాల్‌రాజ్, ఎం.డి.యూసఫ్, బి.హేమంత్‌రావు, ఎస్.ఛాయాదేవి తదితరులు పాల్గొన్నారు.

## గెలుపు కోసం కాంగ్రెస్ వ్యూహం

రాష్ట్రమంతా విలేజ్ కమిటీల ఏర్పాటు

కాంగ్రెస్ వర్సెస్ బిఆర్ఎస్

**హైదరాబాద్, మే 9, ప్రభాతవార్త:** తెలంగాణలో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేసే దిశగా పార్టీ దృష్టి సారించింది. అందులో భాగంగానే విలేజ్ కమిటీలపై దృష్టి సారించింది. ఇక రానున్న రోజుల్లో కాంగ్రెస్ త్రిముఖ పోటీ పడే అవకాశం కనిపిస్తుంది. బిఆర్ఎస్, బిజెపి, కాంగ్రెస్ పార్టీల మద్య పోటీ నెలకొందని చెప్పొచ్చు. అందులో భాగంగానే గ్రామీణ ఎన్నికల బృందాలపై దృష్టిసారించింది. ప్రతి మండలంలో కనీసం 25 మంది సభ్యులతో ఎన్నికల బృందాన్ని ఏర్పాటు చేస్తుంది. ఇందులో 40 శాతం మంది మహిళలు, ఎస్సీలు, ఎస్టీలు, బిసిలతో పాటు 50 సంవత్సరాలలోపు వారు ఉంటారు. ఈ నెలాఖరులోగా రూరల్ ఎన్నికల టీమ్‌లు అన్ని అందుబాటులోకి రానున్నాయి. ముందస్తు ప్రచారశిక్షణ తరగతుల అనంతరం ఆ బృందం గ్రామాల్లో ప్రచారం చేయ నున్నారు. తెలంగాణలో ఉన్న 119 నియోజకవర్గాలోని 600 మండలాలలో 13 వేలకు గ్రామపంచాయతీలు ఉన్నాయి.

ఇంటర్‌లో ఫెయిల్ అవుతానని..

## ఆత్మహత్య చేసుకున్న విద్యార్థి ఉత్తీర్ణత



కృష్ణ (ఫైల్)

**కేసముద్రం, మే 9, ప్రభాతవార్త:** ఇంటర్ పరీక్షల్లో ఫెయిల్ అవుతానేమోనన్న భయంతో ఆత్మహత్య చేసుకున్న విద్యార్థి తీరా ఫలితాలు వచ్చిన తర్వాత ఏ గ్రేడ్‌లో ఉత్తీర్ణత సాధించిన సంఘటన మహబూబాబాద్ జిల్లా కేసముద్రం మండలంలో చోటు చేసుకుంది. అప్పటికే కొడుకును పోగొట్టుకొని పుట్టెడు దుఃఖంతో ఉన్న ఆ తల్లిదండ్రులు తమ వాడు ఏ గ్రేడ్‌లో ఉత్తీర్ణుడయ్యాడని తెలిసి గుండెలవిసేలా రోదిస్తు న్నారు. కేసముద్రం మండలంలో పీక్లాతండా శివారు బోడగుట్టతండా ఈ విశాదానికి వేదికగా నిలిచింది. తండాకు చెందిన గుగులోతు లచ్చు, జో ్యతిలకు ఒక కుమార్తె ఇద్దరు కుమారులు ఉన్నారు. అందులో పెద్దవాడైన గుగులోతు కృష్ణ (19) ఇటీవల ఏటూరునాగారం గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాలలో ఇంటర్మీడియట్ పూర్తి చేసి వార్షిక పరీక్షలకు హాజరయ్యాడు. మొదటి నుండి డాక్టర్ కావాలని కలలు కంటూ శ్రద్ధగా చదివి ఇంటర్మీడియట్ బైపీసి పూర్తి చేసాడు. డాక్టర్ కావాలనుకున్న తన కోరికను కూడా ఇంట్లోని తన గదిలో నినాదాల రూపంలో రాసుకున్నాడు. పరీక్షలు రాసి ఇంటికొచ్చిన కృష్ణ ఒకరోజు తల్లిదండ్రులు ఇంట్లోలేని సమయంలో ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. ఇంటర్ పరీక్షలు తాను సరిగా రాయలేకపోయానని, డాక్టర్ కావాలనుకున్న కోరిక తీరని పరిస్థితి ఉందని అందుకే ఆత్మహత్యకు పాల్పడుతున్నట్లు ఉరివేసుకునే ముందు కృష్ణ వదిలిన సూసైడ్ నోట్‌లో పేర్కొనడంతో అప్పుడు దీనిపై పోలీసు కేసు కూడా నమోదైంది. కాగా మంగళవారం వెలువడిన ఇంటర్ ఫలితాల్లో కృష్ణ 1000మార్కులకు 892 మార్కులు సాధించి ఏ గ్రేడ్‌లో ఉత్తీర్ణుడయ్యాడు.

## పార్లమెంట్‌లో బిసి బిల్లు పెట్టేలా చర్యలు తీసుకోండి

జాతీయ బిసి కమిషన్ చైర్మన్‌కు ఎంపి ఆర్.కృష్ణయ్య వినతి

**హైదరాబాద్ మే 9, ప్రభాతవార్త:** దేశంలోని 56శాతం గల బిసిల జనాభా అభివృద్ధికి కేంద్రంలో బిసిలకు ప్రత్యేక మంత్రిత్వశాఖ ఏర్పాటు చేయాలని అలాగే కేంద్రబడ్జెట్‌లో రెండులక్షకోట్లు, పార్లమెంట్‌లో బిసిబిల్లుపెట్టి చట్టసభల్లో 50శాతం రిజర్వేషన్లు పెట్టేవిధంగా చర్యలు తీసుకోవాలని జాతీయ బిసి కమిషన్ చైర్మన్ హంసరాజ్ గంగారామ్‌ను ఎంపి.ఆర్.కృష్ణయ్య



జాతీయ బిసి కమిషన్ చైర్మన్ హంసరాజ్ గంగారామ్‌కు వినతిపత్రం ఇస్తున్న ఎంపి ఆర్.కృష్ణయ్య తదితరులు

కోరారు. ఈమేరకు హైదరాబాద్ పర్యటనలో ఉన్న చైర్మన్‌ను మంగళవారం తన బృందంతో మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా కృష్ణయ్య మాట్లాడుతూ గత 75ఏళ్లుగా దేశ జనాభాలో సగభాగం ఉన్న బిసిలకు విద్యా,ఉద్యోగ, ఆర్థిక , రాజకీయ ,సామాజిక రంగాల్లో అన్యాయం చేస్తున్నారన్నారు. ఇది ప్రజాస్వామ్య దేశం కనుక అన్నికులాల వారికి వారివారి జనాభా ప్రకారం వాటా దక్కాలన్నారు. కానీ మనదేశంలో బిసిలకులాలకు ఏరంగంలో కూడా వాటా దక్కలేదన్నారు. అందుకే రాజ్యాంగబద్ధమైన జాతీయ బిసి కమిషన్ జోక్యం చేసుకుని బిసిలకు అన్నిరంగాల్లో వాటా దక్కేలా చూడాలని కోరినట్లు తెలిపారు. చైర్మన్ కలిసిన జాతీయ కన్వీనర్ గుజ్జకృష్ణ, నీల వెంకటేష్,నందగోపాల్, వేముల రామకృష్ణ, సుధాకర్, జోషి రాఘవ,నీఃల్, వంశీ తదితరులు పాల్గొన్నారు.

## ఓఆర్ఆర్ పచ్చదనానికి ముగ్గురు ఐఎఫ్ఎస్‌ల బృందం

**డ్రిప్ సిస్టమ్, పూలమొక్కలపై అధ్యయనం**

**పచ్చదనం ప్రత్యేకతలను వివరించిన డైరెక్టర్ ప్రభాకర్**

**హైదరాబాద్, మే 9, ప్రభాతవార్త:** ఔటర్‌రింగ్ రోడ్డు పచ్చదనాన్ని చూసి ఇండియన్ ఫారెస్టు సర్వీస్ అధికారులు ఫిదా అయిపోయారు. దేశంలో ఎక్కడా లేదనివిధంగా ఏకంగా 160 కిలోమీటర్ల మేరకు పచ్చదనం నిర్వహణ కోసం నిరంతరంగా పనిచేసే ఓఆర్ఆర్ డ్రిప్ సిస్టం స్కోడా సెంటర్ పనితీరును ఐఎఫ్ఎస్ అధికారుల బృందం అధ్యయనం చేసింది. 1989 నుంచి 2014 బ్యాచ్‌లకు చెందిన తొమ్మిది రాష్ట్రాల నుంచి 16 మంది ఐఎఫ్ఎస్ అధికారుల బృందం 'ఎన్విరాన్‌మెంటల్ ఇంపాక్ట్ అసెస్ మెంట్ : నీడ్ అండ్ మెథడ్స్ ఫర్ అసెస్‌మెంట్' అనే అంశంపై కంపల్సరీ ట్రైనింగ్ కోర్సులో భాగంగా మంగళవారం ఓఆర్ఆర్ గ్రీనరిని ఆద్యంతరం సందర్శించారు. వీరిలో 1989 బ్యాచ్‌కు చెందిన సీనియర్ పిసిసిఎఫ్ ఓంప్రకాష్ సింగ్ ఉన్నారు. ఓఆర్ఆర్ నిర్వహణలో తీసుకుంటున్న ప్రత్యేక శ్రద్ధపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా హెచ్ఎండిఎ అర్బన్ ఫారెస్టు డైరెక్టర్ డా.బి.ప్రభాకర్ ఓఆర్ఆర్ గ్రీనరి నిర్వహణలో తీసుకుంటున్న మెలకువలను వివరించారు. వరల్డ్ గ్రీన్ అవార్డు అందుతున్న తరువాత తమ బాధ్యత ఎంతో పెరిగిందన్నారు. మున్సిపల్ శాఖ మంత్రి కెటిఆర్ మార్గదర్శకంతో, మెట్రోపాలిటన్ కమిషనర్ అరవిందకుమార్ పర్యవేక్షణలో అనతి కాలంలోనే ఔటర్ రింగ్ రోడ్డు గ్రీనరి నిర్వహణ కోసం ప్రత్యేకంగా డ్రిప్ సిస్టం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.

ప్రమాదాలు చోటు చేసుకోకుండా ఉండేందుకు ఓఆర్ఆర్ మొత్తం సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు జరిగాయని ప్రభాకర్ వారికి వివరించారు. ఓఆర్ఆర్ క్షేత్రస్థాయి పర్యటన తదుపరి నానక్‌రాం గూడలోని ఓఆర్ఆర్ డ్రిప్ ఆటోమేషన్ సెంటర్ పనితీరును ఐఎఫ్ఎస్ అధికారుల బృందం అధ్యయనం చేసింది, ఓఆర్ఆర్ మీద వివిధ రకాల ఫ్లవరింగ్ ప్లాంట్లు చూసి అధికారులు ముగ్ధులయ్యారు. యేడాది పొడవుగా ఔటర్ రింగ్‌రోడ్డుపై పూల మొక్కలు కనువిందు చేస్తాయని ప్రభాకర్ వారికి వివరించారు. ఔటర్ రింగ్ రోడ్డు వెంట సర్వీస్ రోడ్డులో ఉన్న సోలార్ సైకిల్ ట్రాక్ పనులను కూడా ఐఎఫ్ఎస్ అధికారుల బృందం పరిశీలించింది. ఆ తరువాత వారు హెచ్ఎండిఎ దుండిగల్ నర్సరీని పరిశీలించారు.

తెలంగాణ ఇంటర్-2023 ఫలితాల్లో

## నారాయణ విజయవిహారం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, మే 9:** తెలంగాణ రాష్ట్ర ఇంటర్-2023 ఫలితాల్లో నారాయణ విద్యార్థులు సత్తా చాటారు. జూనియర్ ఇంటర్ ఎంపీసీ విభాగంలో 470 మార్కులకు రాష్ట్ర స్థాయి అత్యుత్తమ మార్కులు 468 మార్కులు 7గురు విద్యార్థులు సాధించగా, అందులో ముగ్గురు నారాయణ విద్యార్థులే కావటం గమనార్హం. అలాగే 467 మార్కులు 96 మంది, 466 మార్కులు 269 మంది, 465 మార్కులు 439 మంది విద్యార్థులు సాధించారు. జూనియర్ ఇంటర్ బైపిసి విభాగంలో 440 మార్కులకు గాను 437 అత్యుత్తమ మార్కులతో పాటు 436 మార్కులు 10 మంది, 435 మార్కులు 13 మంది కైవసం చేసుకున్నారు. అలాగే సీనియర్ ఎంపీసీ విభాగంలో 1000 మార్కులకు గాను 993 మార్కులతో ఇద్దరు విద్యార్థులు టాప్ మార్కు సాధించగా, 992 మార్కులు సాధించిన వారు 9 మంది,991 మార్కులు సాధించిన వారు 17 మంది,సీనియర్ ఇంటర్ బైపిసి విభాగంలో1000 మార్కులకుగాను 991 మార్కులు ఒకరు సాధించగా, 990 మార్కులు ఆపైన సాధించిన వారు ఇద్దరు 989 మార్కులు ఆపైన సాధించిన వారు ఆరుగురు సాధించారని నారాయణ విద్యా సంస్థల డైరెక్టర్స్ డాక్టర్ పి.సింధూర నారాయణ, పి.శరణి నారాయణ పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆరంభం నుంచి ఇంటిగ్రేటెడ్ ప్రోగ్రామ్‌ను పటిష్టమైన మైక్రోషెడ్యూల్స్‌గా రూపొందించి కాన్సెప్ట్యువల్ ఓరియంటేషన్‌లో విద్యాబోధన చేయటం వల్లనే తమ విద్యార్థులు ఇంతటి అద్భుత ఫలితాలను సాధించగలిగామని తెలిపారు. తద్వారా తెలంగాణలోని నారాయణ విద్యా సంస్థల్లో జూనియర్,సీనియర్ ఇంటర్‌లలో అత్యధిక పాస్ పర్సంటేజ్ సాధించటం జరిగిందని చెప్పారు. సబ్జెక్టుల వారీగా విశ్లేషణాత్మక ధోరణిలో విద్యార్థుల మేధో సంపత్తిని పెంపొందించే విధంగా పాఠ్యాంశ బోధన చేయటం అనేది నారాయణ ప్రత్యేకంగా చెప్పారు. 44 సంవత్సరాల ఈ మహాప్రస్థానానికి కొనసాగింపుగా,నేటి ఈ ఇంటర్‌లో సాధించిన అత్యద్భుత మార్కులే రేపటి జెఈఈ మెయిన్,అడ్వాన్స్‌డ్,నీట్ ఫలితాలకు ఆరంభమని, ఆ ప్రవేశ పరీక్షలన్నింటిలోనూ తమ విద్యార్థులే అత్యుద్భుత ర్యాంకులు సాధిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఇంతటి ఘన విజయాన్ని సాధించిన తమ విద్యార్థులకు,తల్లిదండ్రులకు,అధ్యాపక బృందానికి నారాయణ విద్యా సంస్థల తరఫున అభినందనలు తెలియజేశారు.

## గొర్రెలు, మేకల దొంగల ముఠా అరెస్టు

### 48 గొర్రెలు, రూ.2.50లక్షల నగదు స్వాధీనం

**ఇబ్రహీంపట్నం, మే 9, ప్రభాతవార్త:** తాగుడుకు బానిసై ఈజీ మని కోసం గొర్రెలు,మేకలు దొంగతనానికి పాల్పడుతున్న ముఠాను పోలీసులు అరెస్టు చేశారు.ఈ ఘటన ఆదిభట్ల పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది.ఈ సందర్భంగా సోమవారం పోలీస్ స్టేషన్ పరిధిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సిఐ రవికుమార్ కథనం ప్రకారం.. వండర్‌లా సమీపంలో టాటాఇండికా కారులో అనుమానాస్పదంగా ఉన్న వ్యక్తులను ప్రశ్నించగా పొంతన లేని సమాదానం చెప్పారు.వారిని విచారించగా వరుస దొంగతనాలకు పాల్పడుతున్నట్లు చెప్పారు.షేక్ ఇక్బాల్(26),షేక్ జాఫర్(26)సయ్యద్ అహ్మద్(33),మహ్మద్ గౌస్(23),షేక్ అమీర్ (20) వీరందరు ముఠాగా ఏర్పడి దొంగతనాలకు పాల్పడుతున్నట్లు చెప్పారు. మేకలు,గొర్రెలు దొంగతనాలకు పాల్పడుతున్న వ్యక్తులను చాకచక్యంగా పట్టు కొని నగదు,మేకలు,గొర్రెలను రికవరి చేసినందుకు గాను ఎస్ఐ సురేష్,హెడ్ కానిస్టేబుల్ గిరి,కానిస్టేబుల్ ప్రసాద్,శివచంద్ర,ఉపేందర్‌రెడ్డి,వెంకన్నలకు రివార్డులను అందజేశారు.వారి సేవలను గుర్తించి అభినదించారు.

## ఇదేనా కిసాన్ సర్కార్ అంటే?

### నేడు రాష్ట్రవ్యాప్తంగా ఐకెపి కేంద్రాల వద్ద వైఎస్సార్‌టిపి ధర్నాలు

**హైదరాబాద్ మే 9, ప్రభాతవార్త:** రాష్ట్రంలో తడిసిన వడ్లు కొనాలని, కోతలు పెట్టవద్దని రైతులు కాళ్ల వేళ్ల పడుతున్నారని, అయినా నీ గుండె కరగడం లేదా? కెసిఆర్ దొరా అంటూ వైఎస్సార్ తెలంగాణ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల ప్రశ్నించారు. ఇదేనా కిసాన్ సర్కార్ అంటూ ప్రశ్నించారు. ఎండనకా, వాననక, రైతులు కొనుగోలు సెంటర్‌లలో పడిగాపులు కాస్తున్నారు. గడీల్లో దర్జాగా బతకడమా? పెద్ద రైతును అని చెప్పుకునే స్వయం ప్రకటిత మేధావికి అన్నారు. రైతుల బాధలు నెత్తికెక్కడం లేదా అంటూ ప్రశ్నించారు. ఇంతైనా చలించని నికృష్టపాలనకు నిరసనగా ప్రతి గింజా కొనుగోలు చేయాలని డిమాండ్ చేస్తూ బుధవారం వైఎస్సార్ తెలంగాణ పార్టీ ఆధ్వర్యంలో ఐకెపి కేంద్రాల వద్ద ధర్నాలు చేస్తుందన్నారు.

## రాష్ట్రంలో కరోనా తాజా కేసులు - 29

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, మే 9:** రాష్ట్రంలో కరోనా పాజిటీవ్ కేసులు మెల్లిగా పెరుగుతున్నాయి.మంగళవారం సాయంత్రం వరకు ఒక్క రోజులో 29 పాజిటీవ్ కేసులు నమోదైనట్లు వైద్య ఆరోగ్యశాఖ తెలిపింది.ఇప్పటివరకు రాష్ట్రంలో 8,43,940పాజిటీవ్ కేసులు నమోదయ్యాయి. గడిచిన 24 గంటలో కరోనా వల్ల మృతి చెందినట్లుగా నమోదు కాలేదు.రాష్ట్రంలో ఇప్పటివరకు మృతి చెందిన వారి సంఖ్య 4111 వరకు చేరింది.ఒక్క రోజులో 4640 మందికి కరోనా పరీక్షలు నిర్వహించారు.ఇప్పటి వరకు రాష్ట్రంలో 3,88,41,312మందికి కరోనా పరీక్షలు నిర్వహించారు.ఇప్పటి వరకు కరోనా నుంచి 8,39,617 మంది కోలుకోగా (99.49శాతం) మంగళవారం 44 మంది కోలుకున్నారు. మొత్తం యాక్టీవ్ కేసుల సంఖ్య 212కు చేరింది. మంగళవారం జిహెచ్ఎంసి పరిధిలో 20 పాజిటీవ్ కేసులు నమోదు అయ్యాయి.

# నా కూతురు భూములను ఎక్కడా కబ్జా చేయలేదు

### ● కావాలనే బదనాం చేస్తున్నారు: ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి

**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :** తన కుమార్తె భూములను ఎక్కడా కూడా కబ్జా చేయలేదని, తనపేరిటనే ఉందని, కేవలం అగ్రిమెంట్ మార్చుకున్నారని ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి అన్నారు. మంగళవారం జనగామ జిల్లాకేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే తీవ్ర బావోద్వేగానికి గురయ్యారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ చేర్యాల భూమి విషయంలో కావాలనే తనను బదనాం చేస్తున్నారన్నారు. హైదరాబాద్ ఉప్పల్ పీఎస్‌లో కూతురు తనపై ఫిర్యాదు చేసిన మాట వాస్తవమేనని, హబ్సిగూడలోని స్వాగత్ గ్రాండ్ భవనం తన కూతురుపేరిటనే ఉందని, కిన్నెర గ్రాండ్ అని పేరు మారడంతో లీజు అగ్రిమెంట్ మాత్రమే మార్చుకోవడం జరిగిందన్నారు. ఎన్నికలు దగ్గరపడుతుండడంతో రాజకీయ ప్రత్యర్థులు తన కుమార్తెను అడ్డంపెట్టుకుని ఈ విధంగా ఇబ్బందులకు గురిచేస్తున్నారని అన్నారు. చేర్యాలలో 1402 సర్వే నంబర్ పరిధిలో తన కుమార్తె పేరిట 12వందల గజాల స్థలం ఉందని దీనిపై కొంతమంది రాజకీయంచేసి కోర్టు, లోక్ అదాలత్‌లో ఫిర్యాదు చేశారని తెలిపారు. ప్రభుత్వం, ఇరిగేషన్ శాఖ సైతం ఇక్కడ ఎటువంటి కబ్జాలేదని అధికారిక ప్రకటన చేసిన సంగతి అందరికి తెలిసిందేనన్నారు. గతంలో ఎన్నికల సమయంలో కూడా తనపై అనేక కుట్రలు జరిగాయని, అయినా సీఎం కేసీఆర్ టికెట్ ఇచ్చి ఆశీర్వదించగా ప్రజలు భారీ మెజార్టీతో అక్కున చేర్చు కున్నారన్నారు. కుటుంబంలోని జరిగే విషయాలను ఇలా చేయడం వారి విజ్ఞతకే వదిలేస్తున్నానన్నారు.



### తండ్రి ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డిపై కేసుపెట్టిన కుమార్తె

**హైదరాబాద్ (తార్నాక), మే 9, ప్రభాతవార్త:** వివాదాలకు కేరాఫ్ అడ్రస్‌గా మారిన బీఆర్ఎస్ పార్టీ జనగామ నియోజకవర్గం ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డిపై ఆయన కూతురు తుల్జా భవానిరెడ్డి ఉప్పల్ పోలీస్ స్టేషన్‌లో ఫోర్జరీ కేసు పెట్టారు. తన స్థలాన్ని తండ్రి కాజేశారని ఫిర్యాదు చేశారు. హబ్సిగూడలోని 159 గజాల కమర్షియల్ బిల్డింగ్ విషయంలో ఆమె ఫిర్యాదు చేశారు. నాచారం హబ్సిగూడ కినారా గ్రాండ్ హోటల్‌కు తన తండ్రి ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి అక్రమంగా అగ్రిమెంట్ చేసి తన సంతకాన్ని ఫోర్జరీ చేశారని ఫిర్యాదు చేశారు. దీంతో ముత్తిరెడ్డిపై పోలీసులు కేసు నమోదు చేశారు. ఫిబ్రవరిలో ఫిర్యాదు చేసినా ఉప్పల్ పోలీసులు ఎలాంటి చర్యలు తీసుకోలేదని ఆమె ఆరోపించారు.

## ముంబయి ఇండియన్స్ బ్యాటింగ్‌కు ఆర్సీబి గడబిడ

### ఆరు వికెట్ల తేడాతో ఆర్సీబి ఓటమి

**ముంబయి, మే 9:** ఐపిఎల్ 2023సీజన్‌లో 54వ మ్యాచ్ ఫ్యాన్స్‌కు ఆసక్తికరంగా మారింది. రాయల్‌ఛాలెంజర్స్ బెంగళూరు, ముంబయి ఇండియన్స్ జట్లమధ్య వాంఖడేలో జరిగిన మ్యాచ్‌లో ముంబయి ఆరువికెట్ల తేడాతో 20 బంతులు మిగిలి ఉండగానే విజయం సాధించింది. ఆర్సీబీ బౌలర్ల వైఫల్యం కొట్టొచ్చినట్లు కనిపించడంతో ముంబయి ఇండియన్స్ ఛాన్స్‌తీసుకుని నెగ్గింది. తొలుత బ్యాటింగ్‌చేపట్టిన ఆర్సీబీ ఆరువికెట్ల నష్టానికి 199 పరుగులుచేసి ముంబయికి 200 పరుగుల లక్ష్యం విధించింది. కట్టుదిట్టంగా ఆడి పరుగులు బ్రేక్‌చేసిన ముంబయి ఇండియన్స్ 21 బాల్స్ ఉండగానే నాలుగు వికెట్ల నష్టానికి 200 పరుగులుచేసి విక్టరీ నమోదుచేసింది. తొలుత బ్యాటింగ్ 199కే పరిమితం అయిన ఆర్సీబీ ముంబయి ఇన్నింగ్స్‌లో తమ బౌలింగ్ పేలవంగా చేసారు. భారీ టార్గెట్‌నుప్రత్యర్థి ముందుంచినా బౌలర్ల పేలవ ప్రదర్శన ఆర్సీబీకి ఓటమి ఖాయంచేసింది. సూర్యకుమార్ యాదవ్ 35 బంతుల్లో 83 పరుగులుచేసి రాణించాడు. ఆరుసిక్స్‌లు, ఏడుఫోర్లు తనఖాతాలో వేసుకున్నాడు. నెహాల్ వధేరా 33 బంతుల్లో 52పరుగులుచేసి నాటౌట్‌గా నిలిచాడు. నాలుగుఫోర్లు రెండు సిక్స్‌లతో కలిపి అర్థసెంచరీతో మెరిసాడు. సిక్సర్‌తో వధేరా మ్యాచ్‌ను ముగించి విక్టరీనమోదుచేసాడు. భారీ లక్ష్యంతో బ్యాటింగ్‌కు దిగిన ముంబయి ఇండియన్స్‌కు ఇషాన్‌కిషన్ 21 బంతుల్లో 4 ఫోర్లు, నాలుగు సిక్సర్లతో 42 పరుగులుచేసి బోణీచేసాడు. మరో ఎండ్‌లో ఉన్న రోహిత్‌వర్మ ఏడు పరుగేచేసి మరోసారి నిరాశపరిచాడు. ఇషాన్‌కిషన్‌క్రీజులో ఉన్నంతవరకూ రోహిత్ ప్రేక్షకపాత్రపోషించాడు. అయితే బౌలింగ్‌కు వచ్చిన హసరంగ ఒకేఓవర్‌లో ఇద్దరినీ ఔట్‌చేసి ఆర్సీబీకి బ్రేక్‌ఇచ్చాడు. అయితేక్రీజులోనికి వచ్చిన వధేరా సూర్యకుమార్‌యాదవ్ ఆర్సీబీ ఆశలపై నీళ్లుచల్లారు. వీరిద్దరూ వాంఖడేలో సిక్సర్ల వర్షంకురిపించారు. మూడో వికెట్‌కు ఏకంగా 140 పరుగుల భాగస్వామ్యం తెచ్చారు. అనంతరం సూర్యకుమార్‌యాదవ్ ఔట్ అయాట్యడు. అయితే సిక్సర్‌బాదిన వధేరా తన అర్థసెంచరీతోపాటు మ్యాచ్‌నుసైతం ముగించేసాడు. తొలుత బ్యాటింగ్‌చేసిన ఆర్సీబీ 20 ఓవర్లలో ఆరువికెట్లనష్టానికి 199 పరుగులుచేసింది. గ్లెన్‌మ్యాక్స్‌వెల్ 33 బంతుల్లోఎనిమిదిఫోర్లు, నాలుగు సిక్స్‌లతో 68 పరుగులుచేసాడు. ఫాఫ్‌డుప్లెసిస్ 41 బంతుల్లో 65 పరుగులుచేసాడు. ఐదుఫోర్లు మూడు సిక్స్‌లుకూడాసాధించాడు. చివరిలో దినేశ్‌కార్తీక్ 18 బంతుల్లో 30 పరుగులుచేసాడు. నాలుగుఫోర్లు ఒకసిక్స్‌తో ధాటిగా ఆడాడు. జేసన్ బెహ్రెండార్ఫ్ 3 వికెట్లుతీసాడు. టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన ఆర్సీబీ ఆరంభంలోనే వికెట్లను నష్టపోయింది. ఫామ్‌లో ఉన్న విరాట్‌కోహ్లి ఒకటి, అనూజ్‌రావత్ ఆరు పరుగులతో వెంటవెంటనే ఔట్ అయ్యారు. దాంతో ఆర్సీబీ 16 పరుగులకే రెండు వికెట్లను కోల్పోయి కష్టాల్లోపడింది. ఈ దశలోక్రీజులోకి వచ్చిన మాక్స్‌వెల్ మెరుపులు మెరిపించాడు. మరో ఎండ్‌లో ఉన్న డుప్లెసిస్‌తోకలిసి ఆర్సీబీ స్కోరు పరుగులు పెట్టించాడు. ఇద్దరూ మూడో వికెట్‌కు 120 పరుగులు సోడించారు. సెంచరీచేసేలా కనిపించిన మ్యాక్స్‌వెల్ భారీ షాట్‌కువెళ్లి ఔట్ అయ్యాడు. కాసేపటికే డుప్లెసిస్‌కూడా ఔట్ అయ్యాడు. చివరిలో కార్తీక్‌ధాటిగా ఆడటంతో ఆర్సీబీ 199 మార్కుచేరింది.



## త్వరలోనే రోబోటిక్స్ వినియోగంలో ఐదో స్థానానికి చేరుకోవాలి

### స్టేట్ రోబోటిక్ ఫ్రేమ్ వర్క్‌ను ప్రారంభించిన మంత్రి కెటిఆర్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, మే 9:** నూతన టెక్నాలజీలు అన్నింటిని అలవాటు చేసుకునే ప్రభుత్వంగా రాష్ట్ర ప్రభుత్వం నిలుస్తుందని ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు స్పష్టం చేశారు. రాష్ట్రంలో రోబోటిక్స్ ఎకో సిస్టంను మెరుగుపరిచే లక్ష్యంతో మంగళవారం సాయంత్రం తెలంగాణ స్టేట్ రోబోటిక్ ఫ్రేమ్ వర్క్‌ను కెటిఆర్ టీ-హబ్‌లో ప్రారంభించారు. ప్రస్తుతం సమాజంలో జరిగే చాలా సమస్యలను పరిష్కరించేందుకు రోబోటిక్స్ ఉపయోగపడుతున్నాయని పేర్కొన్నారు. అభివృద్ధిలో ఐటీ వినియోగం పెంచాలని, టెక్నాలజీని వాడాలని సూచించారు. రోబోటిక్స్ సాంకేతిత వేగంగా పెరుగుతోందని తెలిపారు. గత మూడు దశాబ్దాల్లో మూడు రెట్లు వాటి వినియోగం పెరిగిందని అన్నారు. ప్రపంచంలోనే భారతదేశం రోబోటిక్స్ వినియోగంలో పదో స్థానంలో ఉందని గుర్తు చేశారు. త్వరలోనే ఐదో స్థానానికి చేరుకోవాలని సూచించారు.

## ఎమ్మెల్సీగా ప్రమాణస్వీకారం చేసిన మీర్జా రహమత్‌బేగ్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, మే 9:** నూతనంగా హైదరాబాద్ స్థానిక సంస్థల కోటాలో ఏకగ్రీవంగా ఎమ్మెల్సీగా ఎన్నికైన మిర్జా రహమత్ బేగ్ మంగళవారంనాడు ప్రమాణ స్వీకారం చేశారు. శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి తన ఛాంబర్‌లో ఆయన చేత ప్రమాణం చేయించారు. ఈ సందర్భంగా అసెంబ్లీ వ్యవహారాల మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి, మండలి డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాశ్, మిర్యాలగూడ ఎమ్మెల్యే భాస్కర్‌రావు, నాంపల్లి ఎమ్మెల్యే జాఫర్ హుస్సేన్ మిరాజ్, కార్వాన్ ఎమ్మెల్యే మొయినుద్దీన్, అసెంబ్లీ సెక్రటరీ డాక్టర్ వేదాంతం నరసింహాచార్యులు, టిఆరెసెల్పీ రమేశ్‌రెడ్డి, ఎంఐఎంఎల్పీ సెక్రటరీ షఫీ, పార్టీ నేతలు తదితరులు పాల్గొన్నారు. రహమత్ బేగ్‌కు శుభాకాంక్షలు తెలిపారు.

## కన్నడ ఎన్నికలపై తెలుగు రాష్ట్రాల్లో జోరుగా బెట్టింగ్

### బిజెపి, కాంగ్రెస్ గెలుపుపై బెట్టింగ్ జోరు, చేతులు మారుతున్న రూ.కోట్లు

### కర్ణాటక ఎన్నికల ఫలితాల తీరు తెలంగాణలో మరింత ప్రభావం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, మే 9:** కర్ణాటక ఎన్నికలు దేశ వ్యాప్తంగా ఆసక్తిని రేపుతున్నాయి. బుధవారం పోలింగ్ జరగనుండగా, 13వ తేదీన ఫలితాలు వెల్లడి కానున్నాయి. మరోపక్క,కర్ణాటక ఎన్నికల ఫలితాలపై తెలుగు రాష్ట్రాల్లో జోరుగా బెట్టింగ్ జరుగుతోంది. కాంగ్రెస్,బిజెపి గెలుపుపై హైదరాబాద్,కొంపల్లి,కూకట్‌పల్లి,గచ్చిబౌలి,భీమవరం తదితర ప్రాంతాల్లో జోరుగా బెట్టింగ్ కొనసాగుతోంది. కొట్లాది రూపాయలు చేతులు మారుతున్నట్లు మీడియాలో వార్తలు వస్తున్నాయి. ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీకి 114 నుంచి 116 సీట్లు, బిజెపికి 80 నుంచి 82 సీట్లు వస్తాయని బెట్టింగ్‌లు కాస్తున్నారు. మొదట కాంగ్రెస్, ఆ తర్వాత బిజెపి,ఇప్పుడు మళ్లీ కాంగ్రెస్ అధికారంలోకి రావొచ్చునని బెట్టింగ్‌లు కడుతున్నారు. జెడిఎస్‌కు 21 సీట్ల నుంచి 23 సీట్ల వరకు వస్తాయని మొదటి నుంచి బెట్టింగ్ కడుతున్నారు. బుధవారం పోలింగ్ సరళిని బట్టి కూడా బెట్టింగ్ మారవచ్చునని తెలుస్తోంది. ఇదిలా ఉండగా, కర్ణాటక ఎన్నికల ఫలితాల ప్రభావం తెలుగు రాష్ట్రాలపై తప్పకుండా ఉండనుంది. ప్రధానంగా తెలంగాణ రాష్ట్రంపై ఉండనుంది. ఈ ఏడాదిలో చివరలో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. కర్ణాటకలో కాంగ్రెస్ గెలిస్తే తెలంగాణలో కాంగ్రెస్ మరింత ఊపును అందుకోనుంది. ఇటీవలే ప్రియాంకగాంధీ సరూర్‌నగర్ స్టేడియంలో హైదరాబాద్ డిక్లరేషన్ కూడా ప్రకటించి వెళ్లారు.
బిజెపి కర్ణాటకలో ఫలితాలు ఎలా ఉన్న తెలంగాణను వదిలే ప్రసక్తే లేదన్నట్లుగా వ్యూహ రచన చేసుకుంటోంది. కర్ణాటకలో ఒకసారి ఒక రాజకీయ పార్టీ అధికారంలోకి వస్తే రెండోసారి అదే పార్టీ మళ్లీ అధికారంలోకి రావడం లేదు. ప్రస్తుతం అక్కడ బిజెపి అధికారంలో ఉండగా, ఎన్నికలు జరుగుతున్నాయి. ప్రధాని నరేంద్రమోడీ కర్ణాటకలో మకాం వేసి ఎన్నికల ప్రచారం చేశారు. కర్ణాటకలో స్థానిక బిజెపి నేతల పనితీరును చూడకుండా తన ముఖం చేసి బిజెపికి ఓటు వేయాలన్న విధంగా ప్రచారం చేశారు. మాజీ ముఖ్యమంత్రి కుమారస్వామి నేతృత్వంలోని జనతాదళ్ ఎస్ పార్టీకి బిఆర్ఎస్ అధినేత,తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు మద్దతు ఇస్తామని చెప్పినప్పటికీ కర్ణాటకకు వెళ్లి ప్రచారం చేయలేదు.



కళా సుబ్బారావు స్మారక సాహితీ పురస్కారాన్ని ప్రముఖ ఆధ్యాత్మిక సాహితీవేత్త నోరి సుబ్రమ్మణ్యశాస్త్రికి అందించిన దృశ్యం

## కళాకారులకు ఆత్మీయులు కళా సుబ్బారావు

### ఎమ్మెల్సీ సిరికొండ మధుసూదనాచారి

**హైదరాబాద్ (చిక్కడపల్లి), మే 9, ప్రభాతవార్త:** రెండున్నర దశాబ్దాల క్రితం కళాసుబ్బారావు శ్రీ త్యాగరాయ గానసభ అధ్యక్షుడిగా ఉన్న సమయంలో ఎందరో కళాకారులకు వేదిక ఇచ్చి ప్రోత్సహించి వారికి ఆత్మీయులుగా నేటికి గుర్తు చేసుకుంటున్నారని తెలంగాణ శాసనసభ తొలి స్పీకర్, ఎమ్మెల్సీ సిరికొండ మధుసూదనాచారి కొనియాడారు. మంగళవారం రాత్రి చిక్కడపల్లి శ్రీ త్యాగరాయ గానసభలోని కళాసుబ్బారావు కళావేదికలో గానసభ అధ్యక్షుడు కళావిఎస్.జనార్ధనమూర్తి అధ్యక్షతన గానసభ నిర్వహణలో మూడు రోజుల పాటు జరిగే గానసభ వ్యవస్థాపకులు కళాసుబ్బారావు జయంతి సమావేశం ఆరంభమైంది. ముఖ్యఅతిథిగా మధుసూదనాచారి హాజరై సుబ్బారావు స్మారక సాహితీ పురస్కారాన్ని ప్రముఖ ఆధ్యాత్మిక సాహితీవేత్త నోటి సుబ్రహ్మణ్యశాస్త్రికి బహుకరించి ప్రసంగించారు. గానసభను జంటనగరాలలో కళావేదికగా రూపొందించి ప్రతిష్టను పెంచిన సుబ్బారావు సేవలు చిరస్మరణీయంగా ఉంటాయన్నారు. ఈ కార్యక్రమానికి ముందు రత్నమాల శిష్యబృందం ఆధ్వర్యంలో కర్ణాటక సంగీత కార్యక్రమం జరిగింది.

## ఒడిశా సిఎం నవీన్‌పట్నాయక్‌తో నితీశ్ భేటీ

**భువనేశ్వర్, మే 9:** బీహార్ ముఖ్యమంత్రి నితీశ్‌కుమార్ మంగళవారం ఒడిషా ముఖ్యమంత్రి, బిజూ జనతాదళ్ అధినేత నవీన్‌పట్నాయక్‌తో భేటీ కావడం ఊహాగానాలకు తావిస్తోంది. 2024లో జరిగే లోక్‌సభ ఎన్నికల్లో బిజెపికి వ్యతిరేకంగా ఏర్పాటు చేసే కూటమిలోకి పట్నాయక్‌ను ఆహ్వానించేందుకే నితీశ్ వెళ్లినట్లుగా భావిస్తున్నారు. అయితే,వీరిద్దరి భేటీ అనంతరం నవీన్‌పట్నాయక్ మీడియాతో మాట్లాడుతూ అలాంటిదేమీ లేదన్నారు. తమ మధ్య ఉన్న వ్యక్తిగత సంబంధాల గురించే ముచ్చటించామని నవీన్‌పట్నాయక్ అన్నారు. చాలాయేళ్లుగా తామిద్దరం మంచి మిత్రులమని ఆయన గుర్తు చేశారు. తమ మధ్య సంభాషణల్లో రాజకీయ పొత్తుల గురిం చిన ప్రస్తావన రాలేదన్నారు. నవీన్‌పట్నాయక్ మొదటినుంచీ కాంగ్రెస్, బిజెపికి సమదూరం పాటిస్తున్నారు. కేంద్రంలో ఎవరి ప్రభుత్వం ఉన్నా వారితో మైత్రీ సంబంధాలు కొనసాగించడం ఆనవాయితీగా చేస్తున్నారు. అయితే,నితీశ్‌తో ఉన్న సన్నిహిత సంబంధాల వల్లే ఆయనతో చర్చించేందుకు నవీన్‌పట్నాయక్ ఆసక్తి చూపినట్లు భావిస్తున్నారు.

# హైదరాబాద్‌లో మళ్లీ ఉగ్రవాదుల కదలికలు

**హైదరాబాద్, మే 9, ప్రభాతవార్త:** హైదరాబాద్‌లో మరోసారి ఉగ్ర కదలికలు వెలుగు చూడడం సంచలనం రేపింది. కొంత కాలంగా ఉగ్రవాద కదలికలు పెద్దగా లేని భాగ్య నగరంలో హిజ్బ్ ఉత్ తహరీర్ (హెచ్‌యుటి) అనే ఉగ్రవాద సంస్థ బలపడేందుకు పన్నిన కుట్రను కేంద్ర నిఘా వర్గాలు పసిగట్టడంతో ఐదుగురు ఉగ్రవాదులు దొ రికిపోయారు. ఒకవేళ కేంద్ర నిఘా వర్గాలకు దీనిపై సమాచారం అందడం ఆలస్యం అయివుంటే పరిస్థితి ఏమిటనే దానికి పోలీసులే సమాధానం చెప్పాలి. 2021 ఫిబ్ర వరిలో బిహార్‌లోని దర్భంగా రైల్వే స్టేషన్‌లో ఉగ్రవాదులు జరిపిన బాంబుదాడిలో పాల్గొన్న నిందితుల్లో ఇద్దరు హైదరాబాద్‌లో వుండగా ఎన్ఐఎ అధికారులు పట్టుకోవ డం అప్పట్లో సంచలనం రేపింది. అంతకు ముందు రెండుసార్లు ఐసిస్ ఉగ్రవాదులను ఎన్ఐఎ అధికారులు హైదరాబాద్‌లో పట్టుకున్నారు. తాజాగా హెచ్‌యుటి అనే ఉగ్రవాద సంస్థకు చెందిన ఐదుగురు టెర్రరిస్టులు హైదరాబాద్‌లో దొరికిపోవడం మరింత సంచలనం రేపింది. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటయ్యాక మావోయిస్టులను కట్టడి చే సేందుకు వున్న ఎస్ఐబిని, ఉగ్రవాదులను నిర్మూలించేందుకు వున్న కౌంటర్ ఇంటెలిజెన్స్ సెల్ (సిఐ సెల్)ను బలోపేతం చేయడం తెలిసిందే. అయితే మావోయిస్టులను కట్టడి చేయడంలో విజయం సాధించిన పోలీసులు ఉగ్రవాదుల విషయంలో ఆశించినంతగా ఫలితాలు అందుకోవడం లేదనే విమర్శలు వున్నాయి. హైదరాబాద్‌లో తల దాచు కుంటున్న ఉగ్రవాదుల గురించి ఇతర రాష్ట్రాల పోలీసులు లేదా ఎన్ఐఎ అధికారులు వచ్చి అరెస్టు చేసే వరకు ఇక్కడి పోలీసులకు సమాచారం లేక పోవడం పెద్ద వెలితిగా నిపుణులు అభివర్ణిస్తున్నారు.

హైదరాబాద్‌ను ఉగ్రవాదులు మరోసారి టార్గెట్ చేశారు. వాస్తవానికి ఉగ్రవాదుల హిట్‌లిస్టులో హైదరాబాద్ చాలాకాలం క్రితమే చేరిందనేది అందరికి తెలిసిందే. మ క్కా మసీదులో బాంబు పేలుడు తరువాత లుంబినీ పార్క్, గోకుల్ చాట్‌లలో సంభవించిన జంట పేలుళ్ల దేశ వ్యాప్తంగా సంచలనం రేపాయి. అంతకు ముందు పలు మార్లు పాకిస్తాన్ కేంద్రంగా పనిచేసే పలు ఉగ్రవాద సంస్థలకు చెందిన అనేక మంది ఉగ్రవాదులను పోలీసులు అరెస్టు చేశారు. ఇందులో అనేక కుట్రలు వుండడం విశేషం. వీటిలో సికింద్రాబాద్ గణేష్ దేవాలయంతో పాటు మరికొన్ని చోట్ల ఉగ్రవాదులు ముంబాయి తరహాలో వరుస పేలుళ్లకు కుట్ర పన్నడం గమనార్హం. అయితే గడచిన దశాబ్ద కాలంగా హైదరాబాద్‌లో ఉగ్రవాదుల కార్యకలాపాలు పెద్దగా లేకున్నా కొన్ని సందర్భాలలో వెలుగుచూస్తున్న ఉగ్రవాద కుట్రలు ప్రజల్లో భయాందోళనలు రేపుతు న్నాయి. ఇందులో ముఖ్యంగా చెప్పుకోవాల్సింది ఐసిస్ ఉగ్రవాదులు పలువురు పట్టుబడడం గురించి చెప్పుకోవాలి. ఎన్ఐఎ అధికారులు రెండుసార్లు ఐసిస్‌కు చెందిన ప లువురిని అరెస్టు చేశారు. వీరంతా బిహార్‌తో పాటు పలు ఉత్తరాది రాష్ట్రాల్లో వరుస పేలుళ్లకు కుట్రలు పన్నారు. దీంతో పాటు హైదరాబాద్‌లో యువతను ఐసిస్‌లో చే ర్పించేందుకు వ్యూహాలు రచించారు. ఈ క్రమంలో అన్య మతస్తులు కూడా కొందరు ఐసిస్‌లో చేరారు. ఈ కుట్రలను ఎన్ఐఎ అధికారులు ఛేదించడంతో పెద్ద ప్రమాదం తప్పింది. ఇక ఇదే సమయంలో హైదరాబాద్‌కు చెందిన పలువురు యువకులు ఐసిస్‌లో చేరి సిరియా అంతర్యుద్ధంలో పాల్గొని మృత్యువాత పడ్డారు. హైదరాబాద్ నుం చి ఐసిస్‌లో చేరిన కొందరి జాడ ఇప్పటి వరకు తెలియరాలేదు. అయితే ఐసిస్ కార్యకలాపాలపై ఎన్ఐఎ కఠినంగా వుండడంతో ఆ సంస్థ కార్యకలాపాలు ప్రస్తుతం పెద్ద గా లేవనే చెప్పాలి. ఐసిస్ ఉగ్రవాదుల కార్యకలాపాలను నియంత్రించడంలో ఎన్ఐఎ అధికారులదే ప్రధాన పాత్రగా చెప్పాలి. దీని తరువాత 2021 ఫిబ్రవరి నెలలో బిహార్‌లోని దర్భంగా రైల్వే స్టేషన్‌లో జరిగిన పేలుడులో పాల్గొన్న నిందితుల్లో ఇద్దరు హైదరాబాద్‌లోని ఆసిఫ్‌నగర్‌లో ఏడాదిపాటు వస్త్రాల వ్యాపారుల ముసుగులో వుండడం సంచలనం రేపింది. వీరి ని అక్కడి పోలీసులు అరెస్టు చేసే వరకు ఇక్కడి పోలీసులకు కనీసం సమాచారం కూడా లేక పోవడం మరో వెలితిగా చెప్పాలి. దర్భంగా పేలుడు రెండేళ్ల క్రితం దేశ వా ్యప్తంగా సంచలనం రేపడం తెలిసిందే. దీని తరువాత నిజామాబాద్‌లో వెలుగు చూసిన పాపులర్ ఫ్రంట్ ఆఫ్ ఇండియా (పిఎఫ్ఐ) ఉగ్రవాద కార్యకలాపాలు కూడా రాష్ట్రంలో సంచలనం రేపాయి ఈ సంస్థ కార్యకలాపాల గురించి బిజెపి నాయకులు చెప్పే వరకు పోలీసులకు తెలియక పోవడం పెద్ద వెలితిగా చెప్పాలి. చివరకు బిజెపి నాయకులు దీనిపై ఆందోళనకు దిగి కేంద్ర హోం శాఖకు ఫిర్యాదు చేశాక కానీ ఇక్క డి పోలీసులు ఆ సంస్థ ఉగ్రవాదులపై చర్యలు తీసుకోలేక పోయారు. ఈ సంస్థకు కాశ్మీర్‌తో పాటు పలు రాష్ట్రాలలో వున్న ఉగ్రవాద సంస్థలతో సంబంధాలున్నాయని తేలడంతో దీనిపై విచారణకు ఎన్ఐఎ రంగంలో దిగింది. ఇక తాజా విషయానికి వస్తే హెచ్‌యుటి అనే ఉగ్రవాద సంస్థ హైదరాబాద్‌లో వేళ్లానుకునేందుకు ప్రయత్నాలు చేయసాగింది. ఈ సంస్థ ఐసిస్ తరహాలో ప్ర పంచ వ్యాప్తంగా అనేక దేశాల్లో తన కార్యకలాపాలను కొనసాగిస్తోంది.

మొన్న ఐఎస్ఐ, నిన్న ఐసిస్, పిఎఫ్ఐ, నేడు హెచ్‌యుటి టెర్రరిస్టుల కదలికలు

పొరుగు రాష్ట్రాల పోలీసులు లేదా ఎన్ఐఎ అధికారులు అరెస్టు చేస్తే తప్ప ఇక్కడి పోలీసులకు అందని సమాచారం

పొరుగు దేశాలైన పాకిస్తాన్, బంగ్లాదేశ్‌లోనూ ఈ సంస్థ బలంగా వుంది. ఈ క్రమంలోనే భారత్ లో బలపడేందుకు హెచ్‌యుటి ప్రయత్నాలు చేయసాగింది. ఈ సంస్థకు చెందిన కొందరు ఉగ్రవాదులు హైదరాబాద్‌లో వివిధ రంగాల్లో మకాంవేసి అమాయకులను ఉ గ్రవాదం ఉచ్చులో లాగేందుకు కుట్రలు పన్నసాగారు. పట్టుబడ్డ ఐదుగురు ఉగ్రవాదుల్లో మహమ్మద్ సలీం అనే వైద్యుడు ఒక వైద్య కళాశాలలో కీలక విభాగానికి హెచ్ఓ డిగా వుండడం విశేషం. అబ్దుల్ రెహమాన్ అనే మరో ఉగ్రవాది మరో బడా సంస్థలో క్లౌడ్ ఇంజనీర్‌గా షేక్ జునైద్ అనే ఇంకో ఉగ్రవాది పాతబస్తీలో డెంటిస్ట్‌గా పని చేస్తున్నాడు. వీరితో పాటు దొరికిన మరో ఇద్దరు ఉగ్రవాదులు దినసరి కూలీలు. కాగా హెచ్‌యుటి కుట్రలను కేంద్ర నిఘా వర్గాలు సకాలంలో గుర్తించడంతో పెద్ద ము ప్పు తప్పిందని చెప్పాలి. రాష్ట్రంలో మరో ఐదారు నెలల్లో ఎన్నికలు రానుండడంతో ఈ సమయంలో ఉగ్రవాదుల కదలికలు వెలుగు చూడడం సంచలనం రేపింది. హె చ్‌యుటి ఉగ్రవాదులను పట్టుకోవడంలో తెలంగాణ పోలీసులతో పాటు మధ్యప్రదేశ్ పోలీసులు కూడా పాల్గొన్నా వీరి గురించి సమాచారం సేకరించిన కేంద్ర నిఘా వ ర్గాలకే ఇందులో కీలక పాత్రగా చెప్పాలి. మొత్తానికి హైదరాబాద్‌లో వెలుగు చూసిన మరో ఉగ్ర కుట్ర కేసులో రాష్ట్ర పోలీసు యంత్రాంగం పాత్ర కన్నా కేంద్ర నిఘా వ ర్గాలకే పెద్ద పీటగా మారింది. తాజా ఘటన నేపథ్యంలో ఉగ్రవాదుల విషయంలో సిఐ సెల్ మరిం అప్రమత్తం కావాల్సిన అవసరం వుందని చెప్పాల్సి వుంది.

## ఇద్దరి పిల్లలతో చెరువులో దూకి వివాహిత ఆత్మహత్య

### భర్తను అదుపులోకి తీసుకున్న పోలీసులు

**సత్తుపల్లి, మే 9, ప్రభాత వార్త:** ఇద్దరు చిన్నారులతో ఓ తల్లి ఆత్మ హత్య చేసుకున్న సంఘటన ఖమ్మం జిల్లా సత్తుపల్లిలో మంగళవారం చోటు చేసుకుంది. సత్తుపల్లి సిఐ టి. కరుణాకర్, ఎస్ఐ బి. రాము తెలిపిన వివరాల ప్రకారం .... సత్తుపల్లి పట్టణంలోనే ఎన్టీఆర్ నగర్‌కు చెందిన పాటిబండ్ల ప్రశాంత్ సాఫ్ట్‌వేర్ ఉద్యోగిగా అమెరికాలో విధులు నిర్వహిస్తూ స్థిరపడ్డారు. దాదాపు 12 సంవత్సరాల క్రితం దమ్మపేట గ్రామానికి చెందిన అడపా కృష్ణయ్య దంపతుల కుమార్తె మృధుల (38) ను ప్రశాంత్‌తో వివాహం జరిగింది. ఈమెకు ఇద్దరు పిల్లలు. ప్రజ్ఞాన్ (8), మహాన్ (5) కలరు. గత ఏడు సంవత్సరాల క్రితం అమెరికా నుంచి హైదరాబాదు వచ్చి ఓ ప్రైవేటు కంపెనీలో ఉద్యోగం చేస్తూ అమెరికాలోవిధులు నిర్వహించే టప్పుడు సంపాధించిన ఆస్తులను ప్రశాంత్ బెట్టింగ్,, షేర్ మార్కెటింగ్, ఆన్‌లైన్ కాయిన్స్ వంటి చెడు వ్యసనాలకు అలవాటు పడి ఆ ఆస్తులను క్రమంగా మొత్తం కాజేసిట్లు పోలీసులు తెలిపారు. ఇది కాకుండా వివాహ సమయంలో తల్లిదండ్రులు మృధులకు ఇచ్చిన బంగారాన్ని సైతం ఆరు నెలల క్రితం రూ. 6.50 లక్షలకు అమ్మి కాజేసినట్లు మృతురాలి హ్యాండ్ బాగ్‌లో లభ్యమైన రసీదులను బట్టి పోలీసులకు ఆధారాలు దొరికాయి. ఇదే కాకుండా అత్తమామలు దమ్మపేటలో ఇచ్చిన ఏడున్నర ఎకరాల భూమిని సైతం మృధుల పేరున రాసిచ్చారు. ఇట్టి భూమిని కూడా అమ్మమని భార్య మృధులను ప్రశాంత్ తీవ్ర ఒత్తిడికి గురి చేస్తున్నట్లు ఆమె పేపర్‌లో రాసి ఉంచిన చిట్టీ పోలీసులకు దొరికింది. రాత్రి 10. గంటల సమయంలో తన పిల్లలను ఇద్దరిని తీసుకొని పట్టణ శివారులో ఉన్న తామర చెరువు వద్దకు వెళ్లి తన దగ్గర ఉన్న సెల్‌ఫోన్, హ్యాండ్ బ్యాగ్‌ను చెరువు కట్టపై ఉంచి పెద్ద పిల్లాడు తన చున్నీతో కట్టుకొని, చిన్న పిల్లవాడు మహాన్‌ను చంకలో వేసుకొని తామర చెరువులో దూకి ఆత్మహత్య చేసుకుంది. సెల్ ఫోన్ లొకేషన్ ఆధారంగా పోలీసులు వేగవంతంగా ధర్యాప్తు చేయడంతో మంగళవారం ఉదయం తామర చెరువలో శవాలు పైకి రావడంతో మృత దేహాలను పోలీసులు స్థానిక ప్రభుత్వ ఆస్పత్రికి తరలించి పోస్టు మార్టం నిర్వహించి మృతదేహాలను బంధవులకు అప్పగించారు. మృతురాలి తండ్రి అడపా కృష్ణ ఫిర్యాదు మేరకు సీఐ టి. కరుణాకర్, ఎస్ఐ బి .రాము కేసు నమోదు చేసి ధర్యాప్తు చేస్తున్నారు. మృతురాలి భర్త ప్రశాంత్‌ను అదుపులోకి తీసుకొని పోలీసులు విచారణ చేపట్టారు.

# బ్యూటిఫుల్ మెలోడీయస్‌గా ఖుషీ సాంగ్



డాషింగ్ హీరో విజయ్ దేవరకొండ బర్త్‌డే స్పెషల్‌గా ఖుషీ మూవీ నుంచి ఓ బ్యూటిఫుల్ మెలో డియస్ సాంగ్‌ను విడుదల చేశారు.. శివ నిర్వాణ దర్శకత్వంలో రూపొందు తున్న ఈచిత్రాన్ని మైత్రీ మూవీ మేకర్స్ నిర్మి స్తోంది.. ఇప్పటికే ఈచిత్రంపై భారీ అంచనాలున్నాయి.. వాటిని రెట్టింపు చేస్తూ విజయ్ దేవరకొండ బర్త్‌డే స్పెషల్‌గా సాంగ్ కన్పిస్తోంది.. హెషమ్ అబ్దుల్ వాహబ్ స్వరపరిచి ఈ పాటను తనే పాడా రు.. ఈ గీతాన్ని దర్శ కుడు శివ నిర్వాణ రాయటం విశేషం... నా రోజా నువ్వే.. అంటూ పాట మొత్తం లో లెజెండరీ డైరెక్టర్ మణి రత్నం సినిమాల పేర్లు కలిసి వచ్చేలా సాహిత్యం ఉండటం విశే షం.. నా కదలి కెరటంలో ఓమౌన రాగం,,, నువ్వేలే.. నీ అమ్మపు జడిలో ఓ ఘర్షణే మొదలైంది.. అంటూ మంచి సాహిత్యం కూడ ఈ పాటలో కన్పిస్తోంది.. ఏ సినిమా నుంచి అయినా మొదటి పాట వస్తోందంటే అది ఆ మూవీ ఫ్లేవర్‌ను తెలియజేస్తుంది. ఖుషీ నుంచి వచ్చిన ఈ గీతం కూడ ఓ ప్లెజెంట్ లవ్‌స్టోరీని చూడబోతున్నాం అనేలా కన్పిస్తోంది.. శివ నిర్వాణే నృత్యరీతులు సమకూర్చిన ఈ గీతాన్ని కశ్మీర్‌లోని అందమైన లొకేషన్స్‌లో చిత్రీకరించారు.. సమంత ఓ కశ్మీరి యువతిగా కన్పిస్తోంది. తన ప్రేమను గెలుచుకునే యువకుడిగా విజయ్ నటిం చారు.. వీరి మధ్య కెమిస్ట్రీ అద్భుతంగా కుదిరిందని పాటను చూస్తే తెలుస్తోంది.. ఫస్ట్ సాంగ్‌తోనే బెస్ట్ ఇంప్రెషన్ వేసిన ఖుషీ చిత్రాన్ని తెలుగుతోపాటు తమిళ, కన్నడ, మలయాళ భాషల్లో పాటు హిందీలోనూ సెప్టెంబర్ 1న విడుదల చేయబోతున్నారు.

# విజయ్ దేవరకొండ బర్త్‌డే కానుకగా విడి12 పోస్టర్



యువ సంచలనం విజయ్ దేవరకొండ హీరోగా గౌతమ్ తిన్ననూరి దర్శకత్వంలో ప్రముఖ నిర్మాణ సంస్థ సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్‌సినిమాస్‌తో కలిసి ఓచిత్రాన్ని రూపొందిస్తోంది.. విజయ్ దేవరకొండ కెరీర్‌లో12వ చిత్రంగా తెరకెక్కనునన ఈచిత్రాన్ని శ్రీకర స్టూడియోస్ సమర్పణలో ఎస్. నాగశంశీ ,సాయిసౌజన్య సంయు క్తంగా నిర్మిస్తున్నారు. ఈ చిత్రం మే3న సినీప్రముఖుల సమక్షం లో పూజా కార్యక్రమాల తో ఘనంగా ప్రారంభమైంది.. కాగా మే 9న విజయ్ దేవరకొండ బర్త్‌డే సంద ర్భంగా ఆయనకు శుభాకాంక్షలు తెలియజేస్తూ మేకర్స్ ఓప్రత్యేక పోస్టర్‌ను విడుదలచేశారు.. పోస్టర్ చాలాక్రియేటివ్‌గా ఉంది. పియానోని తలపిస్తూ పేర్చిన కాగితపు ముక్కలపై హీరో రూపం కన్పించటం ఆకట్టుకుంది.. హీరోకళ్లల్లో ఇంటెన్స్ కన్పిస్తోంది.. అభిమానుల అంచనాలకు ఏమాత్రం తగ్గకుండా అద్భుతమైన చిత్రంగా అందిస్తామని యూనిట్ నమ్మకంగా చెబుతోంది.. ఈచిత్రంలో విజయ్ సరసన శ్రీలీల నాయికగా నటిస్తోంది. తన అందం, అభినయం నాట్యంతో ప్రేక్షకులను ఆకట్టుకుంటూ వరుస సినిమాలతోదూసుకుపోతున్న ఈ యువ తార తొలిసారిగా విజయ్‌తో జోడీగా నటిస్తోంది.. ఈసినిమా షూటింగ్ జూన్ నుంచి ప్రారంభం కానుంది.

**ప్రముఖ నిర్మాణ సంస్థ స్వప్న సినిమా నిర్మాణంలో నందినిరెడ్డి దర్శకత్వంలో రూపొందుతున్న చిత్రం అన్నీ మంచి శకునములే.. సంతష్ శోభన్, మాళవిక నాయర్ ప్రధానపాత్రల్లో రూపొందించిన కంప్లీట్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్.. మిత్ర విందా మూవీస్‌తో కలిసి ప్రియాంక దత్ నిర్మించారు. ఇప్పటికే విడుదలైన ప్రమోషనల్ కంటెంట్ సినిమాపై అంచాలను పెంచేసింది.. మే 18న ఈచిత్రం ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. ఈనేపథ్యంలో ఈచిత్రంలో కీలకపాత్రలోనటించిన నటి వాసుకి మీడియాతో మాట్లాడింది.**

# కంఫర్ట్ జోన్ ఫీలయ్యా



**తొలిప్రేమ చేశాక దాదాపు 23 ఏళ్లు తర్వాత ఇపుడు ఈచిత్రంలో చేశారు కదా.. ఈ కథతోనే రావాలని ఎందుకు అన్పించింది?**

తొలిప్రేమ తర్వాత చాలా అవకాశాలు వచ్చాయి..నాకు నచ్చిన అవకాశాలు కూడ వచ్చాయి. కానీ చేయం నాకు కుదరలేదు.. ఎందుకంటే నేను మల్టీ టాస్కర్‌కాదు.. అన్ని పనులు ఒకేసారి చేయలేను.. ముందు పిల్లలు, వాళ్ల చదవులు, ఇపుడు ఇద్దరు పిల్లలు యూకేలో చదువుకుంటు న్నారు. పాప మెడిసిన్ (ఫోర్త్ ఇయర్) బాబు సెకండ్ ఇయర్ ఆర్కి టెక్చర్.. ఆనంద్‌గారు ఆయన పనిలో బిజీగాఉంటారు. ఇపుడు ఏదైనా చేయ టానికి నాకు సమయం కుదిరింది.. ఇలాం టి సమయంలో నందినిరెడ్డిగారు ఈ కథతో వచ్చారు. నాకు నచ్చింది సినిమాతోపాటు చదువుపై కూడ దృష్టి పెట్టాను.. సైకాలజీలో పిహెచ్‌డి చేస్తున్నాను.

**ఇండస్ట్రీకి దూరం అయ్యారనే ఫీలింగ్ ఉండేదా?**

లేదండి.. ఇరవై మూడేళ్లుగాసినిమాలు చేయకపోయినప్పటికీ ఆనంద్‌గారి వలన ఏదో ఒక సినిమా గురించి ఇంట్ల చర్చ జరుగుతూనే ఉంటుంది.. అలాగే సినిమా చేసినపుడు కూడ నేను ఇండస్ట్రీ దగ్గర ఉన్నాననే ఫీలింగ్ లేదు (నవ్వుతూ)

**యాక్టింగ్ కెరీర్‌ను ఎందుకు సీరియస్‌గా తీసుకోలేదు?**

యాక్టింగ్ కాదు. నేను దేన్ని సీరియస్‌గా తీసుకోను.. ఇదే మన దారి. ఇదే చేయాలని అనుకోను.. అది నా తత్వం.. కొంచెం ఫిలసాఫికల్‌గా వెళ్లిపోతాను.

**ఇంత విరామం తర్వాత ఇందులో పాత్ర చేయటానికి మిమ్మల్ని ఆకర్షించిన అంశాలు?**

ఒక విరామం తర్వాత మళ్లీ సినిమా చేస్తున్నామంటే మన కంఫర్ట్‌జోన్‌ముఖ్యం.. తొలిప్రేమ చేసినపుడు నాకు 18 ఏళ్లు.అపుడు డైలాగ్ రాకపోయినా తెలుగు రాకపోయినా , కొత్త స్తలమైనా ఏదైనా ఒక ధైర్యంతో ముందుకు వెళ్లిపోతాం.. ఈ ఏజ్‌లోరీఎంట్రీ చేయాలంటే మాత్రం ఒక సేఫ్ అండ్ కంఫర్ట్‌జోన్ చూస్తాం... స్వప్న ఎపుడూ సినిమా చేయమని అడుగుతుండేది.. ఫైనల్‌గా నాకు సినిమా చేయాటానికి వీలు కుదిరింది..

**ఇందులో మీ పాత్ర ఎలా ఉంటుంది?**

ఇందులో చాలా క్యూట్ సిస్టర్ పాత్రలో కన్పిస్తా.. అన్నీ ఫ్యామిలీస్‌లో ఉన్న సిస్టర్ క్యారెక్టరే.. తమ్ముడు ఏం చేసినా, సపోర్ట్ చేసే ఒక అక్క ఉంటుంది.. అలాంటి పాత్రే నాది.. సంతోష్ పాత్రకు చాలా మంచి బాండింగ్ ఉంటుంది.. ప్రేక్షకులు కచ్చితంగా కనెక్ట్ అవుతారు

**మీరు చాలా రోజుల తర్వాత సినిమాచేస్తున్నారంటే ప్రేక్షకులకు కచ్చితంగా అంచనాలు ఉంటాయి కదా.. తొలిప్రేమ ప్రభావం ఉంటుంది కదా?**

అంచనాలు గురించి నాకు తెలియదు.. కానీ తొలిప్రేమ అనేది సపరేట్ ఏరా (యుగం),, అందులో ఉనన కొన్ని అంశాలు ఇందులో ఉంటేనే ఈ పాత్రని అంగీకరించిఉంటాను.. ఆ పేరుని పాడుచేసుకోను కదా..తొలిప్రేమకు దగ్గరగాఈ పాత్ర కన్పించింది..

**యాదాద్రి నిర్మాణంలో ఆనంద్‌గారి పనితీరుకు చాలా మంచి పేరు వచ్చింది..ఇందులోమీ పాత్ర ఎలా ఉండేది?**

యాదాద్రి ప్రాజెక్టు ఆరంభం నుంచి చివరిదాకా నేను ఆయనతోనే ఉన్నాను. చిన్న కాగితంలో కొండను గీసి చూపించినప్పటి నుంచిసిఎం కెసిఆర్‌గారు ఆయనకి సన్మానం చేసిన రోజు వరకూ ప్రాజెక్టుకు సంబంధించి ప్రతి డెవలప్‌మెంట్ నాకు తెలుసు.. ఆయనప్రతిది చెప్పేవారు.. యాదాద్రి ప్రాజెక్టుచేయటం మాకు దొరికిన గొప్ప ప్రాప్తం.. అది చరిత్రలో నిలిచిపోతుంది..

**భవిష్యత్‌లో ఎలాంటి పాత్రలు చేయాలని అనుకుంటున్నారు?**

నాకు నచ్చే విధంగా ఉండాలి... నాకు నచ్చాలి.. ఒక మార్క్ క్రియేట్ చేసేలా ఉండాలి... అలాంటి పాత్రలే నాకు వస్తాయని భావిస్తున్నాను.



# గర్వంగా ఫీలవుతున్నా: శ్రియశరణ్

శర్మన్ జోషి, శ్రియాశరణ్, షాన్,సుహాసిని మూలే, ప్రకాష్‌రాజ్ తదితరులు ప్రధానపాత్రలోల నటించిన చిత్రం మ్యూజిక్ స్కూల్... ఇళయరాజా సంగీత సారథ్యం వహిస్తున్న ఈ మల్టీ లింగ్వల్ మ్యూజికల్ మూవీ ఈనెల 12న రిలీజ్‌కాబోతోంది.. ఈనేపథ్యంలో నాయిక శ్రియాశరణ్ మీడియాతో కాసేపు మాట్లాడారు.. ఇదొక అందమైన సినిమా అన్నారు. ఇళయరాజాగారితో వర్క్ చేయటం చాలా ఆనందంగా ఉందన్నారు. దర్శకుడు, నిర్మాత పాపారావుగారుచాలా ప్యాషన్‌తో ఈసినిమానుచేశారన్నారు. నేటి తరంలో చదువు పేరుతోపిల్లలపై ఒత్తిడి తీసుకొచ్చి, వాళ్ల క్రియేటివిటీని చంపేస్తున్నారని అన్నారు. అయితే ఈ విషయాన్నిమంచి పాటలతో, ఆహ్లాదకరంగా చూపించబో తున్నామని తెలిపారు. ఇలాంటి సినిమాలో భాగమైనందుకు గర్వంగా ఉందన్నారు.

# 'చాంగురే బంగారురాజా' నుంచి పాట



మాస్ మహారాజ రవితేజ యువ ప్రతిభావంతులైన ఫిల్మ్ మేకర్స్‌తో కంటెంట్‌రిచ్ సినిమాలను తీయ టానికి ఆర్టీ టీమ్ వర్క్స్‌ను స్థాపించారు. లేటెస్ట్ ప్రొడక్షన్ చాంగురే బంగారు రాజా..ఫ్రేమ్ బై ఫ్రేమ్ పిక్చర్స్‌తో కలిసి రవితేజ నిర్మిస్తు న్నారు. ఈచిత్రానికి సతీష్ వర్మ దర్శకత్వం వహిస్తు న్నారు. శ్వేత కాకర్లపూడి, షాలిని నంబు ఈచిత్రానిక క్రియేటివ్ ప్రొడ్యూసర్స్‌గా వ్యవహ రిస్తున్నా రు.. ఈచిత్రంలో కార్తీక్ రత్నం హీరోగా, గోల్డీ నిస్సీ హీరోయిన్‌గా నటిస్తోంది.. రవిబాబు, సత్య ఇతర పాత్రల్లో నటిస్తున్నారు. టీజర్‌కు మంచి స్పందన వచిచంది. తాజాగా ఈచిత్రం ఫస్ట్ సింగిల్ సామిరంగా.. పాటను విడుదల చేశారు.. కృష్ణసౌరభ్ క్యాచీ ట్యూన్‌గా కంపోజ్‌చేశారు.. ఈచిత్రం కోసం సతీష్ వర్మ కామెడీ ఎంటర్ టైనర్‌లో ఫ్రెష్‌క్రైమ్ జానర్‌ను ఎంచు కున్నారు. ఈచిత్రం విడుదలకు రెడీ అవుతోంది.

# కథ వెనుక కథ.. రిలీజ్‌కు రెడీ



కొత్త కాన్సెప్ట్ చిత్రాలను అందిస్తూ న్యూటాలెంట్‌ను ఎంకరేజ్ చేయ టానికి ప్రారంభమైన నిర్మాణ సంస్థ దండమూడి బాక్సాఫీసు.. ఈ బ్యానర్‌పై రూపొందిన తొలి చిత్రం ' కథ వెనుక కథ'.. విశ్వంత్ దుద్దుంపూడి, శ్రీజిత గౌష్, శుభ శ్రీ ప్రధాన తారాగణంగా నటించారు. కృష్ణచైతన్య దర్శకత్వంలో రూపొందిన ఈచిత్రానికి అవనీంద్ర కుమార్ నిర్ మించారు. సస్పెన్స్ థ్రిల్లర్ జోనర్‌లో రూపొందిన ఈమూవీని మే 12న విడుదల చేస్తున్నారు. ఈసం దర్భంగా చిత్ర నిర్మాత అవనీంద్ర కుమార్ మాట్లాడారు.. కథ వెనుక కథ సినిమాను మే12న విడుదల చేస్తున్నామని తెలిపారు. మా సాయి సినిమాను ముందుండి నడిపించారని అన్నారు. సినిమా చాలా బాగా వచ్చింది.. సీట్ ఎడ్జ్ మూమెంట్స్ తో ఆడియెన్స్‌ను ఆకట్టుకుంటుందన్నారు. హీరో విశ్వంత్ దుద్దుంపూడి, శ్రీజిత గౌష్, శుభశ్రీ సహా నటీనటులు, టెక్నీ షియన్లకు థాంక్స్ అన్నారు.. ఎగ్జిక్యూ టివ్ ప్రొడ్యూసర్ గొట్టిపాటి సాయి మాట్లాడుతూ ఇండస్ట్రీ లోకి వచ్చి 30ఏళ్లు అయ్యిందని, 80కిపైగా చిత్రాలు చేశానని అన్నారు.. మే 12న వస్తున్న ఈచిత్రాన్ని ఆదరించాలని కోరుకుంటున్నానని అన్నారు.

# విజువల్ ఫీస్ట్‌లా 'ఆదిపురుష్' ట్రైలర్

పాన్ ఇండియన్ స్టార్ ప్రభాస్,కృతిసనోన్ సీతారాములుగా నటించిన సినిమా ఆదిపురుష్...సైఫ్ ఆలీఖాన్, సన్నీసింగ్, దేవదత్త వాగే, వత్సల్ సేన్, సోనాల్ చౌహాన్ ప్రధానపాత్రల్లో నటిం చిన చిత్రమిది.. ఓంరౌత్ దర్శకత్వం వహిస్తున్నారు.. ఈ మూవీ ట్రైలర్‌ను తాజాగా విడుదల చేశారు.అంచనాలకు భిన్నంగా ట్రైలర్ ఈ సారి అద్భుతం అనే టాక్ తెచ్చుకుంటోంది.. ఎఎంబి మాల్‌లోజరిగిన ట్రైలర్ ప్రివ్యూ కు మూవీ టీం హాజరైంది.. ట్రైలర్ విజువల్ వండర్‌గా ఉంది.. హనుమంతుడి కోణంలోసాగే కథలా ఈ ట్రైలర్ ఆరంభంలోనే కన్పిస్తోంది.. ఇదే నా రాముడి కథ..



ఆయన మనిషిగా పుట్టిన భగవంతుడైన మహనీయుడు. ఆయన జీవితం ధర్మానికి, సన్మార్గానికి నిదర్శ నం.. ఆయన నామం రాఘవ.. ఆయన ధర్మం, అధర్మానికి ఉన్న అహంకారాన్ని అంతం చేసింది.. ట్రైలర్‌ను బట్టిచూస్తే ఆదిపురుష్ రామాయణ కావ్యం మొత్తం కాకుండా కేవలం సీతా పహరణం ఎపిసోడ్‌ను మాత్రమే చూపించేలా కన్పిస్తోంది.. చివర్లో వచ్చిన రామ, రావణ యుద్ధానికి నేటి ఆధునిక టెక్నాలజీని జోడించినట్టు కన్పిస్తోంది.. ఇది సినిమాకు ప్రధాన బలంగా ఉండే అవకాశం ఉంది.. విజువల్స్ పరంగా సింప్లీ సూపర్బ్‌గా ఉన్నాయి.. మొదట్లో వచ్చిన విమర్శలకు ధీటైన జవాబుగావిజువల్ ఎఫెక్ట్స్ , గ్రాఫిక్స్ కన్పిస్తున్నాయి.. రాముడు ప్రభాస్, సీతగా కృతిసనోన్ జోడీ బాగుంది.. ఈఏడాది మోస్ట్ అవెయిటెడ్ మూవీగా ఉన్న ఈచిత్రం జూన్16న ప్రపంచ వ్యాప్తంగా రాబోతోంది.

**అక్కినేని నాగచైతన్య, వెంకట్ ప్రభు తెలుగు,. తమిళ చిత్రం కస్టడీ.. కృతిశెట్టి హీరోయిన్‌గా నటిస్తోంది. శ్రీనివాసా సిల్వర్ స్క్రీన్ పతాకంపై శ్రీనివాస చిట్టూరి ఈచిత్రాన్నినిర్మిస్తున్నారు.. పవన్‌కుమార్ సమర్పిసుతన్నారు.. మే 12న ఈచిత్రం విడుదల సందర్భంగా దర్శకుడు వెంకట్ ప్రభు మీడియాతో మాట్లాడారు.**

# ఆడియెన్స్ ఎక్సయిట్ అవుతారు



**కస్టడీ జర్నీ ఎలా స్టార్ట్ అయ్యింది?**

కోవిడ్ సమయంలో ఈ కథ ఆలోచన వచ్చింది.. అపుడే రాసుకున్నా.. ఈ కథ ఆలోచనకు స్ఫూర్తి మలయాళం సినిమా నయట్టు.. అయితే అందులో కమర్షియల్ ఎలిమెంట్స్ ఉండవు.. తెలుగు తమిళ ప్రేక్షకుల కోసం చేసినపుడు కమర్షియల్ ఎలిమెంట్స్ ఉండాలి.. పెద్ద ఆశయాతో ఉన్న ఒక సాధారణ కానిస్టేబుల్‌కథ చెప్పాలనేది ఆలోచన.. అలా రాయటం స్టార్ట్‌చేశాను.. అలా కస్టడీ పుట్టింది.. లవ్‌స్టోరీ లో ఒక పాట చూశాను.. అందులో నాగచైతన్య ఈ పాత్రకు సరిపోతాడని అన్పించింది.. నాగ చైతన్య కు కథచెప్పా... ఆయనకు నచ్చింది. అలాగే నిర్మాత శ్రీనివాసగారు జాయిన్ అయ్యారు.. ఆయనకు ఎప్పటి నుంచో తానుసినిమా చేయాలని ఉంది. అలా జర్నీ మొదలైంది.

**కస్టడీలో ప్రేమకథ ఉంటుందా?**

శివ ఒక చిన్న టౌన్ నుంచి వచ్చిన కానిస్టేబుల్.. తనకు కుటుంబం ఉంటుంది.అలాగే ప్రేమగా కూడ ఉంటుంది.. సినిమా శివకి వచ్చిన సమస్యతో మొదలౌతుంది.. తనది కాని సమస్యను తను ఎదుర్కొ వాల్సి వస్తుంది.. ప్రీ ఇంటర్వెల్ నుంచి క్లైమాక్స్ వరకు సినిమా ఎడ్జ్ ఆఫ్ సీట్ థ్రిల్లర్‌గా ఉంటుంది.. తెలుగు, తమిళ ఆడియెన్స్ అభిరుచికి తగ్గట్టుగా ఈచిత్రాన్ని రూపొందించాం.. ఇది యూనివర్సల్ సబ్జెక్టు.. అందరూ ఎంజాయ్ చేసేలా ఉంటుంది.స్క్రీన్‌ప్లే ఫాస్ట్ ఫీస్ట్‌గా ఉంటుంది.

**నాగ చైతన్య నటన గురించి?**

నాగచైతన్య అద్భుతమైన నటుడు. ఈచిత్రంలో కొత్త చై..ని చూస్తారు. నాసినిమాల్లో హీరోలని డిఫరెంట్‌గా చూపించటానికి ఇష్టపడతాను.. ఇందులో కూడ చై .చాలా కొత్తగాకన్పిస్తారు.. యాక్షన్‌ఉ చాలా యూనిక్‌గా డిజైన్ చేశాం.. అన్నీ ఫ్రెష్‌గా ఉంటాయి.

**కృతిశెట్టి పాత్ర గురించి?**

ఇందులో కృతి పేరు రేవతి... చాలా అద్భుతంగా చేసింది..తన పాత్ర కథలోకీలకంగా ఉంటుంది.నేను రాసుకున్న పాత్రకు తగ్గట్టుగా స్క్రీన్‌పై కన్పించింది..

**కొత్త ప్రాజెక్టుల గురించి?**

ఒక పెద్ద ప్రాజెక్టు ఉంటుంది.త్వరలోనే చెబుతాను.

# 'చత్రపతి'తో హిందీలో శ్రీనివాస్ బెల్లంకొండ స్టార్ అవుతాడు...

డైనమిక్ హీరో శ్రీనివాస్ బెల్లంకొండ, స్టార్ డైరక్టర్ వివి వినాయక్ దర్శకత్వంలోప్రముఖ నిర్మాణ సంస్థ పెన్ స్టూడియోస్‌లోరూపొందుతున్న చిత్రపతి తోబాలీవుడ్‌లోకి ఎంట్రీ ఇస్తున్నారు.. రాజమౌళి బ్లాక్‌బస్టర్ చత్రపతికి రీమేక్‌గా అదే టైటిల్‌తోఈచిత్రాన్ని హిందీలోతెరకెక్కించారు.. ఈనెల 12న ఈచిత్రం విడుదల కానుంది. తాజాగా యూనిట్‌మీడియాతో మాట్లాడింది.. దర్శకుడు వివి వినాయక్ మాట్లాడారు.. మంచి కథను అందించిన విజయేంద్ర ప్రసాద్‌గారికి కృతజ్ఞతలు అన్నారు.



రాజమౌళిగారు చత్రపతిని అద్భుతంగా తీశారన్నారు.. వారు చేసిన దాన్ని పాడుచేయకుండా ఐకానిక్ సీన్స్ షాట్‌స ఏమీ మార్చకుండా చాలా జాగ్రత్తగా చేశామన్నారు. ఏదన్నాచిన్నమార్పు ఉన్నా ప్రసాద్‌గారితో మాట్లాడి చాలాజాగ్రత్తగా చేశామని తెలిపారు.. సాయి సినిమాలన్నీ నార్త్‌లో బాగా ఆడాయని, ఆ నమ్మకంతో పెన్‌స్టూడియోస గడా గారు ఈసినిమా చేశారన్నారు.. బెల్లంకొండ సురేష్‌గారు మాకు బ్యాన్‌బోన్ అన్నారు.. ఈచిత్రంతో సాయిచాలా పెద్ద హీరోగా హిందీలోనిల బడతాడని అన్నారు. కార్యక్రమంలో బెల్లంకొండ సురేష్ మాట్లాడుతూ, అరవై కోట్లుతో పెన్ స్టూడియోస్ లాంటి నిర్మాణ సంస్థ మా అబ్బాయితో సినిమా చేయటం తండ్రిగా నేను ఎంతో గర్వపడే విషయం అన్నారు. నార్త్‌లో చాలా అద్భుతంగా ప్రమోట్ చేస్తున్నారని అన్నారు. కచ్చితంగా అందరూ ఎంజాయ్ చేస్తారని అన్నారు.

## మందారంతో హెయిర్ ప్యాక్స్



జుట్టు ఆరోగ్యం కోసం కొబ్బరినూనె వాడుతుంటాం. అయితే మందార పూలతో చేసే ప్యాక్‌లు కురుల్ని బలంగా చేస్తాయి. వారానికోసారి అయినా, జుట్టు కోసం మనకు అందుబాటులో ఉండే మందారాలతో హెయిర్ ప్యాక్స్ తయారుచేసుకోవచ్చు. మందారం ప్యాక్స్‌తో జుట్టు మరింత ఆరోగ్యకరంగా ఉంటుంది.

- సూర్యకాంతిలో ఎండబెట్టిన పది మందారం పూలను తీసుకోవాలి. కొంచెం కొబ్బరి నూనెను గోరు వెచ్చగా వేడి చేసి అందులో పూలను వేయాలి. వీటికి మెంతులు జతచేసి మిక్స్ చేయాలి. రాత్రంతా అలాగే ఉంచాలి. మరుసటి రోజు ఉదయాన్నే ఇందులోకి రెండు టేబుల్ స్పూన్ల ఆయుదం నూనె కలపాలి. ఈ మిశ్రమాన్ని జుట్టు కదుళ్లకు తగిలేట్లు పట్టించాలి దీనివల్ల జుట్టు పెరుగుతుంది.
- రెండు మందారాలు, ఏడు మందారం ఆకులను గ్రైండ్ చేసుకోవాలి. ఆ పేస్ట్‌లోకి గోరు వెచ్చగా కాచిన మూడు టేబుల్ స్పూన్ల కొబ్బరి నూనె వేయాలి. దీనికి మూడు టేబుల్‌స్పూన్ల ఉసిరిపొడిని జతచేయాలి. ఈ మిశ్రమాన్ని పట్టిస్తే జుట్టు మృదువుగా తయారవుతుంది. జుట్టులో ఇన్‌ఫెక్షన్స్, చుండ్రు ఉన్నా తొలగిపోతాయి
- టేబుల్ స్పూన్ మెంతుల్ని మంచి నీళ్లలో నానబెట్టాలి. ఉదయాన్నే ల ేచాక పది మందారం పూలతో కలిపి మెంతులనూ పేస్ట్‌చేయాలి అందులోకి అరకప్పు మజ్జిగ వేసి ఆ పేస్ట్‌ను జుట్టుకు పట్టించుకుంటే. జుట్టురాలే సమస్య తగ్గిపోతుంది.
- పదిహేను మందార పూలను పేస్ట్ చేసి అందులోకి అరకప్పు గోరింటాకు పొడి, కాసింత పెరుగు కలపాలి. ఆ మిశ్రమాన్ని జుట్టుకు పట్టించాలి. ఇలా చేయడం వల్ల తెల్ల వెంట్రుకలు రాకుండా నివారించొచ్చు. ❑

## మహిళలు వ్యాపారంలో రాణించాలంటే..



ఇంటి అలంకరణ వస్తువులంటే మన కంటికి ఇంపుగా కనిపించడమే కాదు.. ఇంటికీ సరికొత్త హంగులద్దాలి.. అలాంటి ఇంటీరియర్స్‌కి హస్తకళలతో హంగులద్ది ఎంతోమంది వినియోగదారుల్ని ఆకట్టుకుంటున్నారు కోల్‌కతాకు చెందిన అదితి మురర్కా. ప్రయాణాలంటే మక్కువ చూపే ఆమె. తాను వెళ్లిన ప్రదేశానికి చెందిన ప్రత్యేకతను ఇట్టే పసిగడతారు. ఆసియా వ్యాప్తంగా వివిధ దేశాల్లో పర్యటించిన ఆమె.. అక్కడి హస్తకళా నైపుణ్యాలకు ముగ్ధులయ్యారు. ఈ ఆలోచనతోనే ఈశాన్య రాష్ట్రాల్లోని హస్తకళలకు ఇంటీరియర్స్ రూపంలో జీవం పోస్తున్నారామె. కిచెన్ నుంచి డైనింగ్ దాకా.. ఫర్నిషింగ్ నుంచి హోమ్ ఆక్సెసరీస్ దాకా తన క్రియేటివిటీకి పదునుపెడుతూ, హస్తకళా నైపుణ్యాలను జత చేస్తూ ఆకర్షణీయమైన ఇంటీరియర్ ఉత్పత్తుల్ని తయారుచేస్తోంది. మహిళలు వ్యాపారంలో రాణించాలి అంటున్న అధితి వ్యాపార ప్రయాణం గురించి తెలుసుకుందాం..

కోల్‌కతాకు చెందిన అదితి.. వృత్తిరీత్యా తన భర్తతో కలిసి సింగపూర్‌లో స్థిరపడ్డారు. ఆమెకు ప్రయాణాలంటే మక్కువ. ఈ క్రమంలో ఉద్యోగం నుంచి విరామం దొరికిన ప్రతిసారీ తన భర్తతో కలిసి కంబోడియా, వియత్నాం, ఇండోనేషియా, మలేషియా, థాయ్‌ల్యాండ్, ఫిలిప్పీన్స్.. వంటి దేశాల్ని సందర్శించేవారామె.

**ఆ కళల స్ఫూర్తితో..** చాలామంది ప్రయాణాలంటే సరదా కోసమే చేస్తుంటారు. కానీ అదితికి తాను వెళ్లిన చోట్లలో ఉన్న ప్రత్యేకతల్ని పసిగట్టడం అలవాటు. ఈ క్రమంలోనే తాను పర్యటించిన ప్రాంతాల్లో ఉన్న ప్రత్యేకమైన హస్తకళలు క్రాఫ్ట్స్.. వంటి చేతి వృత్తులు ఆమెను ఆకట్టుకున్నాయి. ఇవి చూసినప్పుడు ఈశాన్య రాష్ట్రాల్లోని చేతి వృత్తి నైపుణ్యాలే తన మదిలో మెదిలాయని చెబుతోందామె. 'నేను సింగపూర్‌లో ఓ ఫ్యాషన్ సంస్థతో కలిసి పనిచేస్తున్నప్పుడు.. అక్కడి హస్తకళా నైపుణ్యాల గురించి నాకు పూర్తి అవగాహన ఏర్పడింది. అయితే నాకు ఇంటీరియర్ వ్యాపారం ప్రారంభించాలన్న ఆలోచన ఎప్పట్నుంచో ఉంది. దీనికి ఈశాన్య రాష్ట్రాల్లోని హస్తకళల్ని జోడిస్తే ఎక్కువమంది వినియోగదారుల్ని ఆకట్టుకోవచ్చనిపించింది. ఆ ఆలోచనే 2019లో 'నెస్టేషియా' అనే సంస్థకు బీజం వేసింది. నా భర్త అనురాగ్‌తో కలిసి అదే ఏడాది నా వెంచర్‌ని ప్రారంభించా.. అంటూ చెప్పుకొచ్చింది అదితి.

**పదివేలకు పైగానే..** ఇంటి అలంకరణలో భాగంగా తాము తయారుచేసే ప్రతి వస్తువూ ఇంటికి ప్రత్యేకంగా మార్చేయాలన్న లక్ష్యం తోనే రూపొందిస్తున్నాంటున్నారు అదితి. 'మేక్ హోమ్ స్పెషల్ అనేది మా సంస్థ నినాదం. అంటే. మేం తయారుచేసే ప్రతి వస్తువూ ఇంటికి ప్రత్యేకంగా మార్చేయాలనేది దీని వెనకున్న ముఖ్యోద్దేశం. ఈ క్రమంలో డైనింగ్, కిచెన్, డెకార్ పీసెస్, ఫర్నిషింగ్ వస్తువులు బాత్‌రూమ్ యాక్సెసరీస్ వంటివి తొలుత అందుబాటులోకి తీసుకొచ్చాం. ఇందులో భాగంగా ఆయా వస్తువులపై హ్యాండ్‌ప్రింటెడ్, హ్యాండ్ క్రాఫ్ట్స్ డిజైన్స్‌తో హంగులద్దాం. ఇక వీటితో పాటు సోఫా-బెడ్‌కు అందాన్నిచ్చే కుషన్స్, రగ్గులు.. వంటివివిభిన్న హ్యాండ్ వర్క్, ఎంబ్రాయిడరీ, బొహో స్టైల్స్‌తో డిజైన్ చేసినవి. చేనేత-జ్యూట్.. వంటి మెటీరియల్‌తో తయారుచేసినవి మా వద్ద లభ్యమవుతున్నాయి. ఇక సంస్థను విస్తరించే క్రమంలో ఇలాంటి ఇంటీరియర్స్‌తో పాటు ఫ్యాషనబుల్ బ్యాగ్స్, బ్యూటీ యాక్సెసరీస్, గిఫ్ట్ బాక్సులు, ఇతర స్టేషనరీ ఐటమ్స్‌ని కూడా మా సంస్థలో భాగం చేశాం. ఇలా ఇప్పటివరకు సుమారు పది వేలకు పైగా విభిన్నమైన, ప్రత్యేకమైన అలంకరణ వస్తువుల్ని, ఇతర యాక్సెసరీస్‌ని అందు బాటులోకి తీసుకొచ్చాం. అలాగే వినియోగదారుల అభిరుచుల్ని బట్టి ఆయా ఇంటి అలంకరణ వస్తువుల్ని తయారుచేస్తున్నా. అంటున్నారీ బిజినెస్ ఉమెన్.





**తయారీ నుంచి ప్యాకింగ్ దాకా ...** తమ అలంకరణ వస్తువులతో ఆకట్టుకోవడమే కాదు.. వాటి తయారీ నుంచి ప్యాకింగ్ దాకా.. ప్రతి దశలోనూ పర్యావరణహితమైన ముడి సరుకుల్నే వాడుతున్నామంటున్నారు అదితి. వీటి తయారీలో ఉపయోగించే ముడి పదార్థాలన్నీ స్థానికంగా దొరికే సహజసిద్ధమైన మెటీరియల్‌నే ఎంచుకుంటున్నాం. అలాగే ప్యాకింగ్ విషయంలోనూ సహజ సూత్రాన్నే పాటిస్తున్నాం. ఈ క్రమంలో కాటన్-కార్డ్‌బోర్డ్ తుక్కు రీసైక్లింగ్ చేసి తయారుచేసిన బాక్సుల్లో.. ఉత్పత్తుల్ని ఆకర్షణీయంగా ప్యాక్ చేసి వినియోగదారులకు అందిస్తున్నాం. ఇక ఆయా చేతి వృత్తి కళాకారులకు సమకాలీన డిజైన్లు. అంశాల్లో నైపుణ్యాలు పెంచడానికి మా బృందం ప్రత్యేక శిక్షణ తరగతులు సైతం నిర్వహిస్తోంది. అంటోన్న ఈ బిజినెస్ లేడీ.. మహిళలు వ్యాపారంలో రాణించాలంటే తమలో ఉన్న భయాల్ని సందేహాల్ని తరిమేయాలంటున్నారు. ❑

## రాజీనామా చేసేముందు జాగ్రత్తలు..

చేసుకోబోయే వారికి నచ్చలేదనో.. కుటుంబం, ఆఫీసు రెండు బాధ్యతలతో సతమతమవుతున్నామనో, పిల్లలను చూసుకోవాలనో.. సాధారణంగా మనం ఉద్యోగాలకు దూరమవుతుంటాం. కారణమేదైనా.. రాజీనామా చేసేముందు ఈ అంశాలను మాత్రం ఓ సారి పరిశీలించుకోండి.

- రాజీనామాకు కారణం.. భర్తకు నచ్చుపోవడం అనుకుందాం. మరి అప్పటి దాకా చదివిన చదువు, కెరియర్, సాధించిన నైపుణ్యాలు.. అన్నీ పక్కన పెట్టేయడం సబబేనా అని ఆలోచించుకోండి. ఉద్యోగమంటే అన్నిసార్లూ సంపాదన కోసమే కాదు. మీకంటూ లక్ష్యాలుంటే వాటిని వివరంగా చెప్పండి. ఏమో! మీ అభిప్రాయం విన్నాక వాళ్లే మనసు మార్చుకోవచ్చు. పిల్లల విషయంలోనూ ప్రత్యామ్నాయాలు దొరుకుతాయేమో ఆలోచించండి.
- ఆఫీసు వాతావరణం నచ్చకా ఈ నిర్ణయం తీసుకునేవారు చాలామందికి అదే కారణమైతే. వేరే ఉద్యోగం చూసుకున్నాకే రాజీనామా గురించి ఆలోచించండి. ఇక్కడ మీరు గుర్తించాల్సిన విషయమేమిటంటే. వేరే చోటా ఇలాంటి పరిస్థితి ఉండొచ్చు. అప్పుడే చేస్తారు? కాబట్టి, పైవాళ్ల ద్వారానో, హెచ్‌ఆర్ విభాగం ద్వారానో సమస్యను పరిష్కరించుకునేందుకు ప్రయత్నించండి. అప్పటికీ ఫలితం లేకపోతే ఉద్యోగం వదలడం గురించి ఆలోచించండి. ప్రయత్నం మాత్రం తప్పనిసరి.
- ఇక కొనసాగే ప్రసక్తే లేదు అంటారా! మరి తర్వాతేంటి? ఆలోచించుకున్నారా! అప్పటిదాకా వృత్తిపనితో నిండిపోయే సమయం మిగిలిపోతుంది. కొద్దిరోజులు విశ్రాంతి తీసుకున్నా. తర్వాత ఏమీ తోయకపోవచ్చు. పైగా నెలనెలా కొంత డబ్బు చేతికొస్తుంది. అది రాకపోయినా ఫర్లేదా అన్నదీ ఆలోచించుకోవాలి.
- ఉద్యోగమున్నప్పుడు మీకంటూ డబ్బులుంటాయి. ఇంట్లో వాళ్లకి ఇచ్చినా.. సరదా ఖర్చులు చేసుకున్నా అడ్డు ఉండకపోవచ్చు. కానీ ఆపై అది కొనసాగకపోవచ్చు. ఇంకా.. తర్వాత తిరిగి మీరు చేరాలనుకున్నా.. అప్పుడు అవకాశం దొరక్కపోవచ్చు. కాబట్టి, మీ పైవాళ్లు ముఖ్యంగా మిమ్మల్ని అర్థం చేసుకుంటారన్న వాళ్లతో మాట్లాడండి. పరిష్కారం దొరకొచ్చు. ఒక్కోసారి వాళ్లే ప్రత్యామ్నాయ మార్గాలూ సూచించొచ్చు. వీలైతే దీర్ఘకాలిక సెలవు తీసుకోండి. ప్రశాంతంగా ఆలోచించి ఆపైనా అలాగే అనిపిస్తేనే.. అప్పుడు రాజీనామా పత్రం ఇవ్వండి. ❑




### చెలి చిట్కా

ప్లాస్టిక్ వస్తువులకు అంటిన నూనె మరకలు వదలాలంటే వంటసోడాలో నీళ్లు కలిపి ఆ మిశ్రమంతో రుద్ది కడిగితే సరి. ❑

## వేసవిలో శక్తినిచ్చే పానీయాలు

మండే ఎండల నుంచి మనల్ని మనం కాపాడుకోవడానికి బోలెడు సహజ సిద్ధమార్గాలున్నాయి. అందులో ఒకటి చల్లటి పానీయాలు తీసుకోవడం. ఇవి దాహార్తి తీర్చడంతో పాటు శరీరం డీహైడ్రేషన్‌కు గురికాకుండా చూస్తాయి. అందరికీ అందు బాటులో ఉంటే ఆ రసాలు/ పానీయాలు ఏంటో చూద్దామా..



**ఆమ్ పన్నా...**

మామిడికాయను ఉడికించి ఆ రసంలో చల్లటి నీళ్లను కలిపి కాస్తంత జీలకర్ర పొడి, ఉప్పు వేసి దీన్ని తయారు చేసుకోవాలి. ఇది శరీరానికి చలువ చేస్తుంది. కావాలనుకుంటే చక్కెర వేసుకోవచ్చు. దీంట్లో బోలెడు ఎలక్ట్రోలైట్స్ ఉంటాయి. ఇవి తక్షణ శక్తిని అందిస్తాయి.

**వెలగపండు జ్యూస్..**

ఈ పండు గుజ్జులో విత్తనాలను తీసేయాలి. ఇందులో చల్లని నీళ్ల పోసి చేత్తో రసం తీయాలి లేదా మిక్సీ పట్టాలి. ఈ రసాన్ని వడకట్టుకోవాలి. ఇప్పుడు మరికొన్న నీళ్ల కలిపి చిక్కటి ద్రవంలా చేసుకోవాలి. కావాలనుకుంటే చక్కెర వేసుకోవచ్చు. ఎందుకంటే ఇది సహజంగానే తియ్యగా ఉంటుంది. ఇప్పుడు దీన్ని ఓ పెద్ద పాత్రలో పోసి, ఐసు ముక్కలు, పుదీనా ఆకులు వేసి మరికొన్ని నీళ్ల కలిపి గ్లాసుల్లో పోసి సర్వ్ చేసుకుంటే తియ్యతియ్యటి పోషకాల వెలగపండు జ్యూస్ రెడీ. పండు అందుబాటులో లేకపోతే దీని సిరప్ బజారులో దొరుకుతుంది. ఈ సిరప్‌ను చల్లని నీళ్లలో తీసుకుంటే చాలు.





ఇది శరీరానికి చాలా మేలు చేస్తుంది. వీటతోపాటు నిమ్మరసం నీళ్ల, కొబ్బరినీళ్ల, ఓఆర్ఎస్ ద్రావణం.. ఇవీ మేలు చేసేవే.

**సత్తు డ్రింక్..**

ఇదొక చల్లటి సంపూర్ణ పానీయం. దీంట్లో ప్రొటీన్లు, క్యాల్షియం, ఐరన్ దండిగా ఉంటాయి. రోజూ ఈ పానీయాన్ని తాగితే ఉత్సాహంగా ఉంటారు. వేయించిన శనగల పిండినే సత్తుగా పిలుస్తాయి. గ్లాసు నీటిలో రెండు చెంచాల సత్తు పిండి, చెంచా చక్కెర, రెండు చిటికెల జీలకర్ర పొడి వేసి, కొద్దిగా నిమ్మరసం పిండి, తగినన్ని నీళ్ల పోసి బాగా కలపాలి. అంతే సత్తు డ్రింక్ సిద్ధం. దీంట్లో పుదీనా ఆకులు వేసి తాగితే ఆహా అనకుండా ఉండలేరు. దీన్ని తీపిగా కాకుండా ఉప్పు వేసి కూడా చేసుకోవచ్చు. అధిక వేడిమి నుంచి ఈ జ్యూస్ చల్లదనాన్ని అందిస్తుంది. తాగితే రోజంతా శరీరం తాజాగా ఉంటుంది. ఇది ఆకలిని కూడా కలిగిస్తుంది.

**మజ్జిగ..** దీంట్లో ప్రొటీన్లు, క్యాల్షియం, విటమిన్ బి12 మెండుగా ఉంటాయి. కప్పు పెరుగులో రెండు కప్పుల నీళ్ల పోసి తగినంత జీలకర్ర పొడి, నల్లుప్పు, చిటికెడు ఉప్పు వేసి బాగా గిలక్కొట్టి తాగితే సరి. రుచికరమైన మజ్జిగ సిద్ధం. దీని నతచూతాగుతూ ఉంటే శరీరానికి కావాల్సిన పోషకాలు అందుతాయి. శక్తి కోల్పోకుండా ఉంటారు. ❑



## ఎండల్లో మెరిసే..

ఎండలు బాగా పెరిగి పోయాయి కదా! బయటకు వెళ్లొచ్చా మంటే వేడిక చర్మం నల్లబడటం, మెరుపును కోల్పోవడం, చెమట కారణంగా అలర్జీలు.. ఎన్ని సమస్యలో! ఈ పూతలను వేయండి.. వాటి నుంచి తప్పించుకోవచ్చు.

- రెండు చెంచాల చొప్పున గులాబీ రేకల పొడి, గంధం తీసుకొని, వాటికి తగినన్ని రోజ్‌వాటర్, పావు స్పూను తేనె, చిటికెడు పసుపు చేర్చాలి. వీటిని బాగా కలిపి ముఖానికి మెడకీ పట్టించి, 15 నిమిషాలయ్యాక కడిగేయండి. ముఖం చక్కగా, మృదువుగా తయారవుతుంది.
- రెండు స్పూన్ల బియ్యప్పిండికి స్పూను తేనె, తగినన్ని పాలు కలిపి కడిగిన ముఖానికి రాయాలి. ఆరాక కొద్దికొద్దిగా తడిచేసుకుంటూ ముఖాన్ని రుద్ది కడిగేస్తే సరి. మృతకణాలు తొలగడంతోపాటు ఎండ వేడికి నల్లబడిన చర్మం తిరిగి కాంతులీనుతుంది.
- . చల్లారిన గ్రీన్‌టీ రెండు స్పూన్లు, టేబుల్ స్పూను చొప్పున పాలు, కోకో పౌడర్ తీసుకుని బాగా కలపాలి. దీన్ని ముఖానికి పట్టించి 15 నిమిషాలు ఉంచి కడిగేయాలి. దీనిలోని యాంటీ ఇన్‌ఫ్లమేటరీ, యాంటీ ఆక్సిడెంట్ గుణాలు చర్మానికి పోషణనివ్వడంతోపాటు దద్దుర్లు, కమలడం వంటి వాటినీ దూరం చేస్తాయి. ❑



## మహా సరస్వతి

ఆధ్యాత్మికం

దేవీ నవరాత్రులలో మూలానక్షత్రం రోజున మహాసరస్వతీని అర్చించడం శాస్త్రీయ సంప్రదాయం. బ్రహ్మను గూర్చి తపస్సు చేసి వరాలను పొందిన శుంభనిశుంభులు ఇంద్రుడిని, దిక్పాలకులను పరాజితులను చేయడం, దేవతలు అమ్మవారిని శరణువేడడం, ఆదిశక్తి మహాసరస్వతిగా అవతరించి ఆ రాక్షసులను వధించడం దేవీ సప్తశతి ఉత్తర చరిత్రలో కనిపిస్తుంది. శుంభ నిశుంభులు రజస్తమోగుణాలకు, అహంకార మమకారాలకు ప్రతీకలు, అసురీభావాన్ని అణిచివేసే ప్రయోజ నానికై సత్వగుణ ప్రధానంగా మహా సరస్వతి అవతరించింది. అంతటా ఉన్నది ఒక్కటే. అదే అనేకంగా మారింది. ఏ ప్రయోజనాన్ని ఆశించి సాధకులు ధ్యానిస్తారో తదనుగుణమైన రూపంలో ఆది శక్తి అవతరిస్తుంది. ఇక్కడ శుంభని శుంభుల దౌర్జన్యాలను నిలువరించా ల్సిందిగా దేవతలు ధ్యానించడం వల్ల అమ్మవారు మహా సరస్వతి రూపంలో దర్శనమిచ్చింది. ఇది దేవతల అందరి సమష్టి ఆశయం. అందుకే ఆమె సమష్టి దైవతత్వంగా చెప్పబడింది. ఈ సమష్టి తత్వాన్నే అపరాజితగా చెబుతారు. చంచలత, అభద్రతాభావన మనస్సు స్వభావం. వాటిని అహం కార మమ కారాలు ఆక్రమిం చాయి. బుద్ధి ప్రబోధనతో చాంచ ల్యాన్ని, రాక్షసత్వాన్ని అధిగమించడం సాధనాలక్ష్యం. ఆ లక్ష్యం వైపు నడిపిం చేది మహాసరస్వతీ ఉపాసన. ఆత్మావలోకం, చింతనాపరత, ధ్యానం వీటివల్ల అమ్మ సమగ్రతత్వాన్ని దర్శించడం సాధ్యపడుతుంది. భద్రలోకం నుండి భవ్యలోకం వరకు సాగే సాధకుని ప్రస్థానంలో మహాసరస్వతి ఆరాధన మంగళప్రదమైన ఆలోచనలను జాగృతం చేసి, బుద్ధిని ప్రచోదన చేస్తుంది. మహాసరస్వతి కృపాకటాక్షాలు పొందిన వారు ఋషులు, బ్రహ్మజ్ఞానులు అవుతారు అంటుంది మేధాసూక్తం. ❑



## చాడీలు ప్రోత్సహించొద్దు..

కొంతమంది పిల్లలు తోటి పిల్లలపై చాడీలు చెబుతారు. ఇంట్లో వాళ్లపైనా ఫిర్యాదులే. ఈ అలవాటు చిన్నప్పుడే దూరం చేయాలంటున్నారు మానసిక నిపుణులు. దీన్ని ఖండించకపోతే అందరినీ విమర్శించడమే అలవరుచుకుం టారు.

**అక్క కొడుతోందంటూ..** తోబుట్టువులు తాము కోరిన బొమ్మలు ఇవ్వకపోతే తల్లికి ఫిర్యాదు చేస్తారు. మరికొందరు ఏకం అక్క కొడుతోందంటూ అబద్ధం చెబుతారు. అప్పుడే తల్లి తమను సమర్థిస్తుందని నమ్ముతారు. చిన్నవాడుకదా అంటూ..చాడీలు చెబుతున్న వారికి పెద్దవాల్లు మద్దతిస్తే దాన్నే పిల్లలు కొనసాగిస్తారు. ఈ అలవాటును ప్రోత్సహించకుండా విషయాన్ని గుర్తించి, అబద్ధం చెప్పిన చిన్నారులకు అది తప్పు అని వివరించాలి. ఇద్దరూ కలిసి ఆడుకోవాలని చెప్పాలి. క్రమేపీ పిల్లలు తోబుట్టువులను ప్రేమిస్తారు.



**సమస్య ఉంటే..** పిల్లలు ఆడుకుంటున్నప్పుడు చిన్నచిన్న గొడవలొస్తుంటాయి. గోరంతది కొండంతగా మార్చి వాల్లు పెద్ద వాళ్లకు చెబుతుంటారు. దాన్ని పూర్తిగా ఆలకించాలి. లేదంటే తాము చెప్పింది వినడం లేదనే ఒత్తిడికి గురవుతారు. ముందుగా సమస్యను గుర్తించాలి. దాన్ని పరిష్కరించుకోవడం ఎలాగో నేర్పాలి. ఇది ఫిర్యాదులను తగ్గించుకోవడమే కాకుండా, పరిష్కరించుకోవడం కూడా నేర్పుతుంది.

**విమర్శ..** అమ్మానాన్నలు, చుట్టుపక్కల వారి నుంచి పిల్లలు ఫిర్యాదులు చెపపడం నేర్చుకుంటారు. ఇట్లో ప్రతి చిన్న విషయానికీ ఫిర్యాదులు చేసుకోవడం, లేదా బయటి వరిని నిత్యం విమర్శిస్తూ మాట్లాడుకోవడం వింటే, తామూ అలానే ప్రవర్తించడానికి ప్రయత్నిస్తారు. అందుకే పిల్లలెదుట పెద్దవాళ్ల ప్రవర్తన హుందాగా ఉండాలి. అప్పుడే చిన్నారులూ. మంచి వ్యక్తులుగా ఎదుగుతారు. ఎందుటి వారిని విమర్శనాత్మక దృష్టితో చూడకుండా సానుకూలంగా ఆలోచించడం నేర్పాలి. ❑

## కొలెస్ట్రాల్ అదుపులో..

పుట్ట గొడు గుల్లో కెలొరీలు, పిండి, కొవ్వు పదార్థాలు తక్కువ. ఇందులో పీచు పదార్థం ఎక్కువగా ఉంటుంది. ఇవి కొలెస్ట్రాల్ స్థాయులు అదుపులో ఉంచి గుండెని ఆరోగ్యంగా ఉంచు తాయి. బరువు తాగ్గాలనుకునే వారు వీటిని తినడం మంచిది.

- మష్రూమ్స్‌లో విటమిన్- సి అధికంగా ఉంటుంది. ఇది శరీరంలోని హాని కలిగించే ఫ్రీ రాడి కల్స్‌ను తొలగించడంలో సహాయ పడు తుంది. వీటిని తినడం వల్ల మధుమేహం మచ్చే ముప్పు తక్కువగా ఉంటుంది.
- పొటాషియం, మెగ్నీయం ఖనిజాలు పుట్ట గొడుగు ల్లో ఎక్కువగా ఉం టాయి. ఇవి రక్తపోటును క్రమబద్ధీకరించి, ఎముకలు బలంగా మారడానికి ఉపయోగపడతాయి.
- ఇందులో సెలీ నియం సమృద్ధిగా ఉండడం వల్ల రోగనిరోధకశక్తి పెరుగుతుంది. అంతేకాకుండా ఇదిథైరాయిడ్ గ్రంథి పనితీరునూ మెరుగుపరుస్తుంది.
- పుట్టగొడుగుల్లోని కాపర్ ఎర్ర రక్తకణాలు పెరగడానికి తోడ్పడుతుంది. రక్తప్రసరణ సక్రమంగా జరిగేలా చూస్తుంది.





# భద్రం బికేర్‌ఫుల్‌బ్రదరూ!

## కోహ్లీకి రవిశాస్త్రి హెచ్చరిక

**న్యూఢిల్లీ:** టీమిండియా మాజీ కెప్టెన్ విరాట్‌కోహ్లీకి మాజీ హెడ్‌కోచ్ రవిశాస్త్రి కీలక హెచ్చరికలుచేసాడు. మైదానంలో జాగ్రత్తగా ఉండాలని సూచించాడు. కెమేరాలన్నీ కోహ్లీచుట్టూనే ఉంటాయని, డ్రెస్సింగ్‌రూమ్‌కువెళ్లేవరకూ జాగ్రత్తగా నడుచుకోవాలన్నాడు. ఐపిఎల్ 2023సీజన్‌లోభాగంగా లక్నో సూపర్‌ఝెయింట్స్‌తోజరిగిన మ్యాచ్ అనంతరం కోహ్లీ గౌతమ్ గంభీర్‌ల వాగ్యుద్ధం వైరల్ అయిన సంగతి తెలిసిందే. ఈసంఘటనపై కోహ్లీ, ధోనీఇలకు కొన్ని సూచనలు చేయాలనుకుంటున్నా, మహేంద్రసింగ్‌దోనీకి ప్రత్యేకించి చెప్పాల్సిన అవసరం లేదు. ఆతను పక్కాప్రొఫెషనల్. ధోనీ ఎక్కడుంటే అక్కడ కెమేరాలు ఉంటాయన్న అంశం ఆతనికి బాగా తెలుసు. క్రికెట్ రంగానికి ఆతడుచేసిన సేవలకు దక్కిన గుర్తింపు అది. సచిన్‌టెండూల్కర్‌కూడా అంతే సచిన్ ఎక్కడుంటే కెమేరాలన్నీ అటువైపే తిరుగుతాయి. ఈ ఇద్దరిలాగే కోహ్లీకూడా ఈ విషయం గుర్తించాలి. ప్రతినిమిషం అప్రమత్తంగా ఉండాలని రవిశాస్త్రిసూచించాడు. మ్యాచ్ అయిపోయాకా కూడా కెమేరాలన్నీ తనవైపే ఉన్నాయన్నది గుర్తిస్తే చాలు. మన మాటలు చేతలు అదుపులో ఉంటాయి. కెమేరాలద్వారామనం జనాల మనసులు గెలుచుకోవచ్చు. ఎందరికో ఆదర్శంగా మారవచ్చని తెలిపాడు. అలాగే ఒక్కరోజులోనే విలన్‌గా కూడా మారవచ్చని కాబట్టి కోహ్లీ జాగ్రత్తపడితే బెటర్ అన్నాడు.

# స్టార్‌పేసర్ జోఫ్రా ఆర్చర్ స్వదేశానికి పయనం



**ముంబయి:** ఐపిఎల్‌సీజన్‌లో ముంబయి ఇండియన్స్‌కు గట్టిషాక్ తగిలింది. ఆజట్టు స్టార్‌పేసర్ జోఫ్రా ఆర్చర్ ఐపిఎల్ 16 సీజన్‌లో మిగిలిన మ్యాచ్‌లకు దూరం అయ్యాడు. ఆర్చర్ ఇంకా పూర్తిస్థాయి ఫిట్‌నెస్ సాధించకపోవడంతో స్వదేశానికి తిరుగుముఖం పట్టాడు. ఆతడి స్థానంలో ఇంగ్లండ్ ఆల్‌రౌండర్ క్రిస్ జోర్డాన్‌ను జట్టులోకి తీసుకుంటున్నట్లు ముంబయి ఇండియన్స్ ట్విట్టర్‌ద్వారా వెల్లడించింది. క్రిస్ జోర్డాన్‌తో ముంబయి రెండుకోట్లకు ఒప్పందం చేసుకుంది. అయితే ఈసీజన్‌లో ఆర్చరన ఆశించినమేకు రాణించలేకపోయాడు. ఐదు మ్యాచ్‌లు ఆడి 9.50 ఎకానమీతో రెండు వికెట్లు మాత్రమే తీసాడు. 2016లో ఐపిఎల్ అరంగేట్రంచేసిన క్రిస్ జోర్డాన్ వివిధ సీజన్లలో ఆర్సీబీ సన్‌రైజర్స్ హైదరాబాద్, పంజాబ్‌కింగ్స్, చెన్నై సూపర్‌కింగ్స్ జట్ల తరపున ఆడాడు. మొత్తం 28 మ్యాచ్‌లు ఆడి 9.32 ఎకానమితో 27 వికెట్లుతీసాడు. ముంబయి ఇండియన్స్‌పరంగా ఈసీజన్‌లో ఇప్పటివరకూ 10 మ్యాచ్‌లు ఆడ ఇఐదు విజయాలు ఐదు ఓటములతో పాయింట్లపట్టికలో ఎనిమిదోస్థానంలో ఉంది.

# ధోనీ వచ్చే ఐపిఎల్‌లో కూడా ఆడటం ఖాయం: సురేష్ రైనా

**చెన్నై:** చెన్నై సూపర్‌కింగ్స్ కెప్టెన్ మహేంద్రసింగ్ ధోనీ ఈ ఏడాదే ఐపిఎల్‌కి రిటైర్మెంట్ ప్రకటిస్తాడని కొన్నిరోజులుగా అందుతున్న ఊహాగానాలపై ఆతనికి అత్యంత సన్నిహితుడు అయిన క్రికెటర్ సురేష్‌రైనా అసలు వాస్తవం బయటపెట్టాడు. ధోనీ వచ్చే ఏడాదికూడా ఐపిఎల్‌లో ఆడతాడని ధీమా వ్యక్తంచేసాడు. ఇటీవలే చెన్నైలోని చేపాక్‌స్టేడియంలో ముంబయి ఇండియన్స్‌తో మ్యాచ్ ఢీకొట్టింది. చెన్నై విజయం సాధించగా ఆ మ్యాచ్‌కి కామెంటేటర్‌గా రైనా వ్యవహరించాడు. ధోనీతోకలిసి చేపాక్ స్టేడియంలోరైనా మాట్లాడుతూ కనిపించాడు. ఆ టైమ్‌లో ధోనీ తన రిటైర్మెంట్‌గురించి చెప్పిన వ్యాఖ్యల్ని రైనా బహిర్గతంచేసాడు. ఐపిఎల్ టైటిల్ గెలిచిన తర్వాత మరో ఏడాదికూడా తాను ఐపిఎల్ ఆడతానని ధోనీ నాతో చెప్పాడు. ధోనీ మంచి ఫిట్‌నెస్‌తో కనిపిస్తున్నాడు. అలాగే చెన్నై టీమ్ కాంబినేషన్‌కూడా బాగుంది. అన్నింటికీ మించి చాలామంది ఆటగాళ్లు ధోనీనుంచి చాలా అంశాలను నేర్చుకుంటున్నారని కానీ ఆతని శరీరం ఏమేరకు సహకరిస్తుందనేదానిపై ఐపిఎల్ భవిష్యత్తు ఉంటుందని, తాను ధోనీతో మాట్లాడిన తర్వాత అర్థమయింది ఏమిటంటే కచ్చితంగా మరో ఏడాది ఐపిఎల్‌లో ఆడతాడని రైనా తెలిపాడు. ఈసీజన్‌లో ఇప్పటివరకూ 11 మ్యాచ్‌లు ఆడిన చెన్నై జట్టు ఆరుమ్యాచ్‌ల్లో విజయం సాధించింది. నాలుగుమ్యాచ్‌ల్లో ఓటమి పాలుకాగా ఒక మ్యాచ్‌వర్షం కారణంగా ఫలితం రాలేదు. 13 పాయింట్లతో సిఎస్కే పాయింట్ల పట్టికలో రెండోస్థానంలో ఉంది. వచ్చే మ్యాచ్‌ను ఢిల్లీకేపిటల్స్‌తో బుధవారం చెన్నైలో ఆడుతుంది.






# గంభీర్ పెద్దమనసు వెల్లడించిన రాహుల్‌శర్మ

**న్యూఢిల్లీ:** ఆర్సీబీ కెప్టెన్‌తో జరిగిన ఘర్షణతో వార్తల్లోకెక్కిన లక్నోజట్టు మెంటార్ గౌతమ్‌గంభీర్ పెద్దమనసు కూడా ఇటీవల వార్తల్లోకి వచ్చింది. గౌతమ్ గంభీర్ తమ కుటుంబానికిచేసిన సాయాన్ని భారత మాజీ క్రికెటర్ రాహుల్‌శర్మ వెల్లడించాడు. గతనెల తనకు ఎంతోకష్టంగా గడిచిందని, మా అత్తకు బ్రెయిన్ హ్యామరేజి వచ్చిందని, తనపరిస్థితి విషమంగా మారిందని, కష్టకాలంలో గంభీర్ అన్న సాయం చేసాడని వెల్లడించాడు. తక్కువసమయంలోనే బెస్ట్ న్యూరాలజిస్ట్ ఆసుపత్రిని అందించారని, మా అత్తకు విజయవంతంగా సర్జరీ జరిగిందని ఆమె ఇపుడు ఎంతో ఆరోగ్యంగా ఉన్నారని వివరించాడు. గౌతమ్ గంభీర్‌కు ఆయన పిఎ గౌరవ్ అరోరాకు ధన్యవాదాలని ఎంతోజాగ్రత్తగాచూసిన గంగారాం ఆసుపత్రికి వారిసిబ్బందికి ధన్యవాదాలని, శ్రద్ధతో చికిత్స అందించిన డాక్టర్ మనీష్ చుగ్‌కు ప్రత్యేక ధన్యవాదాలని రాహుల్‌శర్మ వెల్లడించాడు. తనభార్య అత్తతోకలిసి దిగినఫోటోలను కూడా తన పోస్టులో షేర్‌చేసాడు.

# ప్లే ఆఫ్స్ రేసుకోసం పోటాపోటీ

## నేడు చేపాక్‌లో సిఎస్కే వర్సెస్ ఢిల్లీకేపిటల్స్



**చెన్నై:** ఐపిఎల్ 2023 సీజన్‌లో ప్లే ఆఫ్స్‌కు చేరువగా ఉన్న చెన్నై సూపర్‌కింగ్స్ మరో ఆసక్తికరపోరుకు సిద్ధం అవుతోంది. ఢిల్లీకేపిట ల్స్‌తో బుధవారం చెన్నై చేపాక్‌లో జరిగే మ్యాచ్‌లో ధోనీ సేన గట్టిపో టీ ఇచ్చేందుకు సిద్ధం అవుతోంది. వరుసగా రెండు ఓటముల తర్వాత ముంబయి ఇండియన్స్‌పై మంచి విజయం సాధించిన చెన్నై ఆరువిజయాలతో పాయింట్స్ టేబుల్‌లో రెండోస్థానంలో ఉంది. ప్లే ఆఫ్స్ చేరాలంటే చెన్నై చివరిమూడు మ్యాచ్‌ల్లోరెండింటిలో గెలవాలి. ఈనేప థ్యంలోనే ఢిల్లీకేపిటల్స్‌ను ఎలాగైనా ఓడించాలని ఆజట్టు భావిస్తోంది.
మరోవైపు వరుస పరాజయాల తర్వాత పుంజుకున్న ఢిల్లీ నాలుగు విజయాలతో పాయింట్స్ టేబుల్‌లో చివరిస్థానంలో నిలిచింది. ప్లే ఆఫ్స్‌రేసులో నిలవాలంటే ఆ జట్టుప్రతిమ్యాచ్ గెలవాల్సిందే. ఈమ్యా చ్‌పై సర్వత్రా ఆసక్తి నెలకొంది. అలాగే సిఎస్కే జట్టు కాంబినేషన్‌పైనా చర్చ సాగుతోంది. మోకాలి గాయంతో జట్టుకు దూరం అయిన బెన్ స్టోక్స్ ఫిట్ అయ్యాడని అంచనా. స్టోక్స్ నెట్‌ప్రాక్టీస్ సెషన్‌కు సంబం ధించిన ఫోటోలు, విడియోలు నెట్టింట వైరల్‌గా మారాయి. అయితే బెన్‌స్టోక్స్ జట్టులోకి తీసుకుంటే ఎవరిని పక్కనపెట్టాలనేది సిఎస్కేకు తలనొప్పిగా మారింది. బ్యాటింగ్‌కోచ్ మైక్ హస్సీకూడా ఇదేభావనతో ఉన్నాడు. బెన్‌స్టోక్స్ ఫిట్ అయినా ఆతడు బెంచ్‌కే పరిమితం అయ్యే ఛాన్స్ ఎక్కువ ఉంది.
తుదిజట్టులో ఆడుతున్న మోయిన్ ఆలీ, మతీష పతిరణ, మహేశ్ తీక్షణ, మిచెల్‌శాంట్నర్‌లు అద్భుతంగా రాణిస్తుండ టంతో బెన్‌స్టోక్స్‌ను జట్టులోకి తీసుకునే ఛాన్స్‌లేదు. అలాగే ఈమ్యాచ్ లో అదనపు స్పిన్నర్‌తో బరిలోకి దిగుతోంది. సూపర్‌ఫామ్‌లో ఉన్న బ్యాటింగ్ ఆర్డర్‌లో ఎలాంట ఇమార్పులు ఉండే అవకాశం లేదు. ఇంపాక్ట్‌ప్లేయర్‌గా అంబటిరాయుడు, తుషార్‌దేశ్‌పాండేలు ఉన్నారు. ముందుగా బౌలింగ్‌చేస్తే తుషార్‌దేశ్‌పాండే, బ్యాటింగ్‌చేస్తే అంబటి రాయుడు బరిలోకి వస్తారు. తుదిజట్టుపరంగా దేవాన్ కాన్వే, రుతురాజ్‌గైక్వాడ్, అజింక్యా రహానె, అంబటిరాయుడు, శివమ్‌దూబే, మొయిన్ ఆలీ, రవీంద్రజడేజా, మహేంద్రసింగ్‌ధోనీ, దీపక్‌చాహర్, మహీశ్‌తీక్షణ, మహీశ్‌పతిరణలుంటారు. ఇంపాక్ట్‌ప్లేయర్‌గా తుషార్‌దేశ్ పాండే ఉంటాడని అంచనా.


# భారత్ స్టాక్ మార్కెట్లలోకి రష్యా ఇన్వెస్టర్లు

**న్యూఢిల్లీ, మే 9:** ఉక్రెయిన్‌పై దాడి అనంతరం రష్యాపై అమెరికా, ఐరోపాలు ఆంక్షలు విధించడంతో, రష్యా ఇన్వెస్టర్లు పెట్టుబడులు పెట్టేందుకు భారత స్టాక్ మార్కెట్ల వైపు అడుగులు వేస్తున్నారు. రష్యాకు చెందిన రెండు సంస్థలు సెబి నుంచి 3 విదేశీ పోర్ట్‌ఫోలియో ఇన్వెస్టర్ల (ఎఫ్‌పిఐ) లైసెన్సులు పొందడం ఈ విషయాన్ని స్పష్టం చేస్తోంది. ఎఫ్‌పిఐలుగా సెబి వద్ద నమోదైన ఈ సంస్థలు మాస్కో కేంద్రంగా కార్యకలాపాలు సాగిస్తున్నాయి. ఆల్ఫా కేపిటల్ మేనేజ్‌మెంట్ కంపెనీ కేటగిరి-1, కేటగిరి-2 విభాగాల్లో, సెవోలాడ్ రోజనోవ్ కేటగిరి-1 విభాగంలో నమోదైనట్లు నేషనల్ సెక్యూరిటీస్ డిపాజిటరీస్ వద్ద లభ్యమవుతున్న గణాంకాల ఆధారంగా తెలుస్తోంది. పైగా వీటికి జారీచేసిన లైసెన్సులు మూడేళ్ల పాటు అంటే 2026 ప్రారంభం వరకు చెల్లుబాటు కానున్నాయి. కాగా భారత్‌లో పెట్టుబడుల కోసం రష్యా ఇన్వెస్టర్లు ఎఫ్‌పిఐ మార్గాన్ని ఎంచుకోవడం ఇదే మొదటిసారి. సాధారణంగా విదేశీ ప్రత్యక్ష పెట్టుబడుల మార్గానికే వీళ్ల ప్రాధాన్యమిస్తుంటారు. పెట్టుబడులు పెట్టేందుకు భారత మార్కెట్ల వైపు రష్యా ఇన్వెస్టర్లు దృష్టిసారిస్తుండడం, కొత్త ఆర్థిక పరిణామాలకు దారి చూపొచ్చని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. డాలరుకు ప్రత్యామ్నాయ కరెన్సీపై విస్తృతంగా చర్చ జరుగుతున్న ప్రస్తుత తరుణంలో రష్యా ఇన్వెస్టర్లు, సంస్థలు భారత కేపిటల్ మార్కెట్లలో పెట్టుబడులు పెట్టేందుకు యోచన చేస్తుండడాన్ని కూడా అదే కోణంలో చూడాల్సి ఉంటుందని జియోజిత్ ఫైనాన్షియల్ సర్వీసెస్ ముఖ్య పెట్టుబడుల వ్యూహకర్త వి.కె.విజయకుమార్ చెబుతున్నారు. పెట్టుబడుల పరంగా భౌగోళిక వైవిధ్యం ఉండడం కూడా భారత్‌కు మంచిదేనని ఆయన అభిప్రాయపడ్డారు. అయితే అదానీ షేర్లలో ఎఫ్‌పిఐలు పెట్టుబడుల వ్యవహారం తీవ్ర వివాదాస్పదం అయిన నేపథ్యంలో వెల్లడి నిబంధనలను సెబి మరింత కఠినం చేయాల్సిన అవసరం ఉందని సూచిస్తున్నారు.



# బెంగళూరులో ఫాక్స్‌కాన్ స్థల సేకరణ

**బెంగళూరు, మే 9:** తైవాన్‌కు చెందిన ఎలక్ట్రానిక్స్ తయారీ దిగ్గజం ఫాక్స్‌కాన్ బెంగళూరు శివారులో పెద్ద మొత్తంలో స్థలాన్ని కొనుగోలు చేసింది. ఈ విషయాన్ని కంపెనీ లండన్ స్టాక్ ఎక్స్ఛేంజీకి తెలియచేసింది. చైనా వెలుపలకు తయారీ కార్యకలాపాలను విస్తరిస్తున్న ఫాక్స్‌కాన్ భారత్‌కు అధిక ప్రాధాన్యం ఇస్తున్న విషయం విదితమే. ఆపిల్ ఐఫోన్ల అసెంబ్లింగ్‌ను చేపడుతున్న ప్రధాన కంపెనీల్లో ఫాక్స్‌కాన్ ఒకటి. ప్రస్తుతం ఈ కంపెనీ కార్యకలాపాలు చైనాలో కేంద్రీకృతమై ఉన్నాయి. కానీ అక్కడ తలెత్తిన వివిధ సమస్యల వల్ల తయారీని ఇతర దేశాలకు విస్తరిస్తోంది. భారత్‌లో వ్యాపార విస్తరణకు అపార అవకాశాలు ఉన్నట్లు అంచనా వేస్తున్న ఆపిల్ కూడా ఇక్కడి మార్కెట్‌పై దృష్టిసారించింది. బెంగళూరు ఎయిర్ పోర్టుకు సమీపంలో ఉన్న దేవణహళ్లి ప్రాంతంలో 1.2 మిలియన్ చదరపు మీటర్ల స్థలాన్ని ఫాక్స్‌కాన్ కొనుగోలు చేసింది. దీని కోసం అనుబంధ సంస్థ ఫాక్స్‌కాన్ హాన్ హాయ్ టెక్నాలజీ ఇండియా మెగా డెవలప్‌మెంట్ దాదాపు రూ.300 కోట్లు చెల్లించినట్లు తెలిసింది. మరోవైపు వియత్నాంలోనూ ఫాక్స్‌కాన్ 4,80,000 చదరపు మీటర్ల స్థలం కొనుగోలు చేసింది. త్వరలోనే రాష్ట్రంలో కొత్త తయారీ కేంద్రంలో ఆపిల్ తమ ఐఫోన్లను తయారు చేయనుందని కర్ణాటక ముఖ్యమంత్రి బసవరాజ్ బొమ్మై మార్చిలో ప్రకటించిన విషయం విదితమే.





# హెచ్‌ఎస్‌బిసి బ్యాంకుపై ఆర్‌బిఐ భారీ జరిమానా..

**న్యూఢిల్లీ, మే 9:** నిబంధనలు పాటించని బ్యాంకులు, ఇతర ఆర్థిక సంస్థలపై రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా కొరడా ఝుళిపిస్తూ ఉంటుంది. ఇటీవల కొన్నింటిపై అపరాధ రుసుము విధించగా, మరికొన్నింటి లైసెన్సులు రద్దుచేసింది. తాజాగా హెచ్‌ఎస్‌బిసికి కేంద్ర బ్యాంకు వాత పెట్టింది. ఈ మేరకు భారీగా ఫైన్ కట్టాలని ఆదేశించింది. భారతీయ నిబంధనలను పాటించనందుకు హెచ్‌ఎస్‌బిసిపై రూ.1.73 కోట్ల జరిమానా విధించినట్లు ఆర్‌బిఐ తెలిపింది. సేవల్లో లోపాలపై ఆధారపడి ఈ చర్య తీసుకున్నట్లు ఓ ప్రకటనలో వెల్లడించింది. మార్చి 31, 2021 నాటికి ఆ బ్యాంకు ఆర్థిక స్థితి, రిస్క్ అసెస్‌మెంట్ రిపోర్ట్ తయారు చేసేందుకు జరిపినప్పుడు దీనిని గుర్తించినట్లు పేర్కొంది. బకాయిలు లేని వివిధ క్రెడిట్ కార్డులకు సంబంధించి మొత్తం నాలుగు క్రెడిట్ ఇన్ఫర్మేషన్ కంపెనీలకు హెచ్‌ఎస్‌బిసి తప్పుడు సమాచారం అందించినట్లు ఆర్‌బిఐ గుర్తించింది. తద్వారా రిజర్వ్ బ్యాంకు నిబంధనలను అతిక్రమించినందుకు ఈ బ్యాంకుపై చర్యలకు ఉపక్రమించింది. దీని గురించి లోతైన దర్యాప్తు కోసం బ్యాంకుకు నోటీసు కూడా ఇచ్చినట్లు ఆర్‌బిఐ తెలిపింది. సిఐసి నిబంధనలు ఉల్లంఘించినందుకు ఎందుకు జరిమానా విధించకూడదో కారణం చెప్పాలని హెచ్‌ఎస్‌బిసికి ఆర్‌బిఐ నోటీసులు పంపింది. అందుకు అది ఇచ్చిన సమాచారం, వ్యక్తిగత విచారణ సమయంలోని మౌఖిక సమర్పణలను పరిగణలోని తీసుకున్న తర్వాత, నగదు పెనాల్టీ విధించాలని నిర్ధారణకు వచ్చింది.




# ఫ్లాట్‌గా ముగిసిన స్టాక్ మార్కెట్లు



**ముంబై, మే 9:** దేశీయ స్టాక్ మార్కెట్లు మంగళవారం ఫ్లాట్‌గా ముగిసాయి. ఉదయం లాభాలతో ప్రారంభమైన సూచీలు మధ్యాహ్నానికి ఇంట్రాడే గరిష్టాలకు చేరాయి. తర్వాత అమ్మకాల ఒత్తిడితో నష్టాల్లోకి మళ్లాయి. మరోవైపు ఐటిసి, ఎస్‌బిఐ, బజాజ్ ఫైనాన్స్ వంటి దిగ్గజ షేర్లు నష్టపోవడం కూడా మార్కెట్లను కలవరపెట్టింది. చివరికి సెన్సెక్స 2.92 పాయింట్ల స్వల్ప నష్టంతో 61,761.33 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 1.55 పాయింట్ల స్వల్ప లాభంతో 18,265.95 పాయింట్ల వద్ద నిలిచింది. ఇండస్ ఇండ్ బ్యాంకు, యాక్సిస్ బ్యాంకు, టిసిఎస్, మహీంద్రా అండ్ మహీంద్రా, టాటా మోటార్స్, ఏసియన్ పెయింట్స్, విప్రో, టెక్ మహీంద్రా, హెచ్‌డిఎఫ్‌సి వంటి షేర్లు అత్యధికంగా పుంజుకున్నాయి. ఐటిసి, ఎస్‌బిఐ, బజాజ్ ఫైనాన్స్, ఎన్‌టిపిసి, పవర్‌గ్రిడ్‌కార్పొరేషన్, ఐసిఐసిఐబ్యాంకు, సన్ ఫార్మా, కోటాక్ మహీంద్రా బ్యాంకు వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. భవిష్యత్తు వృద్ధిపై మెరుగైన అంచనాల నేపథ్యంలో జిందాల్ పాలీ ఫిల్మ్స్ లిమిటెడ్ షేరు ఇంట్రాడేలో రూ.740 వద్ద ఇంట్రాడే గరిష్టానికి చేరింది. చివరికి 9.63 శాతం పెరిగి రూ.696.75 వద్ద నిలిచిందిద. గణేశ్ హౌసింగ్ కార్పొరేషన్ బోర్డు ఒక్కో షేరుపై రూ.2.40 డివిడెండ్‌ను ప్రకటించింది. దీంతో ఇంట్రాడేలో కంపెనీ షేరు 8శాతం వరకు పెరిగింది. చివరికి ఎన్‌ఎస్‌ఇలో 4.41 శాతం పెరిగి రూ.362.00 వద్ద నిలిచింది.

# లింక్డ్ఇన్ 716 మంది తొలగింపు

**ముంబై, మే 9:** అంతర్జాతీయంగా వ్యాపార పరిస్థితులు చాలా డైనమిక్‌గా మారాయి. మైక్రోసాఫ్ట్ యాజమాన్యంలోని జాబ్స్ సెర్చ్ యాప్ లింక్డ్ఇన్ తాజాగా ఉద్యోగుల తొలగింపును ప్రకటించింది. జాబ్ సెర్చ్ దిగ్గజం లింక్డ్ఇన్ దాదాపు 716 మంది ఉద్యోగులను తగ్గించాలని నిర్ణయించింది. ఇదేసమయంలో అమెరికాకంపెనీ చైనా-ఫోకస్డ్ జాబ్ అప్లికేషన్‌ను మూసివేయడానికి సిద్ధమైంది. బలహీనపడుతున్న ప్రపంచ ఆర్థిక దృక్పథం, డిమాండ్ తగ్గదల మధ్య తాజా నిర్ణయం వెలువడింది. లింక్డ్ఇన్‌లో దాదాపు 20వేల మంది ఉద్యోగులు పని చేస్తున్నారు. గతసంవత్సరం ప్రతి త్రైమాసికంలో కంపెనీ ఆదాయం పెరిగినప్పటికీ, దాని మాతృసంస్థ మైక్రోసాఫ్ట్‌తో సహా కార్మికులను తొలగించడంలో ప్రధాన సాంకేతిక సంస్థల హోస్ట్‌లోచేరింది. ఇది దాదాపు 3.5 శాతం ఉద్యోగాల కోతలకు దారి తీసింది. కార్యక్రమాలను క్రమబద్ధీకరించడంతో పాటు నిర్ణయాలు వేగవంతం చేసేందుకు తగిన రూట్ ఏర్పాటు చేస్తామని సిఇఒ ర్యాన్ రోస్లాన్స్కి ఉద్యోగులకు లేఖ ద్వారా తెలిపారు.

# వాణిజ్యం

# గో ఫస్ట్‌పై కేంద్ర మంత్రి క్లారిటీ..

**ముంబై, మే 9:** డబ్బు కొరతతో నేలకొరిగిన గోఫస్ట్ విహంగాలను తిరిగి గాల్లోకి తీసుకొచ్చేందుకు వాడియా గ్రూప్ ప్రయత్నాలను కొనసాగిస్తోంది. ప్రభుత్వం నుంచి ఏ చిన్న సాయం అందినా తాము తిరిగి సేవలను పునరుద్ధిస్తామని కంపెనీ సిఇఒ ఇటీవల ధీమాగా తెలిపారు. అయితే ఎయిర్‌లైన్ ఆశలు అడియాశలుగా మారే అవకాశం ఉందని తెలుస్తోంది. ఈవ్యవహారంపై కేంద్ర సహాయమంత్రి వికె సింగ్ తాజాగా స్పందించారు. అమెరికాకు చెందిన ప్రాట్ అండ్ విట్నీతో ఇంజిన్‌ల సరఫరా సమస్యను పరిష్కరించే వరకు నగదు కొరతతో ఉన్న గోఫస్ట్ ఎయిర్ లైన్స్‌కు ప్రభుత్వం బెయిలౌట్ చేసే అవకాశం లేదని వెల్లడించారు. నగదు కొరతతో విమాన సేవలను అకస్మాత్తుగా రద్దు చేస్తున్నట్లు కంపెనీ గతవారం ప్రకటిస్తూ స్వచ్ఛందంగా దివాలా కోసం ఎయిర్‌లైన్ నేషనల్ కంపెనీ లా ట్రిబ్యునల్‌ను ఆశ్రయించింది. కంపెనీ ఎదుర్కొంటున్న తాజా పరిస్థితులకు ఇంజిన్-మేకర్ ప్రాట్ అండ్ విట్నీని నిందించింది. లోపభూయిష్ట ఇంజిన్‌ల కారణంగా 54 ఎయిర్‌బస్ ఎ320 నోయిస్ విమానాల్లో 50శాతం గ్రౌండింగ్ అయ్యాయని గో ఫస్ట్ ఆరోపించింది. ఈ సంక్షోభ సమయంలో విమానాలను తిరిగి స్వాధీనం చేసుకునేందుకు లీజర్లు కోర్టును ఆశ్రయించినందున ఎయిర్‌లైన్ దివాలా పిటిషన్‌పై ఉత్తర్వులు జారీచేయాలని గో ఫస్ట్ లాయర్లు ట్రిబ్యునల్‌కు తెలిపారు. ఈ వివాదం కొనసాగుతుండగా విమాన టిక్కెట్ల విక్రయాన్ని కంపెనీ వెంటనే నిలిపివేయాలని డిజిసిఎ కంపెనీకి నోటీసులు జారీచేసింది. అయితే గోఫస్ట్ విమానాలను త్వరగా తిరిగి ప్రారంభించలేక పోతే కంపెనీ తన స్లాట్లను కోల్పోవచ్చని తెలుస్తోంది.




# మ్యాన్‌కైండ్ ఐపిఒ భేష్..

**ముంబై, మే 9:** చాలా కాలంగా మార్కెట్లలో మంచి ఐపిఒ కోసం ఎదురు చూసిన ఇన్వెస్టర్లకు మంచి కాలం వచ్చింది. ప్రఖ్యాత దేశీయఫార్మా సంస్థ మ్యాన్ కైండ్ ఐపిఒ మంగళవారం స్టాక్‌మార్కెట్లోకి అడుగు పెట్టింది. మ్యాన్ కైండ్ ఫార్మా ఐపిఒలో షేర్లు పొందిన ఇన్వెస్టర్లు మంచి రాబడులను పొందారు. ఈ స్టాక్ బిఎస్ఇలో రూ.1300 వద్ద లిస్ట్ అయింది. అంటే షేర్లు మార్కెట్లో దాదాపు 20శాతం ప్రీమియం ధరకు ట్రేడింగ్ ప్రారంభించాయి. మధ్యాహ్నం సమయంలో స్టాక్ ధర రూ.1,375 వద్ద ఉంది. అలాగే ఇంట్రాడేలో గరిష్ట ధర రూ.1,414కు చేరింది. ఐపిఒ ప్రైస్ బ్యాంక్ గమనిస్తే ఒక్కో షేరు ధర రూ.1,026 నుంచి రూ.1,080గా ఉంది. ప్రస్తుత మార్కెట్ విలువ ప్రకారం ఒక్కో షేరుపై ఐపిఒలో స్టాక్స్ పొందిన ఇన్వెస్టర్లు రూ.295 లాభం పొందారు. దీనికి ముందు 2020లో గ్లాండ్ ఫార్మా కంపెనీ రూ.6,480 కోట్ల ఐపిఒ ఫ్లోట్ చేయగా, ఆ తర్వాత ఫార్మా రంగంలో వస్తున్న అతిపెద్ద ఐపిఒగా మ్యాన్ కౌండ్ నిలిచింది. ముఖ్యంగా అర్హత కలిగిన సంస్థాగత పెట్టుబడిదారుల నుంచి బలమైన ప్రతిస్పందన లభించడంతో ఐపిఒ విజయవంతం అయింది. దాదాపు 50 రెట్లు అధికంగా బిడ్డింగ్ జరిగింది. తాజా ఐపిఒ ద్వారా కంపెనీ రూ.4,326 కోట్లను సమీకరించింది. ఈ ఐపిఒలో సిపిపిఐబి, అబుదాబి ఇన్వెస్ట్‌మెంట్ అథారిటీ, గోల్డ్‌మన్ శాచ్స్, ఫిడిలిటీ, బ్లాక్‌రాక్, జిఐఎస్, నోమురా వంటి 16 మ్యాచువల్ ఫండ్స్ స్కీమ్స్ ఫార్మా ఐపిఒలో ఆసక్తిని కనబరిచాయి.

Mankind Serving Life

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.